

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100, పేజీలు : 12 వెల : 6.50


లైంగిక వేధింపుల కేసులో
**దోషిగా ట్రంప్**

మణిపూర్‌లో
మెరుగుపడుతున్న పరిస్థితి

9లో

# ఇక 'ప్లాంట్ డాక్టర్' విధానం

● వ్యవసాయసాగు విధానాలు, పంట ఎంపిక,ఉత్పత్తుల సాధనలో ప్లాంట్ డాక్టర్‌ల సహకారం ● రైతులకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది ● పశువులకు అందుబాటులో ఆర్గానిక్ ఫీడ్ ● రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోనులు: సిఎం జగన్



**విజయవాడ, మే10, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను సిద్ధం చేసింది.రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో సేంద్రీయ విధానాల్లో పెట్టుబడి తక్కువతో వ్యవసాయం సాగును ప్రోత్సహిస్తుంది. నూతన పంటల సాగు, చీడపీడల నియంత్రణం, ఇతరంశాలపై మొక్కల వైద్యవిధానం సహకరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచన విధానాలకు అనుగుణంగా రైతులు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.ఈ కార్యక్రమం అమలుగురించి వ్యవసాయ ఉన్నతాధి కారులతో సిఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్ గురించి ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు. వ్యవసాయ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి సిఎం జగన్ ప్లాంట్ డాక్టర్‌లు విధివిధానాల్లో భాగంగా రైతులకు పంటలసాగు,భూసారం,తెగుళ్ల నియంత్రణ అంశంపై తగిన సలహాలు,సూచనలు ఇస్తారు.ప్లాంట్ డాక్టర్లు తీసుకునే నిర్ణయాలు, జాగ్రత్తల వలన భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులు వాడాలనే అంశంతో పాటు, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.
దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు.దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు. భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రెండేళ్ల జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలు క్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే, వారిని తొలగించడమే కాదు. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి. రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సి న పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సి న పరికరాలు కూడా రైతులసంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్‌పై మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి.అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టి పెట్టండిజిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.
తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్పందేహంగా చెబుతున్నామన్నారు. అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు. పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మాదిరిగా మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్ని ≫2



## కర్ణాటకలో స్వల్ప ఘటనలు మినహా
# పోలింగ్ ప్రశాంతం

### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి

### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్, ఆమ్ ఆద్మీ పార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గు చూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్‌నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు ≫2

# కాంగ్రెస్‌కే కన్నడిగుల పట్టం?

**ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు**

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్‌ముగిసన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి రెండో స్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ≫2

# రాష్ట్రంలో వడగాడ్పులు

### మయన్మార్‌కు వాయుగుండం

**అమరావతి, మే 10, ప్రభాతవార్త :** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం దిశ మార్చుకోవడంతో పాటు రాష్ట్రంలో ప్రస్తుతం వీస్తున్న తేమ గాలులను తనవైపు పయనించేలా చేయడంతో రాష్ట్రంలో తీవ్రస్థాయిలో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం గంటకు 5 కిలోమీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా పయనిస్తోందని తెలిపింది. పోర్టుబ్లెయిర్‌కు నైరుతీ దిశగా 540 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయినట్లు వాతావరణశాఖ వివరించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతల తీవ్రత గణనీయంగా పెరుగుతుంది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.
ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రవాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ తెలిపింది. క్రమంగా ఇది బంగ్లాదేశ్ - మయన్మార్ వైపు ప్రయాణిస్తూ మరింత బలపడి తుపానుగా మారనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నానికి కాక్స్ బజార్ వద్ద తుపాను తీరాన్ని దాటు తుందని తెలిపింది. తీరాన్ని ≫2

### సిజిఎఫ్ నిధుల వినియోగం
# ఉత్తర్వులపై హైకోర్టు స్టే

**విజయవాడ,మే10,ప్రభాతవార్త,ప్రతినిధి:** కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) సొమ్మును దేవాదాయశాఖ కార్యక్రమాల నిర్మాణాలకు వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ఏపీ హైకోర్టు బుధవారం స్టేఇచ్చింది. సిజిఎఫ్ సొమ్ముతో దేవాదాయశాఖ కార్యాలయాలు ఎలా నిర్మిస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. సిజిఎఫ్ నిధులతో ప్రభుత్వాన్ని నడపలేరని స్పష్టం చేసింది. ఇప్పుడు నిర్మాణాలకు అనుమతిస్తే రేపటి రోజు ఆఫీసుల్లో స్టేషనరీ, వెహికిల్స్, పెట్రోల్‌కి కుడా ఈ సొమ్ము ఉపయోగిస్తారని వ్యాఖ్యానించింది. సిజిఎఫ్ నిధులను కార్యాలయాల నిర్మాణాలకు విడుదల చేయడంపై జర్నలిస్టు మంత్రిప్రగడ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం పిటిషన్ విచారించింది.
నిబంధనల ప్రకారమే నిధులు వాడాలని, ఆ సొమ్మును దూపదీప నైవేద్యాలకే ఉపయోగించాలని పిటిషనర్ తరపున న్యాయవాది సోమయాజి వాదనలను విన్పించారు.ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం, దేవాదాయశాఖ కార్యాలయాల నిర్మాణానికి సిజిఎఫ్ నిధుల వినియోగంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిధుల వినియోగంపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధిస్తూ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది.



# కొత్తగా 17
# మెడికల్ కాలేజీలు

### ఈ విద్యాసంవత్సరం నుంచి ఐదు వైద్య కళాశాలల్లో అడ్మిషన్లు: మంత్రి విడదల రజని

**విజయవాడ, మే10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు కానున్నాయని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు.ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కచ్చితంగా ఒక మెడికల్ కాలేజీ ఉండే విధంగా సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం కళాశాలలకు పర్మిషన్లు వచ్చాయని తెలిపారు. దీంతో 750 ఎంబిబిఎస్ సీట్లకు అడ్మిషన్లు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అన్ని వైద్య కళాశాలలకు, ప్రభుత్వాస్పత్రులు సూపరింటెండెంట్లుకు, ప్రిన్సిపాల్‌కు విజయవాడలో బుధవారం అడ్మినిస్ట్రేటివ్ ట్రైనింగ్ ప్రోగామ్ ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అతిధిగా పాల్గొన్న వైద్యశాఖామంత్రి విడదల రజిని మాట్లాడుతూ వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందని తెలిపారు. వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.
కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు.రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజలకు చాలా ఉపయోకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్య, ఆరోగ్యరంగం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు.వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు,వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం లోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ, 104,108 వాహనాలు తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత్వం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు.అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు.తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు. దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు.
గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు.తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేల కోట్లుకుపైగా ఖర్చుచేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు,108 వాహనాలనిర్వహణకు రూ.187కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు, ఇహెచ్‌ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందన్నారు. ఎపిలో 2,061 ఆస్పత్రుల్లో, తెలంగాణలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు.గతంలో ఎన్నడు జరుగనంతగా వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు.వైద్యానికి కావాల్సిన బడ్జెట్ పెంచామన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచ్చినా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కృష్ణా నదీ యాజమాన్యబోర్డు సమావేశనికి హాజరైన ఎపి, తెలంగాణ అధికారులు

# ఇక కేంద్రం వంతు!

### ఎపి, తెలంగాణ నీటివాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్‌ఎంబి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్స్,వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. ఛైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇఎన్సీ మురళీధర్, ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్‌కుమార్, ఈఎన్సీ నారాయణ రెడ్డి ఇతర సభ్యులు,ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్, ఉద్యోగులు, సిబ్బందికి భత్యాలు,ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు.
తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్‌ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3నెలలలోపు పూర్తి చేసి, వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం ≫2



అకాలవర్షాలకు పాడైన పంటను పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్

# పాలకుల నిర్లక్ష్యానికి రైతు బలి

### ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### అన్నదాతకు అండగా 'జనసేన': పవన్

**అంబాజీపేట.(పి.గన్నవరం),మే 10, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలకు, పాలకుల నిర్లక్ష్యానికి బలయ్యేది 'రైతే'నని, అన్నదాతకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చేందుకు జనసేనాని పవన్‌కల్యాణ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు.దీనిలో బాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం రాజులపాలెంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వరి, వాణిజ్య పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక నిర్ణయా లకు అన్నదాతలు నిట్టనిలువునా ≫2

# దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!

### భద్రత అంశాలను ఉల్లంఘించిన సిబ్బందిపై వేటుకు రంగం సిద్ధం

### ఆనందనిలయం వీడియో చిత్రీకరణ ఘటన దుమారం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల ఆనంద నిలయం పూర్తిగా వీడియో చిత్రీకరించిన ఘటనపై తిరుమల తిరుపతి దేవస్థానం నిఘాభద్రత విభాగం దర్యాప్తు నిగ్గుతేల్చుతారా?అనే సంశయం సంచలనంగా మారింది. ఘటన జరిగి మూడురోజులు కావస్తున్నా దీనిపై బుధవారం రాత్రి వరకు కూడా ఆ భక్తులు ఎవరనేది ఓ కొలిక్కితీసుకు రాలేకపోతున్నారు. అన్ని కోణాల్లో ఆలయంలోపల సిసి కెమెరాల పుటేజీలనుపరిశీలించినా సెల్‌ఫోన్‌తో వీడియో తీసిన భక్తులు ఎవరనేది మాత్రం ఆధారాలు సేకరించలేకపోతున్నారనేది విశ్వసనీయ సమాచారం. వీడియోచిత్రీకరించిన సమయంలో వైకుంఠద్వారం దాటిన తరువాత ఆనందనిలయం వెనుకవైపు, పాత పరకామణి, విమానవేంకటేశ్వరస్వామి వరకు భక్తుల సంచారం మాత్రం కనిపిస్తుంది.
అయితే ఈ భక్తులు ఎవరు, ఏప్రాంతం వారనేది కూడా తెలుసుకోలేక పోతూన్నారు. ఈ ఆధారాల కంటేమించి ఆలయ భద్రత అంశాలను ఉల్లంఘించేలా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-2,1లో నిశిత తనిఖీ కేంద్రాల వద్ద ఆదివారం రాత్రి వరకు విధులు నిర్వహించిన ఎస్‌పిఎఫ్,టిటిడి సెక్యూరిటీ, విజిలెన్స్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారనేది ఇప్పుడు టిటిడి ≫2

# బెజవాడలో బిటెక్ విద్యార్థి దారుణ హత్య



మృతుడు జీవన్ (ఫైల్)

**విజయవాడ క్రైం,మే 10,ప్రభాతవార్త:** బెజవాడలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్న జీవన్ అనే విద్యార్థి మృతదేహం పెదపులిపాక ఇరుకు డొంక రోడ్డులో పూర్తిగా కాలిపోయిన స్థితిలో కనిపించడం స్థానికంగా సంచలనంకల్గించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి విచ్చేసారు. క్లూస్ టీం కూడ సంఘటనా స్థలానికి విచ్చేసింది. జీవన్ విజయవాడలోని సున్నపుబట్టీల వద్ద నివసిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జీవన్‌కు ప్రేమ వ్యవహారమేదైనా ఉందా అనే దిశలో కూడ పోలీసులు కూపీలాగుతున్నట్లు సమాచారం. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



బుధవారం కర్ణాటక ఎన్నికల్లో ఓటువేసినట్టు చూపుతున్న సుధా నారాయణమూర్తి దంపతులు

# పోలింగ్ ప్రశాంతం

≫దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లు ఉంటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. వివరకు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67, 28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు. పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184మంది మహిళలు ఉన్నారు. మరోవైపు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువఓటర్లు ఉంటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, డివి సదానంద గౌడ, కాంగ్రెస్ వైపు నుంచి మాజీ సిఎం సిద్దరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్‌ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్థరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా వీడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చింది. విజ్జాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటువేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్పిచేసారు. ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇస్తూ వీడియో విడుదలచేసారని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది.కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలో 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు.

**ఎన్నికల అధికారులపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మసాబినాల గ్రామంలో ఎన్నికల విధులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లనుధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్‌యూనిట్లను ధ్వంసంచేసారని, మరోమూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలోనిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు.

# ఇక 'ప్లాంట్ డాక్టర్' విధానం

≫సమయాల్లోను అండగా ఉంటుందిప్లాంట్ డాక్టర్స్ అంటే వ్యవసాయ శాఖాధికారులు రైతులకు పంటల ఉత్పత్తిలో మంచి ఫలితాల సాధనకు సహాయకారులకు అండగా నిలుస్తారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు.భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.ఈ పరికరాలను అన్ని ఆర్బీకేల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు.దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు,రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు. రైతులకు పంట సాగు ప్రణాళిక, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించు,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు.రైతులు తాము పండించిన పంటను స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. "సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువులు, పురుగుమందులను వాడే ప్రత్యామ్నాయంగా సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగువైపు మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిలో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రీయ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోలులో మిల్లరుల పాత్రను పూర్తిగా తీసివేసామన్నారు.రైకొనుగోళ్ళు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాలన్నింటికి డ్రోన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని తెలిపారు.దశల వారిగా రైతు భరోసా కేంద్రాలన్నింటి పరిధిలో కిసాన్ డ్రోనులు వస్తాయని తెలిపారు.



బుధవారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

# ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

**విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం జగన్ మంచి కబురు తెలిపారు.సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్లుగానే జిల్లా హడ్ క్వార్టర్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దెఅలవెన్సు(హెచ్‌ఆర్‌ఏ)ను పెంచారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లు పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి, భీమవరం, నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కుడా పెంచిన హెచ్‌ఆర్‌ఏవర్తింపచేయనున్నారు.పెంచి హెచ్‌ఆర్‌ఏ ఇకపై 16శాతం ఉంటుంది.ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారు.గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు.అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది.ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్త వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి.తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించాయి.

# దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!

≫అధికారుల్లో కలవరపరుస్తోంది. నిశిత తనిఖీలు చేయకపోవడం వల్లే ఏకంగా భక్తుడు సెల్‌ఫోన్‌ను (పెన్‌కెమెరా అంటున్న విజిలెన్స్ వర్గాలు)తీసుకుని వైకుంఠమ్-1లో చెక్‌పాయింట్ కూడా దాటుకుని ఆలయ మహద్వారం కూడా దాటేసి ఏకంగా బంగారువాకిలి నుంచి విమానవేంకటేశ్వరుని వరకు వీడియోచిత్రీకరించినా సిసికెమెరాల పనితీరుపై కమాండ్ కంట్రోల్ కేంద్రం (24 గంటలూ అనుక్షణం అప్రమత్తంగా డేగకళ్లతో ఉండాల్సి న)సిబ్బంది గమనించలేని పరిస్థితి అంటే ఉదాసీనత ఏ పాటిదో కొట్టొచ్చినట్లు తెలుస్తోంది. అంతేగాక ఈ ఘటనపై తిరుమలలో ఆలయ భద్రతపై నిఘాభద్రత విభాగం (ఎస్‌పిఎఫ్, విజిలెన్స్, టిటిడి సెక్యూరిటీ)వైఫల్యం, నిర్లక్ష్యం కారణమని తేటతెల్లమవుతోంది. లక్షలమంది భక్తులు వస్తున్న ఆలయంలోనికి నిశితంగా తనిఖీలు చేయడంలో భద్రత విభాగం సిబ్బంది నిర్లక్ష్యమేననేది భక్తులు ,టిటిడి వర్గాలు వ్యక్తం చేస్తున్న ఆందోళన. ఈ నేపథ్యంలో ఆలయం లోపల పూర్తిగాపట్టు కలిగివుండే ఎస్‌పిఎఫ్ సిబ్బంది బాధ్యత వహించాల్సి న అవసరం ఉంది. ఆ రోజు ఆ సమయంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో విమానాశ్రయం తరహాలో తనిఖీ చేసే చెక్‌పాయింట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందిపై వేటు పడే అవకాశం ఉంది. అంతేగాక ఇది నిజంగా వీడియో చిత్రీకరించిన భక్తుడు కరడుగట్టిన నేరస్తుడు, నేరప్రవృత్తితో సంబంధం ఉన్న వ్యక్తులే అయితే పరిణామాలు ఏంటనే ఆందోళన కూడా భక్తుల్లో వ్యక్తమవుతోంది.

**దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!?:**

సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరుడు కొలువైన తిరుమల ఆలయం ప్రాంగణం, పరిసరాల్లో లోపల ఆనందనిలయం తదితర ప్రాంతాల చిత్రీకరణ టిటిడి ఆధీనంలో ఉండే ప్రజాసంబంధాలవిభాగంకు కూడా అనుమతిలేదు. ఆలయ భద్రత దృష్ట్యా తిరుమల ఆలయంలోపలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలుగానీ, ఆయుధాలు గానీ తీసుకెళ్లే అవకాశం లేదు. దేశంలోని ప్రముఖులు రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రులు, గవర్నర్‌లు, కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు వెంకన్న దర్శనానికి వచ్చిన సమయంలో కూడా భద్రత సిబ్బందిని ఆయుధాలతో ఆలయంలోపలకు అనుమతించడం లేదు. పైగా వ్యక్తిగత ఫోటోగ్రాఫర్‌లను మహద్వారం దాటి అనుమతించరు. అలాంటిది ఆలయంలోపలకు ప్రవేశించే మహద్వారం, వెండివాకిలి, బంగారువాకిలి దాటుకుని ఏకంగా భక్తుడి ముసుగులో వీడియోచిత్రీకరించిన ఘటన మాత్రం సర్వత్రా ఆందోళన, అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇంతకీ వాళ్లెవరనేది కనుక్కోలేని పరిస్థితిలో టిటిడి నిఘాభద్రత వ్యవస్థ ఉండటం విచారకరం. మరీ మూడురోజులు కావస్తున్నా ఈ వైఫల్యానికి కారకులైన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనే అనుమానాలు భక్తుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఏకంగా నిఘాభద్రత అధికారులు సాధారణ విషయంలా దర్యాప్తుచేసి కట్టుకథలు చెప్పేస్తారా?లేక వీడియో చిత్రీకరణ వెనుక అసలైన వాస్తవాలు వెలుగుచూసేలా నిగ్గుతేల్చుతారా అనేది మాత్రం లక్షలాదిమంది భక్తుల్లో ఆసక్తికరంగా మారింది.

# వడగాడ్పులు

≫దాటే సమయంలో తుపాను గాలుల వేగం గంటకు 130 కిలోమీటర్ల మేర ఉండే అవకాశం ఉందని వివరించింది. ఇప్పటి వరకు ఉన్న సమాచారాన్ని బట్టి తుపాను ప్రభావం రాష్ట్రం పడే అవకాశం లేదని స్పష్టం చేసింది. అయితే కోస్తాంధ్ర, రాయలసీమలపై ఉన్న తేమ గాలులు తీవ్ర వాయుగుండం వైపు పయనించడంతో వాయువ్య భారత్ నుంచి ఉష్ణగాలులు ఈ ప్రాంతాలపై పడే అవకాశం ఉందని తెలిపింది. ఫలితంగా రాగల 4, 5 రోజుల్లో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి పెరుగుతాయని వివరించింది. ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41-46 డిగ్రీల మధ్య నమోదు అయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ప్రజలు వడగాలుల నుంచి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో తిరగరాదని, అత్యవసరం అయితే తప్పనిసరిగా వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7205 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

# కాంగ్రెస్‌కే కన్నడిగుల పట్టం?

≫ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్టార్ట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్ నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

# ఇక కేంద్రం వంతు!

≫తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్‌ఎల్‌బీసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగంవాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటికప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్‌ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు. బోర్డు తరపున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి రైతు బలి

≫మునిగిపోయారన్నారు. ఉమ్మడి తూర్పు జిల్లాలో 4.36 లక్షల ఎకరాలలో వరి పంట నష్టపోయిందని,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ధాన్యంను కొనుగోలు చేసి భారీ నష్టం జరిగి ఉండేదికాదన్నారు.ప్రతిపక్ష పార్టీలు క్షేత్రస్థాయిలోకి వస్తేనేగాని పాలకపక్షానికి రైతులు గుర్తుకు రాకపోవడం దారుణమన్నారు.ధాన్యంను నింపేందుకు గోను సంచులు లేవని,తేమశాతం సరిగా లేదని పలు ఆంక్షలు పెట్టి ధాన్యంను కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను కళ్ళాల్లోనే ఉంచేయడంతో వర్షానికి తడిసి ముద్దయ్య, రంగుమారి, మొలకెత్తిందన్నారు. ప్రతిపక్ష నాయకులు పర్యటన విషయాన్ని తెలుసుకున్న అధికార యంత్రాంగం హుటాహుటిన ఆంక్షలు పక్కన పెట్టి అర్ధరాత్రి వరకూ ధాన్యంను కొనుగోలు చేయడం సిగ్గుచేటన్నారు.అప్పుడులేని ఆంక్షలు ఇప్పుడు ఎలా సడలించారని పవన్‌కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇదే విధానాన్ని గత వారం అమలు చేస్తే ఎంతోమంది రైతులు ఆర్థికంగాను,మానసికంగాను నష్టపోయేవారుకాదన్నారు.ప్రభుత్వం ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో అకాల వర్షాలకు పంట నష్టం జరిగిందన్నారు.ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అన్నదాతకు అండగా జనసేన పార్టీ ముందుంటుందని పవన్‌కల్యాణ్ తెలిపారు. అంతకుముందు జనసైనికులు, వీర మహిళలు పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15
వర్జ్యం రా.07-58 ల 09-27
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాజీవ్‌నగర్ పట్టాల కుంభకోణంలో అల్లూరయ్య అరెస్టు

## భారీ ఎత్తున కుంభకోణం: సమగ్ర విచారణతోనే వాస్తవాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మల్లికార్జున

పి.మహేష్‌బాబులు బుధవారం తెలిపారు. టూ టౌన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కుంభకోణంలో పట్టణానికి చెందిన మరో పది నుంచి 12 మంది ఉన్నారని వారందరిని అదుపులో తీసుకొని విచారిస్తే తప్ప పూర్తి సమాచారం ఎన్ని పట్టాలు అమ్ముకున్నారు? అనేది బహిర్గతం అవుతుందని సిఐ మల్లికార్జున్ వివరించారు. రాజీవ్ నగర్‌లో భారీ ఎత్తున కుంభకోణం జరిగిందనేది వాస్తవమన్నారు. తమ విచారణ నివేదికలను ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతోనే వాస్తవాలు వెలుగుచూడగలవన్నారు.

**అక్రమాలు జరిగిందిలా**

శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో సాగుతున్న అక్రమ వ్యాపారాలకు సంబంధించి ఎలా జరిగాయన్నది తమ ప్రాథమిక విచారణలో వెల్లడైన అంశాలను సిఐ మల్లికార్జున వివరించారు. శ్రీకాళహస్తిలో జరుగుతున్న రాజీవ్‌నగరలోని నిరుపేదల పట్టాలు, భూముల క్రయ విక్రయాలకు సంబంధించి పలువురు స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డికి పలుమార్లు ఫిర్యాదులు చేసారని వివరించారు. ఆయన ఇక్కడ నిరుపేదలకు సంబంధించి జరుగుతున్న అన్యాయాన్ని గురించి అధికారులకు సూచించి విచారణ జరపమన్నారని వివరించారు. ఈ నేపథ్యంలో అక్కడ పని చేస్తున్న విఆర్ఓ బాలమురళీకృష్ణ రాజీవ్‌నగర్ భూముల విక్రయాలకు సంబంధించి ప్రధానసూత్రధారి శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ అల్లూరయ్య అని తహశీల్దార్ రూప్‌చంద్‌కు నివేదికలివ్వటంతో ఆయన వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారని తమ సహాయంకోరారని వివరించారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ రూప్‌చంద్, తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి మున్సిపాలిటి కమిషనర్ బి.బాలాజి నాయక్, తాను ఇక్కడ విచారణ జరిపామన్నారు. అల్లూరయ్య వద్ద మొదటి రోజు 320 పట్టాలు స్వాధీనం చేసుకున్నామని ఆ తరువాత మరో ఇంటిలో మరో 1300 పట్టాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. తాము స్వాధీనం చేసుకున్న ఇంటి పట్టాలు అన్ని ఒరిజినలే అని సిఐ వివరించారు. దీంతో అల్లూరయ్యపై ఛీటింగ్‌కేసును నమోదు చేసి మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు రిమాండ్‌కు పంపుతున్నట్లు వివరించారు.

**అల్లూరయ్యవద్ద పట్టాలు ఎలా వచ్చాయంటే**

అల్లూరయ్య వద్ద ఒరిజినల్ పట్టాలు ఎలా వచ్చాయనే ప్రశ్నకు సిఐ సమాధానం చెబుతూ గతంలో అల్లూరయ్య హౌసింగ్‌శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేసేవాడని అయితే అక్కడ అధికారికి ఎంతో నమ్మిన బంటుగా ఉండేవాడని వివరించారు. హౌసింగ్ కార్యాలయం పలుమార్లు మార్చారన్నారు. ఈ మార్పు సందర్భంగా లబ్దిదారులు హౌసింగ్ రుణాల కోసం అందించిన ఒరిజినల్ పట్టాలను తమ వద్ద భద్రపరచుకున్నారని వివరించారు ఇప్పటి వరకు తాము అల్లూరయ్యను విచారించగా ఓ వందలోపు పట్టాలను స్థలాలను విక్రయించినట్లు వివరించారన్నారు. అయితే గతంలో కొందరు రాజకీయ నాయకులు తమ పలుకుబడితో పట్టాల జారి సమయంలో తమ బంధువుల పేరుతో బినామి పేర్లతో వందల పట్టాలు తీసుకున్నట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. వాటిని కొందరు విచ్చల విడిగా విక్రయించుకుంటుండగా ఇటీవల మరి కొందరు అక్రమార్కులు తయారయ్యారన్నారు. పట్టణంలో సుమారు 10నుంచి 20 మంది వరకు 'రాజీవ్‌నగర్'లో తిష్టవేసి ఖాళీ జాగా కనబడితే చాలు క్రయ విక్రయాలు జరుపుతున్నారని సిఐ ఓప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తాము అల్లూరయ్యను విచారిస్తున్న సమయంలో పలువురి పేర్లు తమ దృష్టికి వచ్చాయన్నారు. అయితే విచారణ జరపాలంటే ఒక్క తమశాఖతో సాధ్యం కాదని రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు కలసి టీంగా ఏర్పడాలన్నారు. ఇందుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకుంటామని సిఐ మల్లికార్జున్ వివరించారు.

**ఇంటింటికి సర్వే చేస్తే తప్ప వాస్తవాలు వెలుగు చూడవు:**

రాజీవ్‌నగర్‌లోని ఇంటి పట్టాలు, స్థలాలకు సంబందించి రాజీవ్‌నగర్‌లో జారిచేసిన పట్టాలు, ప్రస్తుతం లబ్దిదారులు, అక్కడ నివాసముంటున్న వారు. ఇతరుల వద్ద కొనుగోలు చేసిన వారిని గుర్తించుటకు ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి విచారిస్తేనే వాస్తవాలు బహిర్గతం అవుతుందని సిఐ వివరించారు. ఈ మేరకు అధికారులతో చర్చించనున్నట్లు సిఐ మల్లికార్జున్ వివరించారు. సమావేశంలో ఎస్ఐ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మతల్లికి భక్తునిగా తిరుపతి ఎమ్మెల్యే సారె

**తిరుపతి,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో కొలువైన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మొదలైన గంగజారత వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం భక్తుడిగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబం అమ్మవారికి సారెను తీసుకువచ్చి సమర్పించారు. భక్తునిగా భక్తిశ్రద్ధలతో తన కుటుంబ సభ్యులతో కలసి సారె తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. ఉదయం తిరుపతి పద్మావతిపురంలోని తన ఇంటివద్దనుంచి సాంప్రదాయంగా గంగమ్మకు పసుపు, కుంకుమ, పూలు, పళ్ళు, రవికె, పట్టుచీరల సారెను తలపై పెట్టుకుని భక్తితో తీసుకొచ్చి గంగమ్మతల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేతో బాటు నగరవాసులు, అధికార, అనధికారులు గంధం బొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధ వేషధారణలతో శోభాయాత్రగా సారెను సమర్పించారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఈ పూజా కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక కమిషనర్ హరిత, శ్రీకాళహస్తి 1టౌన్ సిఐ అంజూయాదవ్ తదితరులు భక్తితో అమ్మవారికి వేపాకులతో మొక్కులు తీర్చుకున్నారు.



## నేటి నుంచి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతిలోని కపిలతీర్థంలోఉన్న లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం నుంచి మొదలవుతున్నాయి. గురువారం నుండి నాలుగురోజులు పాటు 14వతేదీ వరకు జరగనున్న ఈ మహాసంప్రోక్షణకు గురువారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఆచార్య వరణం, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. 12వతేదీ శుక్రవారం ఉదయం పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన. వాస్తుహోమం, అకల్మషప్రాయశ్చిత్త హోమం, రక్షా బంధనం చేపడతారు. సాయంత్రం అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేష హోమం నిర్వహిస్తారు. చివరగా 14వతేదీ ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య మిథున లగ్నంలో లక్ష్మీ నరసింహస్వామికి మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.

# అక్రమ సంబంధం ముగ్గురు ప్రాణాలను బలిగొంది



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక

### సారవకోట మండలంలో సంచలనం

### జంట హత్యలకు పాల్పడ్డ వ్యక్తి ఆత్మహత్య

### వరుస ఘటనలతో కలకలం

**శ్రీకాకుళం, మే 10 ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం ముగ్గురు ప్రాణాలను బలిగొంది. అనుమానం పెనుభూతమై జంట హత్యలకి, ఆత్మహత్యకి దారి తీసింది. తాను వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో తన సమీప బంధువు కూడా సన్నిహితంగా ఉండడాన్ని అతడు జీర్ణించుకోలేకపోయాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంధువైన వ్యక్తి ప్రవర్తనలో మార్పురాకపోవడంతో అనుమానం పెంచుకున్న అతడు పథకం ప్రకారం ఆ మహిళతో పాటు బంధువును నరికేశాడు. పోలీసులు అతడి కోసం వెతుకుతున్న సమాచారం తెలుసుకుని కత్తితో పీక నరుక్కుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. సారవకోట మండలం కోదడ్డపనస గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటనలు సంచలనం రేకెత్తించాయి. పోలీసుల కథనం మేరకు కోదడ్డపనస గ్రామానికి చెందిన వెలమల ఎర్రమ్మ (40) అనే మహిళకు అదే గ్రామానికి చెందిన భాస్కరరావుతో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. కాగా వరుసకు మరిది అయ్యే ముద్దాడ రామారావు (30) అనే అవివాహిత యువకుడు ఎర్రమ్మతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు.

**మరొకరితో చనువుగా ఉంటుందని..**

ఇదిలా ఉండగా ఎర్రమ్మ అదే గ్రామానికి చెందిన ముద్దాడ సంతోష్ (26)తో కొంత కాలంగా చనువుగా ఉంటుంది. ఎర్రమ్మ తనతో పాటు సంతోష్‌తో కూడా అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో రగిలిపోతున్న ముద్దాడ రామారావు వారిద్దరిపైనా కక్ష పెంచుకున్నాడు. మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలో ఉన్న వంశధార ఎడమ కాలువలో స్నానం చేస్తున్న సంతోష్‌ను కత్తితో పొడిచి హత్య చేశాడు. అనంతరం అదే కత్తి తీసుకుని సమీపంలోని పొలంలో పనిచేస్తున్న ఎర్రమ్మపైనా దాడి చేశాడు. కత్తిపోట్లుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ జంట హత్యల అనంతరం రామారావు అందరూ చూస్తుండగానే అక్కడ నుంచి వెళ్లిపోయాడు. జంట హత్యలకి పాల్పడ్డ రామారావు కోసం పోలీసులు గాలిస్తున్న తరుణంలో ఆయన గ్రామ శివార్లలోని తోటల్లో రక్తపు ముడుగులో పడి మృతి చెందడాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. మెడపై గాయాలు ఉండడం, ఆ పక్కనే పదునైన కత్తి ఉండడంతో రామారావు ఆత్మహత్యకి పాల్పడినట్లుగా భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో సంచలనం రేకెత్తించిన జంట హత్యలు, ఆత్మహత్య ఘటన సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రాధిక ఆ ప్రాంతాన్ని సందర్శించారు. హత్యలకి దారి తీసిన పరిస్థితులు, నిందితుడు ఆత్మహత్య చేసుకున్న వైనాలపై ఆరా తీశారు. అన్నికోణాల్లోకూడా విచారణ చేపట్టి కేసుదర్యాప్తులో ముందుకు పోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రశాంతవాతావరణం నెలకొనేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీరాధిక సూచించారు. జిల్లా ఎస్పీ రాధిక సంఘటనా స్థలం సందర్శన సమయంలో డిఎస్పీ నాగేశ్వరరెడ్డి, సిఐ రాము, ఎస్సై అప్పారావులు ఉన్నారు.

# దేవుని ముందు అందరూ సమానమే

## తిరుమలలో తెలంగాణ గవర్నర్ తమిళిసై

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చి, దేవుని ముందు అందరూ సమానమేనంటూ టిటిడి తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆహ్వానం లేకపోవడంతోనే అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సచివాలయం ప్రారంభోత్సవాలకు హాజరుకాలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆహ్వానించామని వారు చెప్పడంతోనే తాను ఆహ్వానం అందలేదని చెప్పాల్సి వచ్చిందన్నారు. ఆహ్వానం పంపలేదని తాను ఎవరినీ అడగలేదని గవర్నర్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా బాగుండాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఆమె చెప్పారు. స్వామివారి బ్రేక్ సమయంలో మార్పు తీసుకురావడం చాలా మంచి నిర్ణయమన్నారు.

టిటిడి సామాన్యభక్తుల పట్ల తీసుకువచ్చిన సంస్కరణలు అభినందించారు. తెలంగాణా గవర్నర్ తమిళిసై బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికివచ్చారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముంబైలో జూన్‌నెలాఖరుకు శ్రీవారి ఆలయ శంకుస్థాపన

### తిరుమల ఎస్వీహైస్కూల్ మెరుగైన ఫలితాలు

### రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్ర ముంబైనగరంలో నిర్మించాలని తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తనను కోరారని, ఇందుకు జూన్ నెలాఖరుకు ముంబైలో ఆలయ శంకుస్థాపన పనులు ప్రారంభిస్తామని రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా తెలిపారు. శంకుస్థాపన పనులు తరువాత వేగంగా ఆలయ నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. తిరుమలలో ఎస్వీ హైస్కూల్‌ను దత్తత తీసుకున్నామని, ఆ ఉన్నతపాఠశాలలో సౌకర్యాల కల్పన, అభివృద్ధి, విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన తదితరనిర్వహణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించామన్నారు. త్వరలోనే మరిన్ని విద్యాసంస్థల నిర్వహణ బాధ్యతలు తీసుకుంటున్నామని సింఘానియా తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న సింఘానియా ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



## స్వామిచెంత న్యాయసేవలు

### టిటిడి న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు

**తిరుమల,మే 10, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అవసరమైన న్యాయసేవలందించేందుకు తనకు భగవంతుడు ఇచ్చిన అవకాశమని టిటిడి న్యాయాధికారి జస్టిస్ వై.వీర్రాజు తెలిపారు. తిరుపతి న్యాయస్థానంలో న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ వీర్రాజు టిటిడి న్యాయాధికారిగా నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకున్నారు. రంగనాయకుల మండపంలో న్యాయా ధికారిగా బాధ్యతలు చేపట్టారు.

# సత్యమే.. గెలిచింది

### రాజకీయ భవితవ్యాన్ని త్వరలో ప్రకటిస్తా

### మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ



**కాకినాడ బ్యూరో, మే 10, ప్రభాతవార్త:** కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కాకినాడ జిల్లా కిర్లంపూడి తన నివాసంలో బుధవారం లేఖ విడుదల చేశారు. దానిలో సత్యమే గెలిచిందని, త్వరలో తన రాజకీయ భవితవ్యాన్ని ప్రకటిస్తానన్నారు. తుని బహిరంగ సభ తర్వాత రోజు 2016వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన తన నివాసం చుట్టూ 6వేల మంది పోలీసులు చుట్టుముట్టారని, నన్ను అభిమానించే వ్యక్తులు మిమ్మల్ని తీహార్ జైలుకు తీసుకెళ్లేందుకు హెలికాప్టర్ రెడీగా పెట్టారు.. బెయిల్ తెచ్చుకోండి లేని పక్షంలో అండర్ గ్రౌండ్‌కి వెళ్ళమని సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. అదే చేసి ఉంటే కులంతో పాటు ఉద్యమం కూడా చులకనయ్యే ప్రమాదం ఉండేదని, అప్పటి డిజిపికి ఉత్తరం ద్వారా సభకు వచ్చిన వారిని బాధ పెట్టకండి, సమస్త కేసులు నామీద పెట్టుకోండి అని లేఖలో ప్రస్తావించానని ముద్రగడ తెలిపారు. ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు పాడుచేయమని తాను అనుచరులకు ఎప్పుడూ సలహాలు ఇవ్వలేదని, మాజాతి రిజర్వేషన్ జోకర్ కార్డులా అయినందుకు బాధపడుతున్నానన్నారు. నా రాజకీయ నిర్ణయం త్వరలో ప్రకటిస్తానన్నారు. ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం చాలా ఉందని.. మార్పు వస్తేనే రాజకీయాల్లో ఉన్న వారు తప్పకుండా మారి తీరుతారన్నారు.

## అచ్చెన్నాయుడు వియ్యంకుడు, అల్లుడికి హైకోర్టు బెయిల్

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** జగజ్జననీ చిట్‌ఫండ్ కేసులో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్న సిఐడి ఆరోపణలు ఎదుర్కొంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడి వియ్యంకుడు ఆదిరెడ్డి అప్పారావు, అల్లుడు శ్రీనివాస్ (వాసు)తకు ఏపీ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది.

జగజ్జనని చిట్‌ఫండ్‌పై వచ్చిన ఆర్థిక నేరాల ఆరోపణల నడుమ ఏపీ సీఐడీ వారి కేసు నమోదు చేసింది. కోర్టు వారి రిమాండ్‌ను విధించింది. దాంతో సీఐడీ కేసులో బెయిల్‌ను కోరుతూ హైకోర్టు ఆశ్రయించారు. రెండు రోజుల కితం ఈ కేసులో హైకోర్టులో అప్పారావు, వాసుల తరపున న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు వాదలను విన్పించారు. జగజ్జననీ చిట్‌ఫండ్ నిర్వహకులు సొమ్ము తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారని ఏ డిపాజిట్‌దారు ఫిర్యాదు చేయలేదన్నార.

,జగజ్జననీ చిట్‌ఫండ్స్‌పై డిపాజిటర్ల చట్టం కింద సీఐడీ నమోదు చేసిన కేసు చెల్లదన్నారు. దీనిపై అడ్వోకేట్ జనరల్ తన వాదనలో చందాదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులేట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది. దీనిపై నేడు ఆదిరెడ్డి అప్పారావు, వాసులకు బెయిల్ మంజూరు చేసింది.

# ప్రజా సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కారం

### సామాన్యుల సమస్యలు విన్నవించుకునేందుకు జగనన్నకు చెబుదాం ఓ చక్కని వేదిక

### 1902 ద్వారా మిషన్ మోడ్‌లో ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, సత్వర పరిష్కారం

### విలేకరుల సమావేశంలో కార్యక్రమ లక్ష్యాలను వివరించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అత్యున్నత స్థాయిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటివద్ద నుంచే ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలపై సమస్యలుంటే టోల్ ఫ్రీ నెం.1902కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సంబంధిత సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చని అన్నారు. సమస్యలు పరిష్కరించిన తర్వాత కాల్ సెంటర్ ప్రతినిధి స్వయంగా ఫోన్ చేసి సంబంధిత ఫిర్యాదుదారు నుంచి అభిప్రాయాన్ని కూడా సేకరించే బృహత్తరమైన కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అభివర్ణించారు. ఈవేదికను ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉద్దేశాలు, లక్ష్యాలను కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, జేసీ మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి వివరించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పందనకు ఇది మరింత మెరుగైన రూపమని, సేవల విస్తృతికి ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జరిగే స్పందన యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాంఅనేది స్పందన 2.0గా పరిగణించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుక వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను నియమించామని చెప్పారు. ఆడిట్ టీం, మానిటరింగ్ టీంలు ఉంటాయని ప్రత్యేక సేవలందిస్తాయని తెలిపారు. ఇక్కడ నమోదయ్యే ఫిర్యాదులను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా వినతుల పరిష్కారంలో నాణ్యతను సాధించడం, సకాలంలో వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పని చేస్తాయని వివరించారు. 1902కు ఫోన్ చేయటం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలకు, సంక్షేమ పథకాలు, ఇతర వ్యక్తి గత స్థాయిలో ఉండే ఎలాంటి సమస్యనైనా చెప్పుకోవచ్చని స్పష్టంచేశారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ప్రత్యేక వైఎస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్టు) ఐడీ వస్తుందని, దానిసహాయంతో ఎప్పటికప్పుడు మెసేజ్‌ల రూపంలో ఫిర్యాదు తాలూక అప్ డేట్స్ వస్తాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు :**

ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించేందుకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ వివిధ దశల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన కల్పించే తీసుకొనే చర్యల గురించి వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయి శిక్షణల అనంతరం, సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి దశలో ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించటంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు అందిస్తామని కలెక్టర నాగలక్ష్మి వివరించారు.

**పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందం :**

ఫిర్యాదుల అందిన తర్వాత వాటి పరిష్కార దశను కనుక్కునేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక ఆడిట్ టీంను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో జిల్లా పరిషత్ సీఈవో, ప్రత్యేక ఉప కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారి, ఒక డిప్యూటీ తహశీల్దార్, మెడికల్ అధికారి ఉంటారని వివరించారు. పర్యవేక్షణాధికారులుగా సిపిఒ, సాంకేతిక విభాగం నుంచి ఒక అధికారి వ్యవహరిస్తారని వెల్లడించారు.

ఈ విలేకరుల సమావేశంలో కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలు ఖరారు

### వచ్చేనెల 10 లోపు ప్రీమియం చెల్లింపునకు సమయం

**విజయవాడ,మే 10,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్, ప్రభుత్వ గ్రాంట్ క్రింద ఉన్న ప్రత్యేక కమిటీ 2023-24 సంవత్సరానికి గాను న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలను ఖరారు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. అడ్వకేట్ జనరల్, స్పెషల్ కమిటీ చైర్మన్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ జ్యోతిప్రసాద్‌లు ఈ నెల 8న రాష్ట్రం లోని న్యాయవాదుల ప్రయోజనాల కోసం గ్రూప్ మెడిక్లెయిం, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల గురించి ఒక అవగాహన ఒప్పందన్ని కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాలసీ క్రింద న్యాయవాదితో పాటు ఆయన జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన ఇద్దరు పిల్లలకు వర్తిస్తుందని, పర్సనల్ ప్రమాద పాలసీ మాత్రం న్యాయవాదులకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రీమియంలో దాదాపు 1/3వ వంతు సంబంధిత భీమా చేసిన న్యాయవాది చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ గ్రాంట్ ద్వారా, రాష్ట్ర బార్ కౌన్సిల్ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. రూ.2లక్షల పాలసీకి రూ.3వేలు, రూ.3లక్షల విలువ చేసే పాలసీకి రూ.4వేల700లను చెల్లించాలని, వీరికి ప్రమాద భీమా క్రింద రూ.10 లక్షల వరకు చెల్లిస్తారని తెలిపారు. ఆసక్తి గల న్యాయవాదులు నేటి నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు పార్ట్ ప్రీమియంను ఎస్‌బిఐ పేమెంట్ గేట్‌వే అయిన హెచ్‌టిటిపిఎస్;//డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆన్‌లైన్‌ఎస్‌బిఐ.ఎస్‌బిఐ/ఎస్‌బిఐకలెక్ట్/ఐకలెక్టర్‌హో."వాచ్‌టిఎం?'సిఓఆర్‌పిఐడి=2657766 ద్వారా చెల్లించాలని తెలిపారు. ఇంతకు ముందు భీమా చేసిన వ్యక్తుల వివరాలను సమర్పించిన న్యాయవాదులు, మళ్లీ డేటాను సమర్పించాల్సిన అవసరం లేదని, అయితే వారు హెచ్‌టిటిపిఎస్: //బార్‌కౌన్సిల్ ఎపి.ఓఆర్‌పి/అప్లై-హెల్త్-ఇన్సూరెన్స్-స్కీం/ ద్వారా వాటిని సమర్పించవచ్చని పేర్కొన్నారు.

పాలసీ వచ్చే నెల 15 నుండి అమలు లోకి వస్తుందన్నారు. రాష్ట్రం లోని న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వార్త

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.

-స్వామి వివేకానంద

# 'ఉగ్ర' కదలికలు!

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉగ్రకలకలం రేగింది. హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో మధ్యప్రదేశ్‌కు చెందిన యాంటిటెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) మంగళవారం ఐదుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొక వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేస్తున్నారు. కరుడుగట్టిన ఉగ్రవాద సంస్థ హిజ్బి ఊత్ తహరీతో సంబంధాలున్నాయనే ఆరోపణతో అరెస్టు చేసి స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచి భోపాల్‌కు తరలించారు. కేంద్రనిఘా సంస్థలు సమాచారం మేరకు ఎటిఎస్ పోలీసులు అటు భోపాల్‌లోనూ, ఇటు హైదరాబాద్‌లోనూ ఏకకాలంలో దాడులు చేసి పదహారు మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు కూడా పోలీసువర్గాలు గుర్తించాయి. భోపాల్‌కు చెందిన ఒక వ్యక్తి ఒడిశాకు చెందిన మరొకరు ఐదేళ్ల క్రితమే నగరానికి వచ్చినట్లు సమాచారం. మరొకవ్యక్తి ప్రముఖవైద్యకళాశాలలో ఫార్మసుటికల్ బయో టెక్నాలజీ విభాగం అధిపతిగా ఉన్నత పదవిలో పనిచేస్తున్న విషయం కూడా దర్యాప్తులో బయటపడింది. మొత్తం మీద ఉగ్రవాద కదలికలను పసిగట్టి కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన నిర్దిష్టమైన సమాచారం మేరకే ఎటిఎస్ పకడ్బందీగా దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. యువతను ఉగ్రవాదంవైపు ఆకర్షించేందుకు సమావేశాలు నిర్వహించడం లాంటి రహస్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలకు భోపాల్ నుంచి మరికొందరు హాజరైనట్లుకూడా నిఘావర్గాలకు సమాచారం అందింది. పేలుడు పదార్థాల తయారీలోనూ, అణు ఆయుధాల వినియోగంలోనూ వీరు శిక్షణ పొందినట్లు కూడా చెప్తున్నారు. ఈ కదలికలపై చాలా రోజుల కిందటి నుంచే నిఘాపెట్టిన పోలీసులు నాలుగు రోజుల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, టాక్స్ ఫోర్స్ సిబ్బంది సహాయంతో అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి మంగళవారం అటు భోపాల్‌లో, ఇటు హైదరాబాద్‌లో ఒకేసారి వీరిపై దాడి చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించి పట్టుకున్నారు. ఉగ్రవాద కార్యక్రమాలు విస్తరించేందుకు కొన్ని ఉగ్రవాద సంస్థలునిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ సంస్థల వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ హస్తం ఉందనే విషయం నిర్వివాదం. భారత్‌లో అస్థిరపరిస్థితులను పాకిస్థాన్ గూఢాచారి సంస్థ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తన అనుకూలంగా మలుచుకోవడం ఏనాటి నుంచో కొనసాగిస్తున్నది. దేశంలోఎలాంటి ఉద్యమాలు జరుగుతున్నా వాటిలో ఈ ఉగ్రవాదులను చొప్పించేందుకు ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉంది. ఖలిస్థాన్ ఉద్యమాన్ని పునరుద్ధరించి ప్రోత్సహించేందుకు కూడా స్థానికముఠాలను ఎంపిక చేసుకొని వారిని విద్రోహశక్తులుగా మార్చేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా ఖలిస్థాన్ ఉద్యమానికి ప్రస్తుతం అంతటి మద్దతు లేకపోయినా కొన్ని గ్రూపులు ఉత్తర అమెరికా, ఐరోపా నుంచి పనిచేస్తూ దాన్నిఎగదోసేందుకు తమవంతు కృషి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పదవికి కెప్టెన్ రాజేంద్రసింగ్ రాజీనామా చేసిన తర్వాత లూధియానాలో జిల్లా కోర్టులో బాంబుపేలుడు సంఘటన సంభవించింది. ఆ దాడిలో కీలక సూత్రధారి సిక్కు వేర్పాటువాది జస్వందర్ సింగ్‌ను భారత సమాచారం మేరకు జర్మనీలో అక్కడి భద్రతాదళాలు అరెస్టు చేశాయి. ఐఎస్ఐతో సంబంధాలున్న జస్వందర్ సింగ్ పాక్ సరిహద్దుల నుంచి పంజాబ్‌లోకి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా తరలిస్తున్నట్లు జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. వివాదాస్పద 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉద్యమంలో జస్వందర్ సింగ్ కీలకసభ్యుడిగా ఉన్నట్లుగా బయటపడింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న జిహాది ఖలిస్థాన్‌మూకలు ఎన్నోఏళ్లుగా ఐఎస్ఐ తమ సహాయసహకారాలు అందచేస్తున్నది. ఈ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో చాపకింద నీరువలె వేళ్లానుకుంటున్నది. తీవ్రవాద విస్తరణకు కొత్తకొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యపౌరులను కూడా ఉగ్రవాదులుగా మారుస్తున్నారు. ఇంటర్నెట్ ఆధారంతో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, తదితర సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలతో తీవ్రవాద విషవాయువులను అంతటా విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. వివిధ దేశాల్లో రిక్రూట్‌మెంట్ కోసం, శిక్షణ కోసం వీరు అనుసరిస్తున్న మార్గాలు చూస్తుంటే అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వాలకు సంబంధించిన సైనికపరమైన సమాచారాలు రాబట్టడం కోసం కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతీ యువకులకు భారీమొత్తంలో డబ్బు చెల్లిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని ఉగ్రవాద భావజాలాన్ని యువతరం మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం జరుగుతున్నది. విద్వేష భరితమైన వ్యాఖ్యలు ప్రచారం చేయడం, వాటికి ఆకర్షితులై స్పందన చూపే వారిని గుర్తించి, వారిలో ఉగ్రవాద భావాలను బలంగా చొప్పించడం ఒక ఉద్యమంలా నడిచిపోతున్నది. దీంతో ఎక్కడ ఉగ్రవాదులు తయారవుతున్నరో గుర్తించలేని పరిస్థితి నెలకొంటున్నది. ప్రస్తుతం హైదరాబాద్, భోపాల్‌లో పట్టుబడినవారిలో కొందరు ఉన్నతపదవుల్లో ఉండడం గమనార్హం. ఏదిఏమైనా ఉగ్రవాద నిర్మూలనను భద్రతాదళాలపైనే వదలకుండా పిల్లలు దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద కూడా ఉంది.


# పరీక్షల ఒత్తిళ్లతో ప్రాణాలొదులుతున్న విద్యార్థులు!

**ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్ ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే.**



నీలం సంపత్

పాఠశాల విద్య బాలారిష్టాలనధిగమించి వందకి 80మంది డ్రాప్ ఔట్లుగా ఆగిపోగా కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే కోటి ఆశలతో ఇంటర్మీడియేట్ కోర్సులో చేరుతున్నారు. రాష్ట్రంలో మాధ్యమిక విద్యాశాఖ తీరుకు దర్పణంగా ఇంటర్ విద్యా వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుని సదరు విద్యార్థులలో కొంత మంది తమ ఆశల సౌధమైన ఉన్నత విద్యను చేరుకోలేక బలవంతపు మరణాలకు పాల్పడుతూ తమ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్న వైనం కన్నీళ్లు తెప్పిస్తోంది. మరికొన్నిసందర్భాల్లో కొంత మంది తల్లిదండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లల వైఫల్యానికి నిరాశ చెంది ప్రాణాలొదులుతుండడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రాజ్యాంగ ధర్మాన్ని అనుసరించి ఈదేశప్రజలకు ఉన్నతప్రమాణాలతో కూడిన ఉచిత పాఠశాల విద్యను సమకూర్చాల్సిన ప్రభుత్వాలు 80శాతం మంది విద్యార్థులను పాఠశాల స్థాయిలోనే డ్రాప్‌ఔట్లుగా మారుస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశసంపద పిడికెడు మంది చేతుల్లో బందీగా మారి కోట్లాదిదేశ ప్రజలు ఆకలి చావులతో అల్లాడుతుంటే ఇంటర్మీడియేట్ స్థాయికి చేరుకున్న 20శాతం విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంటర్ విద్యను ప్రభుత్వాలు సమకూర్చలేకపోవడం బాధాకరం. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వాలువిద్యారంగం నుండి వైదొలుగుతూ ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడురకాల జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియేట్ విద్యను అందిస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ప్రభుత్వ నిధులతో నడిచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు విద్యాధికులైన వ్యక్తులు తమ సమిష్టి నిర్వహణలో కొనసాగిస్తున్న సహకార జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ రంగంలో భాగంగా కొనసాగుతున్న బడ్జెట్ జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు కాగా ఆత్మహత్యల పరంపర కేవలం కార్పొరేట్ కళాశాలల్లోనే కొనసాగుతుండడం అత్యంత దురదృష్టకరం. మాధ్యమిక విద్యాశాఖ నిబంధనలననుసరించి కళాశాలల్లో అవసరమైన సంఖ్యలో తరగతిగదులు కానీ, ఆహ్లాదకరమైన క్యాంపస్ వాతావరణం కానీ, సుశిక్షితులైన అధ్యాపకుల నియామకం కానీ,క్రీడామైదానాలు కానీ, లైబ్రరీ, లాబోరేటరీ సదుపాయాలు కానీ సమకూర్చకుండా పట్టణకూడళ్లలో, ఇరుకు గదుల్లో, కోళ్ల ఫారాలను మరిపించే ఆవరణలతో ఉన్నప్పటికీ ప్రభుత్వాల దాతృత్వంతోనే కార్పొరేట్ కళాశాలలు పుట్టుకొస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ఓ దశాబ్దం రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు,నెల్లూరు, విజయవాడ ప్రాంతాల్లో ట్యుటోరియల్స్ ద్వారా విద్యావ్యాపారాన్ని ప్రారంభించిన వారే అదే వ్యాపార దృక్పథంతో ఆనాటి,నేటి ప్రభుత్వాలిచ్చే ప్రోత్సాహకాలతో స్పెషల్ అకాడమిక్ జోన్లుగా రూపాంతరం చెంది కార్పొరేట్ కల్చర్‌తో తిమింగలాలుగా మారి చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను తమ స్వాధీనంలోకి తీసుకుంటూ ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థ విధ్వంసానికి పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఎసి,నాన్‌ఎసి క్యాంపస్‌ల పేరుతో యేడాదికి రెండు నుండి మూడు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ 95 శాతం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమకూర్చకుండా కేవలం ఐదుశాతం మంది విద్యార్థులపైనే ఫోకస్‌పెడుతూ మార్కులపోటీకి, ర్యాంకుల వేటకు వారిని మాత్రమే సిద్ధం చేస్తుండడం గమనార్హం. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ నుండి ఎలాంటి అనుమతుల్లేకుండానే అనధికారికంగా రెండు, మూడు వేల మంది విద్యార్థులతో వివిధ ప్రాంతాలలో క్యాంపస్‌లను నడుపుతున్న వైనం ప్రభుత్వ ఆజమాయిషీని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ఆకు రౌడీల్లాంటి వార్డెన్ల క్రూరత్వంలో జైళ్లను మరిపించే హాస్టల్ వాతావరణంలో అరకొర వైద్యసదుపాయాలతో అమాయకులైన విద్యార్థులు వారి టార్చర్‌ని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనంతో గుండెచెరువౌవుతోంది.




అకడమిక్ షెడ్యూల్‌ని ఫాలో కాకపోవడం. అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే కాదు, ఇంకా యస్.యస్.సి పరీక్షా ఫలితాలు వెల్లడి కాక ముందే తమతమ పి.ఆర్.ఓ సిస్టమ్ ద్వారా ఏజెంట్ల నియామకంతో, మోసపూరితమైన, ఆకర్షణీయమైన వ్యాపార ప్రకటనలతో విద్యార్థుల ఇళ్లకు చేరుకుని వారిని అంగడి సరుకుగా మార్చి తమ ప్రచార పటాటోపంతో మసిపూసిమారేడుకాయ జేసి అడ్మిషన్లను పూర్తిచేసుకోవడం షరామామూలుగా కొనసాగుతుంది. విద్యాబోధన రెండునెలలకే పూర్తి చేయడం. సెలవులు కేలండర్‌కు మాత్రమే పరిమితం కావడం బి.ఓ.ఐ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే మాధ్యమిక విద్యాశాఖ ఉడత బెదిరింపులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలను నియంత్రించలేకపోవడం జరుగుతోంది. తక్కువ గ్రేడ్‌పే కలిగిన తమ పిల్లలను డబ్బులున్న తల్లిదండ్రులు లక్షల రూపాయలు చెల్లించి ఐఐటి లాంటి అకడమిక్ ప్రోగ్రామ్‌లో చేర్పించే నేపథ్యంలో సదరు ప్రోగ్రామ్‌లో తోటి విద్యార్థులతో పోటీపడలేక ఒత్తిళ్లకు లోనవడం, ఉదయం 5 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు అవిశ్రాంతంగా తరగతుల నిర్వహణ, రిపీటెడ్‌గా పరీక్షల నిర్వహణ ఫలితంగా విద్యార్థులు రోజూపరీక్షలతో తీవ్రమానసిక ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బంగారు భవిష్యత్తును కలగంటూ కార్పొరేట్ కళాశాలల్లోకి అడుగిడుతున్న యువతీయువకులు ర్యాంకులు, గ్రేడ్ల ఒత్తిళ్లలో పిట్టల్లారాలిపోతుంటే దానికి కారణమవుతున్న కళాశాలలపై చర్యలుమృగ్యమవుతున్న వైనం సమాజాన్ని కలవరపెడుతోంది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతులకు చెందిన మెజారిటీ తల్లిదండ్రులు తమపిల్లల మెడికల్, ఇంజినీరింగ్ చదువులతో తమ కుటుంబాలు భూతలస్వర్గంలోకి చేరుకొని అమె రికన్ డాలర్లతో అద్భుతమైన జీవితాన్ని అనుభవించే స్థితికి ఎదగ డానికి కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసమే ఏకైక మార్గమనే గుడ్డి విశ్వాసంతో ముందుకు సాగాలనే నిర్ణయమే వారి పిల్లలను బలవంతపు ఆత్మహత్యలవైపు తీసుకెళ్తుందేమోనని భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. పిల్లల మేధస్సునీ సదరు సబ్జెక్టులపై వారికున్న అవగాహననూ ఆసక్తినీ ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఇరుగూ, పొరుగు వారి ప్రదర్శనాప్రభావంతో తమ పిల్లలు కూడా డాక్టర్లుగా,ఇంజినీర్లుగా మారాలన్న సదరు తల్లిదండ్రుల అహేతు కమైన కోరికే పిల్లలపట్ల మృత్యుపాశంగా మారుతున్నవైనం బాధా కరం. స్వతహాగా వారికాశక్తి లేకపోవడంతోపాటు సబ్జెక్టుపై ఓ మోస్తరు అవగాహన గల సగటు విద్యార్థులను అత్యుత్తమ విద్యా ర్థులుగా తీర్చిదిద్దే నైపుణ్యాలు, అనుభవంగల అధ్యాపక వర్గాలను కార్పొరేట్ కళాశాలలు సమకూర్చలేకపోవడం కూడా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవసరపు ఒత్తిళ్లలోకి నెట్టివేస్తున్నాయని చెప్పకతప్పదు. విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో ఎదుర్కొనే ఒతిళ్ల నుండి బయటపడడానికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి అవసరమైన క్రీడామైదానాలు గాని, వ్యాయామ ఉపాధ్యాయులతోడ్పాడు లేకపోవడం కూడా ఓ బలమైనకారణమే. నాలుగేళ్ల క్రితం గ్లోబరీనా సంస్థ నేతృత్వంలో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పుల నేపథ్యంలో 3.28 లక్షల మంది విద్యార్థులు ఫెయిలైన నేపథ్యంలో ఓటమిని తట్టుకోలేక 23 మంది విద్యార్థులు ఆత్మహత్యల చేసుకున్నవైనం బి.ఓ.ఐ చరిత్రలో ఓ చీకటి అధ్యాయంగా నిలిచిన వైనం బహిరంగ రహస్యమే. సదరువైఫల్యాన్ని అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఫెయిలైన విద్యార్థులందరికీ ఉచిత రీ వాల్యుయేషన్ సదుపాయాన్ని కలిగించడంతోపాటు కారణాలను అధ్యయనం చేసి తగు చర్యలను ప్రతిపాదించడానికి ముగ్గురు సాంకేతిక నిపుణులతో ఓ కమిటీని నియమించడం తెలిసినదే. సదరు కమిటీయే కాదు గతంలో ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి కొండల్‌రావు కమిటీ, నిరదారెడ్డి కమిటీల ప్రతిపాదనలతో పాటు ఎంతో అనుభవజ్ఞులైన జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘాల నాయకుల సలహాలను, సూచనలను బేఖాతర్ చేస్తున్నవైనం ఫలితమే నేటి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా మారుతుందేమోనని మాధ్యమిక విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్‌ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని

రోజంతా కష్టించి పనిచేస్తేరాత్రి హాయిగా నిద్రపట్టినట్లుగా,జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మరణం ఆనందంగా ఉంటుంది.



లియొనార్డో డావిన్సీ

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

# కాలుష్యాలను అరికట్టలేమా?

ఐ.పి.రావు

భవిష్యత్తు మానవ మనుగడకు ప్రమాదకారులుగా క్లైమేట్ చేంజ్,పాండమిక్స్ ప్రముఖపాత్ర వహించనున్నాయి. గత శతాబ్దకాలంలో రవాణా సౌకర్యాలు పెరుగుట వలన మానవులు సంచారం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. వాయు కాలుష్యం పెరిగిపోతోంది. పారిశ్రామికీకరణ ప్రభావంతో రకరకాల కాలుష్యాలు ప్రపంచాన్ని చుట్టిముట్టిన పరిస్థితి. ప్లాస్టిక్ వినియోగం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, రకరకాల యూజ్ అండ్ త్రో వస్తువులతో పర్యావరణ కాలుష్యం అధికం అవుతుంది. ఎక్కడచూసినా వ్యర్థాలు అనకొండ లాగా విస్తరించి ఉంది. తరచూ వివిధ దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధాలు సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు, కొన్నిదేశాల్లో, రాష్ట్రాల్లో అంతర్గత హింసతో చెలరేగుతున్న హింస, బాంబుల వర్షం మొత్తం పర్యావరణ అసమతౌల్యానికి కారణం అవుతూ మనుషులు ఆ మాటకు వస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. జనాభా పెరుగుదల వలన, వారి ఆవాసాలు కొరకు, అవసరతలు కొరకు అటవీ ప్రాంతం తగ్గుతుంది. చెట్లు మొక్కలు నరకడంతో ఢి ఫారెస్టేషన్ పెద్ద ఎత్తున జరుగుతుంది. దీంతో క్లైమేట్ ఛేంజ్ పెద్ద ఎత్తున ఇటీవల కాలంలో జరుగుతున్నది. అకాల వర్షాలు, వడగళ్లు,అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ మనుషులు మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అదే సమయంలో అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు కోతులు వంటివి జనావాసాల్లోకి వస్తూ భయభ్రాంతులను కలుగ చేస్తున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. ఆధునీకరణ పేరుతో మానవ జీవన విధానం పలు కొత్తపుంతలు తొక్కుతోంది. ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్స్, ఫ్రైడ్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్ ఆయిల్‌ఫుడ్స్, నాన్‌వెజ్, ప్యాకింగ్‌ఫుడ్ భుజిస్తూ రకరకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఊబకాయం పెరుగుతుంది. యన్.సి.డి వ్యాధులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో అనేకులు మరణిస్తున్నారు. ప్రతీఒక్కరూ దాదాపు ఏదో ఒకరోగంతో చిన్నపిల్లలు నుంచి పెద్దల వరకూ బాధపడుతున్నారు అంటే అతిశయోక్తికాదు. రకరకాల మహమ్మారులు ప్రపంచవ్యాప్తంగా తిష్టవేసి ఉన్నాయి. 2019లో బయటపడి, అనేక లక్షల మంది ప్రాణాలు తీస్తున్న కరోనా వైరస్ నేడు ఇంకా రకరకాల రూపాల్లో ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. దీనికితోడు రకరకాల అలెర్జీ వ్యాధులు, నీటి సంబంధమైన రోగాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు మనుషులను పట్టిపీడిస్తున్నాయి. ఇక మహిళల్లో అనేక రుగ్మతలు పౌష్టికాహారలోపం, రక్తహీనత, పలురకాల కేన్సర్లు వెంటాడుతున్నాయి. ఇక ఆరోగ్యసంరక్షణ కోసం వాడే వివిధ డిస్పోజబుల్ వస్తువులు (మాస్కులు, గ్లోవ్స్, కాటన్, సిరంజులు వంటివి) భూభాగాన్ని ఆక్రమించి, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. శిలాజ ఇంధనాలు వాడకం, ఫ్రిజ్, మోటార్ వాహనాలు వలన అపరిమితంగా గాలి కాలుష్యం పెరిగిపోతోంది. పంట వ్యర్థాలు తరచూ కాల్చడం వలన మరింతగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అడవులు తగలబడుతూ వేడి ప్రభలిపోతున్నది. ఇటువంటి అంశాలు అన్ని భవిష్యత్తులో ఈ భూమి మీద మానవుడిని నిండునూరేళ్లు ఆరోగ్యంగా బతకనిచ్చే పరిస్థితి కనపడుట లేదు. ఇంకా మానవుడు భుజించే ప్రతీ ఆహార పదార్థాలు దాదాపు కెమికల్స్‌తో తయారు చేసినవే. ఇటువంటి పరిస్థితుల్లో మానవుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను కాపాడుకోవాలి. కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కల్తీలకు దూరంగా ఉండాలి. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. సైకిల్ వాడకం పెంచాలి. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించాలి. చెట్లుపెంచాలి. కాంక్రీట్ జంగిల్ నుంచి బయటపడాలి. భూగర్భజలాలు పెంచడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. పరిశుభ్రత పాటించాలి. ప్రభుత్వాలు అటవీ చట్టాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. పౌర సమాజమూ మనం కూడా మనకోసం, భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషి చేయడం ద్వారానే ఈభూగోళంపై మరికొన్ని సంవత్సరాలు జీవరాశి మనుగడ సురక్షితంగా ఉంటుంది అని గ్రహించి ముందుకు సాగటమే మన కర్తవ్యం. ●

# ప్రజావాక్కు



## రైతులను మోసం చేయడం కాదా?

రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి రైతులపై అవాకులు చవాకులు పేలడం సరికాదు. అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్షనేతగా,చట్టసభ సాక్షిగా మద్దతు పలికారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తర్వాతే రైతులు ప్రభుత్వంతో ఓ ఒప్పందం చేసుకుని మరీ భూములు ఇచ్చారు. అమరావతే రాజధానిగా ఉంటుందనిఎన్నికల ముందు నమ్మబలికి,నాలుగు సంవత్సరాలుగా పాడుపెట్టారు. ఇప్పుడు ఒప్పందం అమలు చేయకపోతే రైతులకు భారీగా పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. కోర్టుతీర్పు కూడా ఒప్పందాన్ని అమలు చేయాలనిఉంది. కోర్టుతీర్పుని ఉల్లంఘించిన వారు జైలుకుపోవడం ఖాయం. ఇప్పటికే పలువురు అధికారులకు జైలు శిక్ష పడుతున్న వైనం ప్రజలందరూ చూస్తున్నారు. పేదలపై అంత ప్రేమ ఉంటే గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఐదువేల టిడ్కో ఇళ్లు వారికి ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేదు. ఇదువుల పాయలో కబ్జా చేసిన వెయ్యి ఎకరాలు పేదలకు ఎందుకు పంచడం లేదు? పాలకులే మోసగాళ్లైతే ఎలా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## శ్రమదోపిడీ

శ్రామికుడికి ప్రభుత్వాలు చాలా అన్యాయం చేస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఎనిమిది గంటల పని విధానంతో కార్యాలయానికి రాకపోకలకు అదనంగా సుమారుగా రెండుగంటలు సమయాన్ని వెచ్చిస్తూ ప్రతిదినం పదిగంటలు శ్రమిస్తున్న కార్మికుడిపై ఇప్పుడు పన్నెండు గంటలు పనిభారాన్ని మోపాలని ప్రభుత్వాలు యోచించడం అన్యాయమే అవుతుంది. 12 గంటలు పని, రెండు గంటలు రాకపోకలకు వెరసి పద్నాలుగంటలు ఒకరోజులో ఒక వ్యక్తి శ్రమించడం కష్టసాధ్యమే. దానివలన ఆ వ్యక్తి కుటుంబంపట్ల తనబాధ్యతను, ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపలేకమానసికంగానూ, శారీరకంగానూ కృంగిపోవలసి వస్తుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## చులకన భావం తగదు!

**అకాల** వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి వస్తే మంత్రులు వారిపై వెకిలి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం! మరల ఆ వ్యాఖ్యలకు వక్రభాష్యం చెప్పడం సిగ్గుచేటు. రైతు ఏమీ చేయలేరన్న అహకారంతో మాట్లాడుతున్నారు. ఈ ముణ్ణాళ్ల ముచ్చటకు అంత మిడిసిపాటు తగదు. రైతులను ఆదుకోకపోతే దేశం అధోగతిపాలుకాక తప్పదు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## టీచర్ల బదలీలు, ప్రమోషన్స్ తేలేదెప్పుడు?

**తెలంగాణ** రాష్ట్రంలో టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. బదలీలు ప్రమోషన్స్‌కి అనుమతి ఇచ్చి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులను . ఫిబ్రవరి మార్చి నెలల్లో బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసి ఏర్పడే ఖాళీలను టీఆర్టి ద్వారా 15వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో టీచర్ల సీనియారిటీ లిస్టు వెల్లడించి ఖాళీలను వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అంతర్ జిల్లా బదలీలు, స్పౌజ్ బదలీలు చేపట్టాలని కొంత మంది టీచర్లు ఆందోళన చేశారు. స్పౌజ్ నాన్ స్పౌజ్ కేటగిరిలో పాయింట్స్ వాదం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియపై విచారణ జరిపి ఈ ప్రక్రియపై స్టే ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు నిరాశ చెందారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## ఇప్పడైనా రైతుకు ఆదరణ లేదా?

**అకాల** వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడం కోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకం చేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలంకష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒకప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికుల రైళ్లగా మారే ప్రమాదం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

# సాంకేతిక పరిజ్ఞానంతోనే సమాజాభివృద్ధి!

రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించబడుతుంది. భారతదేశం 1944లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణుపరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1988, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో రెండవ అణ్వాస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-11 (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజినీర్ డా. అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు,త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయవంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారతదేశాన్ని అణుదేశంగా ప్రకటించడమే కాకుండా మే 11 వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం (టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజారామన్న పాత్ర అద్వితీయం. భారతదేశ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంచలన విజయాలు సాధించడంలో అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారతదేశం 1974 మే 18వ తేదీన జరిపిన అణుపరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనుక రామన్న కృషి అసమానం. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశపు మొట్టమొదటి భూగర్భ అణుపేలుడులో రాజారామన్న కీలకపాత్ర పోషించారు. భారతదేశం మొట్టమొదటి అణుబాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజారామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75మందిశాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా





భారత ప్రధాని ఇందిరాగాంధీ, ఆమె సలహాదారు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్‌హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి ధర్‌లకు తప్ప రక్షణమంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటిమాటతో బాంబునిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించబడింది. 1997లో డాక్టర్ రాజారామన్న స్వయంగా పోఖ్రాన్‌లో పేల్చింది అణుబాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియకపోవడం గమనార్హం. ఇక 1998 మే 11 పోఖ్రాన్-11 పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి. మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా, మిగిలివన్నీ ఫిషన్ బాంబులు. ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1999 మే 11న ప్రారంభమయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తిస్థాయి అణ్వస్త్రదేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా, సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారతదేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్‌పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యారంగంలో విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసుకుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యాసంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేట్ సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్‌బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్‌లద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యావ్యవస్థలో సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే ఏ సమయంలోనైనా ఆన్‌లైన్ ద్వారా విద్య అభ్యసించవచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సిలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి, మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు, నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభివృద్ధికి దోహదపడగలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విజయవాడ వార్త



వైద్య శాఖాధికారులతోఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి విడదల రజిని

## 'ఆరోగ్యశ్రీ'కి ఈ ఏడాది బడ్జెట్ రూ3336 కోట్లు

: మంత్రి రజనీ

**చిలకలూరిపేట,మే10, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రజలందరికి ఆరోగ్యశ్రీ పథకం అపరసంజీవనిలా పనిచేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం అమలుతీరు, 104,108 వాహనాలు, ఆరోగ్యఆసరా తదితర అంశాలపై మంత్రి విడదల రజిని సంబందిత శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కోసం ఈ ఆర్ధిక సంవత్సరానికి ప్రభుత్వం రూ 3336 కోట్లు కేటాయిం చిందని తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం 1959 ప్రొసీజర్లు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలు అందాయని, ఇప్పుడు 3255 ప్రొసీజర్లుకు ఉచితంగా చికిత్స అందుతోందని పేర్కొన్నారు. 104,108 వాహనాల పనితీరు, ఈ హెచ్ఎస్ స్కీములకు సంబందించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ ముఖ్య అధికారులందరూ పాల్గొన్నారు.

## తెనాలి డిఎస్పీగా బి.జనార్ధనరావు బాధ్యతల స్వీకారం

**తెనాలి, మే 10, ప్రభాత వార్త :** డివిజన్‌లోని సమస్యలను గమనించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని బుధవారం తెనాలి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి.జనార్ధనరావు పేర్కొన్నారు. డిఎస్పీగా బాధ్యతలు చేపట్టేందుకు తెనాలి వచ్చిన జనార్ధనరావుకు పట్టణంలోని సిఐలు, డివిజన్‌లోని ఎస్ఐలు తదితర పోలీసు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. తొలుత వైకుంఠపురం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిఎస్పీ జనార్ధనరావు అనంతరం తమ





కార్యాలయానికి వెళ్ళి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వచనంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డివిజన్‌లోని పోలీసు అధికారులు పుష్పగుచ్చాలతో డిఎస్పీ జనార్ధనరావుకు అభినందనలు తెలిపారు. ఇదే క్రమంలో డిఎస్పీ జనార్ధనరావు స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జనార్ధనరావు మీడియా మిత్రులతో మాట్లాడుతూ1995 బ్యాచ్‌కు చెందిన తనకు తొలి పోస్టింగ్ ఏలూరులో వచ్చిందని, అనంతరం దీర్ఘకాలం సిఐడిగా, ఎసిబి శాఖలో కృష్ణాజిల్లాలో పని చేశానని తెలిపారు. విజయవాడ పశ్చిమ అవినీతి నిరోధకశాఖ ఎసిబిగా అర్బన్‌లో పని చేస్తూ అదే క్యాడర్‌లో తెనాలి డిఎస్పీగా బదిలీపై వచ్చినట్లు తెలిపారు. డివిజన్ అంతా పరిశీలించి సమస్యల పట్ల అవగాహన పెంచుకుని పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య దీర్ఘకాలంగా ఉందని, దానిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం డివిజన్‌లోని అధికారులతో తమ కార్యాలయంలో వివిధ అంశాలపై సమీక్షించారు.

## గ్రామ స్వరాజ్యానికి పట్టుకొమ్మలు గ్రామ పంచాయతీలకు చిల్లిగవ్వలేని వైనం

**ఎ కొండూరు, మే 10, ప్రభాత'వార్త' :** గ్రామ స్వరాజ్యానికి పట్టుకొమ్మలు గ్రామ పంచాయతీలు అని జాతిపిత మహాత్మాగాంధీ పేర్కొనగా, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో పరిపాలన సాగుతుండడంతో సర్పంచ్‌లకు ప్రభుత్వం చిల్లిగవ్వ కూడా నిదులు మంజూరు చేయకపోవడం పట్ల పలువురు అధికార ప్రతిపక్ష సర్పంచ్‌లు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగి సుమారు రెండున్నర సంవత్సరాలు దాటినా నేటివరకు సర్పంచ్‌ల పంచాయతీల ఖాతాకు ఒక్కపైసా నిధి రాకపోవడం, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 13,14వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు జమచేయకుండా నిదులను వేరే వాటికి దారి మళ్లించడంతో గ్రామాల అభివృద్ధికి ఈ నిధులు రాక సర్పంచ్‌లు గగ్గోలు పెడుతున్నారు. ఈ మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా గత స్థానిక సంస్థల ఎన్నికల ముందు 50 ఎస్టీ పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ కొత్త ఎస్టీ సర్పంచ్‌లకు కార్యాలయం, కుర్చీ కూడా లేకపోవడం శోచనీయం. ఈ సర్పంచ్‌లు ప్రజలకు ఏ విధంగా సమా ధానం చెప్పాలో అర్థంగాక తమలో తామే మదనపడుతున్నారు. ఇకనై నా ఈ గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి, సర్పంచ్‌ల ఖాతాలో ట్రెజరీల్లో జమ చేయాలని, తద్వారా గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో దోహదకారి అవుతుందని రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో సర్పంచ్‌ల హవా ఏ మాత్రం ప్రజల్లో పనిచేయదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భూముల సర్వే డ్రోన్ ప్రారంభం

**ఎ కొండూరు, మే 10, ప్రభాత'వార్త' :**
ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని గోపాలపురం గ్రామంలో జగనన్న శాశ్విత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమంలో భాగంగా భూముల రీసర్వే డ్రోన్‌ను మండల తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఐఎస్‌వో సారంగపాణి, మండల తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ (వీఆర్వో) ప్రేమ్‌కుమార్, సర్వేయర్ మురళి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కోలా శ్రీను, మాజీ ఉపసర్పంచ్ భూక్యా శ్రీను, మండల వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవికుమార్, పోలిశెట్టిపాడు ఎంపిటిసి మెంబర్ ఆంగోతు జానకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే "జగనన్నకు చెబుదాం"

**విజయవాడ,మే 10 ప్రభాతవార్త:**
ప్రభుత్వ సేవలు..సంక్షేమ పథకాలకు సంభందించి ప్రజలకు ఎదురయ్యే వ్యక్తి గత స్థాయి సమస్యలను మెరుగైన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన "జగనన్నకు చెబుదాం" 1902 టోల్ ఫ్రీ నెంబరుకు విస్తృత ప్రచారం కల్పించి సమస్యల పరిష్కారంలో ప్రసారు

### జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

మాధ్యమాల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం 1902 టోల్‌ఫ్రీనెంబర్ కార్యక్రమంపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డిల్లీరావు మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ పారదర్శకమైన సేవలను అందిస్తుందన్నారు.గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలు,ప్రభుత్వ సేవలు,వ్యక్తి గత సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం కల్పించామన్నారు.స్పందనలో నమోదు అవుతున్న అర్జీలను నిర్ధేశించిన గడదువులోగా పరిష్కరిస్తున్నామన్నారు.
వివిధ కారణాలతో స్పందనకు హాజరు కాలేనివారు సుదీర ప్రాంతాల వారు జగనన్నకు చెబుదాం 1902 టోల్‌ఫ్రీ ద్వారా తమ సమస్యలను నివేదించుకుని పరిష్కరించుకోవచ్చ న్నారు.ఎక్కువుగా నమోదు అవుతున్న రెవిన్యూ పరమైన అర్జీలలో 22 ఏ,ఆర్‌వోఆర్ అర్జీల విషయంలో ఆలస్యం



కాకుండా పరిష్కరిస్తామన్నారు.పదే పదే రీఓపెన్ అవుతున్న అర్జీలకు సంభందించి సంభందిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకువచ్చిన జగనన్నకు చెబుదాం 1902 టోల్‌ఫ్రీ నెంబరును మీడియా ద్వారా అవగాహన కలిగించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు.

## ఎపి న్యాయవాదులకు గ్రూప్ మెడి,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల ఖరారు

- నేటి నుండి వచ్చే నెల 10 లోపు ప్రీమియం చెల్లింపుకు సమయం
- రూ.2 లక్షలకు రూ.3వేలు -రూ.3 లక్షలకు రూ.4వేల700

**విజయవాడ,మే 10,ప్రభాతవార్త**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్,ప్రభుత్వ గ్రాంట్ క్రింద ఉన్న ప్రత్యేక కమిటీ 2023-24 సంవత్సరానికి గాను న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలను ఖరారు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. అడ్వకేట్ జనరల్,స్పెషల్ కమిటీ చైర్మన్,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ జ్యోతిప్రసాద్‌లు ఈ నెల 8న రాష్ట్రం లోని న్యాయవాదుల ప్రయోజనాల కోసం గ్రూప్ మెడిక్లెయిం,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల గురించి ఒక అవగాహన ఒప్పందన్ని కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాలసీ క్రింద న్యాయవాదితో పాటు ఆయన జీవిత భాగస్వామి,వారిపై ఆధారపడిన ఇద్దరు పిల్లలకు వర్తిస్తుందని, పర్సనల్ ప్రమాద పాలసీ మాత్రం న్యాయవాదులకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రీమియంలో దాదాపు 1/3వ వంతు సంబంధిత భీమా చేసిన న్యాయవాది చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ గ్రాంట్ ద్వారా,రాష్ట్ర బార్ కౌన్సిల్ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. రూ.2లక్షల పాలసీకి రూ.3వేలు,రూ.3లక్షల విలువ చేసే పాలసీకి రూ.4వేల700లను చెల్లించాలని, వీరికి ప్రమాద భీమా క్రింద రూ.10 లక్షల వరకు చెల్లిస్తారని తెలిపారు.ఆసక్తి గల న్యాయవాదులు నేటి నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు పార్ట్ ప్రీమియంను ఎస్‌బిఐ పేమెంట్ గేట్‌వే అయిన హెచ్ టి టి వి ఎస్ ;//డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఆన్‌లైన్‌ఎస్‌బిఐ.ఎస్‌బిఐ/ఎస్‌బిఐకలెక్ట్/ఐకలెక్టర్‌హోం.హెచ్‌టిఎం?'సిఓఆర్‌పిఐడి=2657766 ద్వారా చెల్లించాలని తెలిపారు. ఇంతకు ముందు భీమా చేసిన వ్యక్తుల వివరాలను సమర్పించిన న్యాయవాదులు,మళ్ళీ డేటాను సమర్పించాల్సిన అవసరం లేదని,అయితే వారు హెచ్‌టిటిపిఎస్://బార్‌కౌన్సిల్‌ఎపి.ఓఆర్‌పి/అప్లై-హెల్త్-ఇన్సూరెన్స్-స్కీం/ ద్వారా వాటిని సమర్పించవచ్చని పేర్కొన్నారు. పాలసీ వచ్చే నెల 15 నుండి అమలు లోకి వస్తుందన్నారు. రాష్ట్రం లోని న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎపి సిఐడికి తగిన ఆదేశాలివ్వండి

- 'సుంకర' తదితరులకు నోటీసులనివ్వడంపై వినతిపత్రం
- సుప్రీంకోర్టు పలు తీర్పులను ఉటంకించిన వైనం
- వాక్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి

**విజయవాడ క్రైం,.మే 10,ప్రభాతవార్త**
మార్గదర్శి చిట్‌ఫండ్ కేసుకు సంబంధించి జరిగిన చర్చలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్,గొట్టిపాటి రామకృష్ణప్రసాద్,జడ శ్రవణకుమార్ తదితరులను హాజరుకమ్మంటూ ఎపి సిఐడి నోటీసులను జారీ చేయడంపై రాజ్యాంగ పరిరక్షణ నిమిత్తం తగిన ఆదేశాలు జారీ చేశాలని బెజవాడ బార్ అధ్యక్షులు కెబి సుందర్,బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు రాష్ట్ర గవర్నర్‌కు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి సిఐడి వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాస్తోందని, రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన హక్కుల పరిరక్షణ కోసం గతంలో సుప్రీంకోర్టు పేర్కొన్న పలు తీర్పులను వినతిపత్రంలో ఉటంకించారు. సెక్షన్ 160,91 క్రింద ఎపి సిఐడి పోలీసులు న్యాయవాదులు సదరు కేసుల్లో సాక్షులు కానప్పటికి సమన్లు ఇచ్చారని అది న్యాయసమ్మతం కాదన్నారు. దీనిలో జోక్యం చేసుకొని సిఐడి అధికారులు భవిష్యత్తులో ప్రజలపై కాని, న్యాయవాదులపై కాని ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాక న్యాయవాది హరేరాంపై జరిగిన భౌతిక దాడిని కూడ గవర్నర్ దృష్టికి తీసుకొచ్చి దానికి సంబంధించి కూడ వినతిపత్రాన్ని సమర్పించారు.న్యాయవాది హరేరాంపై జరిగిన దాడి సంఘటనపై కూడ పోలీసులు తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరారు.



బెజవాడ బార్ అధ్యక్షునితో పాటు బార్ ప్రధాన కార్యదర్శి జన్ను శ్రీధర్,బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్,సుంకర రాజేంద్రప్రసాద్,న్యాయవాదులు గొట్టిపాటి రామకృష్ణప్రసాద్,బత్తిన హరేరాంలు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో బందోబస్తును నిర్వహించాలి

**విజయవాడ క్రైం,మే 10,ప్రభాతవార్త**
ఆరు రోజుల పాటు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో దేవాదాయ శాఖ అధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్రమం జరుగనున్న దృష్ట్యా అన్ని శాఖల సమన్వయంతో బందోబస్తును నిర్వహించాలని సిపి క్రాంతి రాణాటాటా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఈ నెల 12 నుండి 15 వరకు దేవాదాయ శాఖ అధ్వర్యంలో నిర్వహించే చండీ,రుద్ర, రాజశ్యామల సుదర్శనా సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞంను పురస్కరించుకొని స్టేడియంలో జరుగుతున్న భధ్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులకు,ప్రజలకు లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 రోజుల పాటు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ యజ్ఞం జరుగనుందన్నారు.బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం వహించకుండా,లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పటిష్టంగా బందోబస్తును నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో డిసిపి విశాల్‌గున్ని,సెంట్రల్ ఏసిపి పి.భాస్కరరావు,ట్రాఫిక్ ఎసిపి వెంకట నారాయణ,మాచవరం సిఐ గుణరాం,దేవస్థాన అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## సిఎం జగన్ సమక్షంలో వైకాపాలో మాజీ ఎమ్మెల్యే 'యర్రం'

**సత్తెనపల్లి, మే 10 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వెంకటేశ్వరరెడ్డితో పాటు ఆయన కుమారుడు నితిన్‌రెడ్డి, బిజెపి కన్వీనర్ పక్కాల సూరిబాబు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కాగా యర్రం వెంకటేశ్వరరెడ్డి సత్తెనపల్లి నుండి 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా యర్రం వెంకటేశ్వరరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, టీటీడీ ఛైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ గాదె సుజాత పాల్గొన్నారు.



సిఎం జగన్ సమక్షంలో వైకాపాలో చేరిన మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి

## జంట హత్యల కేసును చేధించిన పోలీసులు

**నరసరావుపేట టౌన్, మే 10 ప్రభాతవార్త :**
నరసరావుపేటలో రెండు మర్డర్ల కేసును పోలీసులు చేధించారు. పల్నాడు జిల్లాలో ఇటీవల జరిగిన రెండు హత్యలు సంచలనంగా మారాయి. ఈ రెండు హత్యలు సైకో పనిగా పోలీసులు గుర్తించారు. సైకో అంకమ్మరావుది నరసరావుపేటగా పోలీసులు ధృవీకరించారు. ఇటీవల పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద నిద్రిస్తున్న వృద్ధురాలిని బండరాయితో కొట్టి అంకమ్మరావు హత్య చేశాడు. అదే విధంగా గత ఏడాది జూన్‌లో మరో మహిళను కూడా ఇదే తరహాలో సైకో హత్య గావించారు. సిసి కెమేరా విజువల్స్‌లో సైకో హత్యల వ్యవహారం వెలుగు చూసింది. ప్రస్తుతం నరసరావుపేట పోలీసుల అదుపులో సైకో అంకమ్మరావు ఉన్నారు. నిందితుడు పలు కేసుల్లో ఉన్నట్లు ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు.

## ఫార్మశీలో పీహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే10, ప్రభాతవార్త: వర్సిటీలోని ఫార్మశీ కళాశాలలో " ఫైటో కెమికల్ స్క్రీనింగ్ అండ్ బయోలాజికల్ ఎవాల్యుయేషన్ ఆఫ్ డిఫరెంట్ ఎక్స్‌ట్రాక్స్ ఆఫ్ ఆండ్రోగ్రాఫిస్ ఎకియిడ్స్, కొమ్మికార్పస్ బైనైసిస్ అండ్ టాలినమ్ పోర్ట్‌ఫోలియం " అనే అంశంపై పరిశోధన చేసినందుకు నూతక్కి అనూషకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ డా॥పి.కిరణ్మయి తెలిపారు. అనూషకు పరిశోధనలో పర్యవేక్షకునిగా డా॥పి.రవి వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణి, అధ్యాపకులు, పరిశోధకులు అనూషకు అభినందనలు తెలియజేశారు.

## సర్వీస్ రోడ్లలో డ్రైన్ల నిర్మాణం చేయాలి

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మే 10,ప్రభాతవార్త**
హైవే సర్వీస్ రోడ్డులో బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్ నిర్మాణం నుండి చెత్తా చెదారంతో మూసుకుపోయిన సర్వీస్ రోడ్డును పరిశీలించి,కోర్టు నిబంధనల ప్రకారం డ్రైన్‌లను నిర్మాణం చేయాలని, ప్రాజెక్ట్ డైరెక్టర్ హైవేస్ అథారిటీ వారితో సంప్రదించి ఎన్‌హెచ్‌ఏఐ ద్వారా కొత్త డ్రెయిన్ నిర్మాణంతో పాటు సర్వీస్ రోడ్డు కూడ వేసేటట్లు చూడాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు.అనంతరం బందరు రోడ్డు లోని రాఘవయ్య పార్కు వద్ద నిర్మాణం చేపడుతున్న నిర్మల్ హ్యాపీ భవన్‌ను నెలాఖరుకు సిఎం ప్రారంభించనున్న దృష్ట్యా సివిల్ వర్క్స్‌ను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అందులో గ్రీనరీ మొక్కలను,మొక్కల కుండీలను ఏర్పాటు చేసి పచ్చదనం పెంపుపై ఏడిహెచ్ మరింత దృష్టి సారించాలన్నారు. సిఎం రూట్‌ను పరిశీలించి ఎటువంటి అవరోధాలు ఏర్పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వరాజ్య మైదానంలో ఎంతో అద్భుతంగా నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్‌పాత్,ల్యాండ్ స్కెప్,కాంపౌండ్‌వాల్ నిర్మాణాన్ని పరిశీలించి,అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా నిర్మాణం చేయాలని ఆదేశించారు. సమయం లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,డిప్యూటీ సిటీ ప్లానర్ ప్లానింగ్ జుబిన్ శిరన్‌రాయ్,ఎఇ వి.చంద్రశేఖర్,డిఇఇ కరీముల్లా,ఎస్‌ఇ నర్సింహమూర్తి,ఏడిహెచ్ శ్రీనివాస్,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





సిబ్బందికి సూచనలిస్తున్న దృశ్యం

## బెజవాడలో బిటెక్ విధ్యార్ధి దారుణ హత్య

### కాలిపోయిన స్థితిలో మృతదేహం - పెదపులిపాక ఇరుకు డొంకలో కనుగొన్న వైనం

**విజయవాడ క్రైం,మే 10,ప్రభాతవార్త**
బెజవాడలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్న జీవన్ అనే విధ్యార్థి మృతదేహం పెదపులిపాక ఇరుకు డొంక రోడ్డులో పూర్తిగా కాలిపోయిన స్థితిలో కనిపించడం స్థానికంగా సంచలనం కల్గించింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి విచ్చేసారు. క్లూస్ టీం కూడ సంఘటనా స్థలానికి విచ్చేసింది. జీవన్ విజయవాడలోని సున్నపుబట్టీల వద్ద నివసిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.జీవన్‌కు ప్రేమ వ్యవహారమేదైనా ఉందా అనే దిశలో కూడ పోలీసులు కూపీ లాగుతున్నట్లు సమాచారం.సంఘటనా స్థలానికి చేరిన జీవన్ బంధువుల రోదనలతో ఆ ప్రదేశం శోక సముద్రమైంది. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.





## 'ఇంటి అద్దె అలవెన్స్ పెంపు హర్షణీయం'

**గుంటూరు విద్య, మే10, ప్రభాతవార్త :**
రాష్ట్రప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాల హెడ్ క్వార్టర్ స్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల ఇంటి అద్దె అలవెన్స్‌లను 12శాతం నుంచి 16శాతానికి పెంచి ఉదో ్యగుల పక్షంగా రాష్ట్రప్రభుత్వం నిలవడం ఎంతైనా హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలిపారు.నూతన జిల్లా కేంద్రాలైన పార్వతీపురం,అమలాపురం,పాడేరు,భీమవరం, బాపట్ల,నరసరావుపేట,పుట్టపర్తి,రాయచోటి జిల్లా హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ నిర్ణయం ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

## అవయవదానంతో ముగ్గురికి పునర్జన్మ ప్రసాదించిన సెంట్రింగ్ కార్మికుడు



**తాడేపల్లి, మే10, ప్రభాతవార్త :** అవయవదానంతో ముగ్గురికి పునర్జన్మ ప్రసాదించాడు ఓ సెంట్రింగ్ కార్మికుడు. వివరాల్లోకి వెళితే ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అర్బన్ సింగ్‌నగర్‌కు చెందిన వల్లపు శ్రీరాములు(23) సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపధ్యంలో ఇటీవల ఓ భవనంపై పనిచేస్తూ ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో స్థానికులు క్షతగాత్రుడ్ని హుటాహుటిన అంబులెన్స్‌లో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. శ్రీరాములును పరీక్షించిన వైద్యులు ఇటీవల శస్త్ర చికిత్స నిర్వహించారు. అయినా శ్రీరాములు ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించలేదు. వైద్య పరీక్షల అనంతరం శ్రీరాములు ను బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. శ్రీరాములు భార్య వసంత, తల్లిదండ్రులు, ఏడుకొండలు సుశీల అంగీకారం మేరకు జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ కె.రాంబాబు, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అవయవదానం జరిగింది. దీంతో కాలేయం, ఒక కిడ్నీ మణిపాల్ ఆస్పత్రిలో అవసరమైన వారికి ట్రాన్స్ ప్లాంటేషన్ నిర్వహించగా మరొక కిడ్నీని ట్రాన్స్ ప్లాంటేషన్ నిమిత్తం గుంటూరు వేదాంత ఆస్పత్రికి తరలించారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన దాత కుటుంబానికి మణిపాల్ ఆస్పత్రి యాజమాన్యం, వైద్యబృందం కృతజ్ఞతలు తెలిపింది.

## జగన్ సంక్షేమ పథకాలతో ప్రజల్లో సంతోషం



**తెనాలి, మే 10, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఒక దృఢ సంకల్పంతో అమలు చేస్తున్న సంక్షేమ ఫలాల పట్ల జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదరావూరు గ్రామంలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ కాకి రమాదేవి, మనోజ్, ఎంపిటిసి రావూరి సుజాత, వైఎస్ఆర్‌సిపి నాయకులు వెంట రాగా అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమైన కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబంలో జగనన్న సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది, పలువురు అధికారులు, మండల స్థాయి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఉత్తర్వులు అందజేత



**తెనాలి,మే 10, ప్రభాత వార్త :** పురపాలక సంఘ పరిధిలోని వార్డు సచివాయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సెకండ్‌ఫేజ్ ప్రొబేషన్ ఫిరిడ్ పూర్తి చేసుకుని రెగ్యూలరైజ్ చేయబడిన వారికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఉత్తర్వులను అందజేశారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విధి నిర్వహణలోబాధ్యతా యుతంగా సేవలందిస్తూ ప్రొబిషన్ ఫిరియడ్ పూర్తి చేసుకుని రెగ్యూలైజ్ ఉత్తర్వులు అందుకోవడం శుభపరిణామమని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వార్డు అడ్మినిస్ ఇద్దరు, ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు 4గురు, శానిటేషన్ ఎన్విరాల్‌మెంట్ విభాగంలో 6, ప్లానింగ్ సెక్షన్‌లో 18మంది మొత్తం 30మంది రెగ్యూలైజ్ ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు, మేనేజర్ అప్పలరాజు, అక్కిదాసు కిరణ్‌కుమార్, కఠారి హరీష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయండి




**తెనాలి,మే 10, ప్రభాత వార్త :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ పరిధిలోని ప్రాంతాల్లో మంచినీరు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త సురేష్‌కుమార్ నియోజకవర్గ నాయకులకు పిలుపునిచ్చారు. తాడికొండ అడ్డరోడ్డు వద్ద తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. జడ్‌పిటిసి గుడిమెట్ల జ్యోతి, సర్పంచ్‌లు తోకల సరోజని, మాదాసు రత్నకుమారి, రాష్ట్ర కార్యదర్శి బుర్రా వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు తాళ్ళ శివనాగరాజుయాదవ్, తోకల నరసింహారావు, మాజీ ఎంపిపి పున్నారావు, వెంకటరెడ్డి, హనుమంతరావు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు మధుబాబుకు ఎమ్మెల్యే అభినందన



**తెనాలి,మే 10, ప్రభాత వార్త :** అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్స్ ఇటీవల బల్గేరియాలో నిర్వహించిన క్రమంలో భారతదేశం జట్టు నుండి గోల్ కీపర్‌గా తెనాలి ప్రాంతం నుండి వెళ్ళిన మధుబాబు ఆ పోటీల్లో తనదైన ప్రతిభను కనబరచి భారత్ టీమ్‌ను సెమీ ఫైనల్స్ వరకు తీసుకువెళ్ళడం పట్ల బుధవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తమ కార్యాలయంలో మధుబాబును ప్రత్యేకంగా అభినందించారు. బల్గేరియా దేశంలో మెయిన్స్ ఇంటర్నేషల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి ఇండియా టీమ్‌ను ముందుకు తీసుకువెళ్ళిన మధుబాబును శివకుమార్ దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. స్థానిక ఎఎస్ఎన్ ఇండోర్ స్టేడియంలో కోచ్ నాగరాజు వద్ద హ్యాండ్‌బాల్‌లో శిక్షణ పొందిన మధుబాబు భారత్‌టీమ్‌తో అంతర్జాతీయ క్రీడలో పాల్గొనడం తెనాలి ప్రాంతానికే గర్వకారణమన్నారు.

## ఉపాధ్యాయుని ఇంట్లో భారీ చోరీ



**తెనాలి,మే 10, ప్రభాత వార్త :** స్థానిక బాలాజీరావుపేట మహేంద్ర కాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయుడు కొలసాని వెంకట భూపతి నాయుడు ఇంటికి తాళం వేసి తన కుమారుడి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 2న కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్ళారు. ఇది గమనించిన దుండగులు ఇంటి వెనుక బాగంలోని తలుపు పగలకొట్టి ఇంట్లో ప్రవేశించి చోరికి పాల్పడ్డారు. కాగా ఈ విషయం మూడు రోజుల క్రితం ఆ ఇంటి పనిమనిషి తలుపులు పగల కొట్టి ఉండటం చూసి ఫోన్ ద్వారా సమచారాన్ని ఇంటి యజమాని భూపతినాయుడుకు తెలియజేసింది. ఈ క్రమంలో భూపతినాయుడు కుటుంబ సభ్యులు హుటాహుటిన తెనాలి చేరుకున్నారు. ఈ లోపుగానే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు క్లూస్‌టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుంది. పై అంతస్తులో భూపతినాయుడు, క్రింది భాగంలో ఆయన తల్లి నివాసం ఉంటున్న క్రమంలో చోరికి పాల్పడిన వారు క్రింది బాగంలోనే వెనుకవైపు తలుపు పగలకొట్టి వెండి వస్తువులు, రూ.10వేలు నగదు, తీసుకువెళ్ళారు. అదే విధంగా పై భాగంలోభూపతినాయుడు బీరువాను పగలకొట్టిచోరికి పాల్పడ్డారు. అయితే 350గ్రాములు బంగారం చోరికి గురైనట్లుగా తొలుత భావించినా ఆ తరువాత బీరువాను క్షుణ్ణంగా వెతకడంతో నగలు ఉన్న సంచి దొరికింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే బీరువాలోని వేరు అరలో ఉన్న 70గ్రాముల బంగారు నక్లీస్, 10గ్రాముల చెవి కమ్మలు, 30వేల నగదు చోరికి అయినట్లుగా నిర్ధారించారు. క్లూస్ టీమ్ ఆదారాలను సేకరించగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## 'జగనన్నకు చెబుదాం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**బాపట్ల.మే10,ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం కార్యక్రమాని న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్థానికజిల్లాకలెక్టర్ కార్యాలయంలో బుధవారం జగనన్న కుచెబుదాం కార్యక్రమంపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్నకుచెబుదాం పోర్టల్‌నుఈ నెల 9వ తేదిన ప్రారంబించారన్నారు. జిల్లాలో ప్రజలకు ఎటువంటి సమస ్యలు ఉన్నా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి 1902 కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌కు అర్జీలు జిల్లాస్థాయికి వస్తాయన్నారు. ఈ పోర్టల్‌లో వచ్చిన అర్జీలు పరిష్కరించడానికి డివిజన్ ,మండల స్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. అందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శారదా చలపతికి ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి,మే 9, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో బాగంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెమ్మసాని థియేటర్ వేదికగా ప్రతిరోజు ఎన్టీఆర్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించే క్రమంలో బుధవారం మేజర్ చంద్రకాంత్ చిత్రాన్ని ప్రదర్శించారు. నాడు విశేష ఆదరణ పొందిన చిత్రం కావడంతో ప్రేక్షకులు అశేష సంఖ్యలో హాజరయి చిత్రాన్ని వీక్షించారు. శత జయంతి సత్కారాల పండులో భాగంగా స్థానిక కళాకారిణి ప్రముఖ గాయని ఉప్పలూరి శారదా చలపతికి ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మెల రజనీ, చక్రాల శివనాగలక్ష్మీ, మహాలక్ష్మీ, పంచుమర్తి భాస్కరరావు, బిట్రా యుగంధర్, శేషాచలపతి, ఎం.రమణయ్య, వెంకటకృష్ణారావు, కౌతవరపు లీలాకృష్ణలు సత్కార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, సూర్యదేవర లీలావతి, నల్లూరి శ్రీనివాస్, ధర్మరావు, ఎన్‌సిసి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం భక్తిరస ప్రధాన చిత్రమైన సంపూర్ణ రామాయణం చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## దక్షిణామూఖ ఆంజనేయస్వామికి అర్చన



**తెనాలి, మే 10, ప్రభాత వార్త :** స్థానిక మారీసుపేటలోని శ్రీబాల త్రిపుర సుందరి సమేత చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో దక్షిణాముఖంగా కొలువై పూజలందుకుంటున్న ఆంజనేయస్వామికి హనుమత్ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నింబఫల అర్చన ఘనంగా నిర్వహించారు. ఈనెల 14వ తేది వరకు విశేషమైనటువంటి అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఆలయ పాలక కమిటీ కార్యదర్శి పొన్నూరు నాగసూర్యశశిధర్ మాట్లాడుతూ, ఈనెల 14వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నిత్య పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

## శ్రీ ప్రపత్త్యాంజనేయస్వామి కళ్యాణమహోత్సవం



**బాపట్లరూరల్.మే10,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలో వేంచేసి యున్న శ్రీ భవన్నారాయణస్వామి వారి దేవాలయంలో ఈ నెల 13 వ తేది నుంచి 17వ తేది వరకు స్వామివారి 74వ హనుమజయంతి కళా ్యణమహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ బాలభక్త సమాజం అద్యక్షులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో 1880సంవత్సరంలో గట్టుపల్లి వెంకయ్య పంతులు చే శ్రీ క్షీరభావన్నారాయణస్వామి అభిముఖంగా ప్రతిష్టింపబడి చారిత్రక ప్రసిద్ది పొంది ప్రపంచ నలుమూలలా వ్యాపించి యున్న భక్తులపాలిట కొంగు బంగారమై వీరాజిల్లుతూ కోరిన కోర్కెలు తీరుస్తున్న కల్పతరువై వెలుగుతున్న బాపట్ల శ్రీ సువర్చలా సమేత ప్రపత్త్యాంజనేయస్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమం బాలభక్త సమాజం వారి అద్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ విశేష పర్వదినాలలో స్వామివారిని దర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి అశీస్సులు పొందాలని బాలభక్త సమాజం అధ్యక్షులు హనుమంతరావు ,అలయ అర్చకులు శ్రీనివాసుల విఖనసమూర్తిలు తెలియజేసారు.

## సిఎంపర్యటనలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు



**బాపట్లరూరల్.మే10,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 16వ తేదిన బాపట్ల జిల్లా నిజా ంపట్నంలో వైఎస్ఆర్ మత్స్యకార భరోసా నగదు పంపిణి కార్యక్రమంలో పాల్గొంటున్న సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్‌సమస్య లు తలెత్తకుండా ముందస్తు జా గ్రత్తలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. సిఎం వైఎస్ జగన్ పర్యటన నిమిత్తం తీసుకోవాల్సిన భద్రతా ఏరా ్పట్లమై బుధవారం పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన వైఎస్ఆర్ మత్స ్యకార భరోసా నగదు పంపిణి కార్యక్రమంలో భాగంగా నిజాంపట్నం కుసిఎం వైఎస్ జగన్ విచ్చేస్తున్న నేపద్యంలో హెలిప్యాడ్‌ప్రాంతాన్ని ,కాన్వాయ్ వెల్లే ప్రాంతాన్ని,సభాస్థలి ప్రాంగణాన్నిపరిశీలించారు. సభా ప్రాంగణంలోకి విఐపిలు,వివిఐపిలు,సామాన్య ప్రజలు వెల్లే మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తల్తెకుండా ట్రాఫిక్‌సమ్యలు లేకుండా చూడాలన్నారు. ముఖ్యమం త్రి ప్రసంగించే సభా వేధిక ఏరా ్పటు వద్ద తీసుకోవాల్సిన భ ద్రతా చర్యలు గురించి అధికారులతో సమీక్షించారు. వివిఐపి.విఐపి వాహనాల పార్కింగ్ స్థలం వద్ద భందోబస్తు,భద్రతలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిషనల్‌ఎస్పీ పి.మహేష్,రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ ,ఎఆర్‌డిఎస్పీ ప్రేమ్‌కుమార్,ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,రేపల్లె రూరల్ సిఐ శివకుమార్,రేపల్లె సిఐ విజయ్‌చంద్ర,వేమూరు సిఐ వెంకటేశ్వరరావు,ఆడ్మిన్ ఆర్ఐఎల్ మన్యదరావు,తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు,మే 10,ప్రభాతవార్త:** స్థానిక ఆర్టీసి డిపోలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య డిపో మేనేజర్‌ను ఆదేశించారు. స్థానిక ఆర్టీసి డిపో పల్లపు ప్రాంతంలో ఉండడంతో చిన్నపాటి వర్షం కురిసినా డిపో తటాకంలా మారుతుంది. దీంతో ప్రయాణీకులు రోడ్డుపైనే వేచి ఉండాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో డిపో పరిసర ప్రాంతాలలో మెరక వేసేందుకు ప్రభుత్వం రూ.29లక్షలు నిధులు మంజూరు చేసింది. దీంతో డిపో పరిసరాలలో నీరు నిల్వ లేకుండా ఉండేందుకు సిమెంట్‌తో కాంక్రీటు పనులను ప్రారంభించాల్సి ఉంది. సంబంధిత పనులను ఎమ్మెల్యే కిలారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తోట శ్రీనివాస్‌తోపాటు నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వాసు తదితరులున్నారు.

# అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు

- పనిచేయాని అధికారులతీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా
- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య
- ఎన్ఆర్ఇజిఎస్‌యా....భోగస్ కంపెనీయా...
- నూతలపాటి మనోహరప్రసాద్
- ఇరిగేషన్,డ్రైనేజి అధికారుల తీరుపై పలువురు ధ్వజం


**పొన్నూరు,మే 10,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మానసపుత్రిక అయిన సచివాలయాల నిర్మాణం విషయంలో పంచాయితీరాజ్ అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తుండడం వల్ల సకాలంలో పనులు చేసినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు విషయంలో చాలా జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీతారామపురం గ్రామంలో సచివాలయ నిర్మాణం పూర్తయి సంవత్సరం పైచిలుకు అవుతున్నా ఇంత వరకు సంబంధిత వ్యక్తులకు ఎందుకు బిల్లులు చెల్లించలేదని పంచాయితీరాజ్ డిఈ కేశవరావును ఎమ్మెల్యే నిలదీశారు. పంచాయితారాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తుండడం వల్లే సకాలంలో బిల్లులు ఇవ్వలేకపోతున్నట్లు చెప్పారు. పంచాయితీరాజ్ అధికారులు పనులు పూర్తయినప్పుడు ఎంబుక్ పనులు పూర్తి చేసి బిల్లులు వచ్చే విధంగా చూడాల్సి ఉన్నప్పటికీ అధికారులు కావాలనే దురుద్దేశపూర్వకంగా బిల్లులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు, పంచాయితీరాజ్ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నప్పటికీ పంచాయితీరాజ్ అధికారులు కుట్రలు చేస్తుండడం వల్లే ఈ జాప్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానని హెచ్చరించారు. పెదపాలెం సొసైటీ అధ్యక్షుడు నూతలపాటి మనోహర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఇజీఎస్ పనుల్లో చాలా అవినీతి జరుగుతుందని, ఎన్ఆర్ఈజీఎస్ ఒక డ్రామా కంపెనీగా తయారైందని చెప్పారు. పని ఒక చోట చేస్తే మరొకచోట బిల్లులు చేయడం, సంబంధం లేని వ్యక్తులకు నగదును వేయడం వంటి పనులు చేస్తున్నారన్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కిలారి చేసిన ఆరోపణలు కాగితంపైన వ్రాసి ఇవ్వాలని, ఆరోపణలు నిజమైతే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక అనేక గ్రామాల సర్పంచులు ఇరిగేషన్, డ్రేనేజి శాఖాధికారుల పనీతరును తప్పుపట్టారు. సంబంధిత శాఖలు ఎలాంటి పనులు చేయడం లేదని, వారిలో స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రధాన రహదారుల్లో చెత్తా చెదారం దర్శనమిస్తుందని, సంబంధిత పంచాయితీ కార్యదర్శులు నిద్రపోతున్నారా..? అని ప్రశ్నించారు. జీబిసిరోడ్డులోని వెల్లలూరు గ్రామంలో ప్రధాన రహదారిపై ఉల్లిపాయలు చెత్త చెదారం పడి ఉన్నప్పటికీ సంబంధిత కార్యదర్శి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. పంచాయితీ కార్యదర్శులు సక్రమంగా పనిచేయకపోవడం వల్లే ప్రభుత్వానికి చెడ్డపేరు



వస్తుందన్నారు. పనిచేయని అధికారులనెవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి కోసంకృషి చేస్తుంటే అధికారుల వ్యవహారతీరువల్ల ఇబ్బందులు ఎదురవుతున్నా యన్నారు. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాపై సర్పంచులు సమావేశంలో అధికారులకు ఫిర్యాదులు చేశారు. పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్‌లు అవసరమైన చోట ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. నాడు-నేడు పనులు తీరును ఎంఈఓ రుద్రపాటి శోభాచంద్‌ను అడిగి తెలుసుకొన్నారు. పనుల తీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయమార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైఎస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ పురపాలక సంఘం కార్యాలయంగా నామకరణం చేయాలి

**బాపట్ల.మే10,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి దివంగతనేత మాజి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరును నమోదు చేయాలని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి అద్వర్యంలో పట్టణ,మండలంలోని రెడ్డి నాయకులు కమీషనర్‌ను కోరారు. స్థానిక మున్సిపల్ సమావేశపు మందిరంలో బుధవారం పట్టణ,మండల పరిదిలోని రెడ్డి నాయకులు ముని ్సపల్ కమీషనర్ బానుప్రతాప్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర ్భంగా వైసిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ బాపట్ల పురపాలక సంఘం నూతన భవనాల నిర్మానాలకు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అద్వర్యంలో నిధులు మంజూరయ్యాయని అందుకు గానూ. కార్యాలయానికి వైఎస్ఆర్ పురపాలక సంఘంగా నామకరణం చేయాలన్నారు. అదే విదంగా ఉప్పరపాలెం రోడ్డుకు ఎదురుగా జిబిసి రోడ్డు వద్ద మచ్చావారిపాలెం, ఉప్పరపాలెం,మున్నంవారిపాలెం రోడ్ల కూడలి ప్రాంతమైన ప్రస్తుతం టి టైమ్ సెంటర్ వద్ద ప్రజల ఆరాద్య దేవుడు వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దానికి వైఎస్ఆర్ సర్కిల్‌గా నామకరణం చేయాలని కోరారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,బ్రిటీష్ వారి నుంచి భారత దేశ విముక్తికి ఉరి కెక్కిన నాయకుడు ఉయ్యూరు నరసింహారెడ్డి విగ్రహాన్ని దరివాద కోత్తపాలెం,కంకటపాలెం రోడ్డు కూడలలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బాను ప్రతాప్ మాట్లాడుతూ బాపట్ల ముని ్సపాలిటి స్థానిక సంస్థ దీనిలో విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఉండదన్నారు. స్థానికంగా ఈ ప్రాంత అభివృద్దికి కృషి చేసి ఉన్నత పధవులు అదిరోహించిన వ్యక్తుల విగ్రహాలు ఏర్పాటు చేయడం మాత్రమేజరుగుతుందన్నారు. అదే విదంగా పలురోడ్లకు స్థానికనాయకులు పేరు పెట్టడానికి అనుమతి ఉంటుందనా ్నరు. బాపట్ల పట్టణంలో ప్రస్తుతంజరుగుతున్న రోడ్ల విస్తరణలో బాగంగా అంబేద్కర్ సెంటర్‌లోని మహాత్మాగాంధీ,పోస్టాఫీస్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్,పాత బస్టాండ్ వద్ద ఉన్న కోనా ప్రభాకరరావు,పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను తొలగించాలని ఆయా విగ్రహ ఏర్పాటు కమిటీలకు సూచించామన్నారు. పట్టణంలో పలుసేవా కార్యక్రమాలు,అనేక ఉన్నత పదవులుఅధిరోహిచిన కో నా ప్రభాకరరావు పేరున చీల్‌రోడ్డులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఐలాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి దానికి కోనా ప్రభకారరావు సర్కిల్‌గా నామకరణం చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పాత బస్టాండ్‌సెంటర్‌ను ఎన్టీఆర్‌సర్కిల్‌గా నామకరణం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణంలో మరో ఐలాండ్‌సెంటర్‌ను కంకటపాలెం రోడ్డు వద్ద జిబిజి రోడ్డులో ఏర్పాటు చేయడంజరుగుతుందని ఆయన తెలిపారు. బాపట్ల మార్కెట్‌యార్డు నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు డివైడర్ ఉంటుందన్నారు. అదే విధంగా పాత బస్టాండ్ నుంచి జిబిసి రోడ్డులో గల నంబూరు అపార్ట్‌మెంట్స్ వరకు డివైడర్ ఉండదన్నారు. బాపట్ట పట్టణంలో అంజుమన్ మసీదు వెనుక ప్రాంత నుంచి భీమావారిపాలెంలోని వంగవీటి రంగా విగ్రహం వరకు రోడ్డును ను విస్తరణ చేసి అ మార్గానికి వంగవీటి మోహానరంగా వీదిగా నామకరణం



చేయడంజరుగుతుందన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి ఫైర్‌స్టేషన్‌వరకు నూతనంగా నిర్మించిన రోడ్డుకు ప్రముఖస్వాత ంత్ర సమరయోదుడు,తహశీల్దార్ కార్యాలయం ఉద్యోగి అయిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరుననామకరణం చేసామన్నారు. పట్టణంలో సర్కిల్ ల ఏర్పాటు,విగ్రహాల తొలగింపు,ఏర్పాటు పై ఈనెల 23వ తేదిన అన్ని రాజకీయ పక్షాలతో అఖిల సమావేశాన్ని ఏర్పాటు చేసి అ సమావేశంలో అందరి నిర్ణయాల,అమోదం మేరకు పలునిర్ణయాలు తీసుకోవడంజరుగుతుందని ఆయనవివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ రెడ్డి నాయకులు జేజర్ల నారాయణరెడ్డి,బోడ్డు సుబ్బారెడ్డి,జాలిరామిరెడ్డి,బోగిరెడ్డి రమేష్‌రెడ్డి,అంకిరెడ్డి,సాయిరెడ్డి,మచ్చా శ్రీనివాసరెడ్డి,నాయకులు సలగల రాజా,కాగితసుదీర్‌బాబు,చింతల రాజశేఖర్,సత్యనారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాలు

**సత్తెనపల్లి, మే 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఫణిదం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్స వాలు బుధవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు



మంత్రి అంబటి రాంబాబుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, బొడ్డు నాగేశ్వరరావు, పసుమర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్థాంతరంగా విద్యుత్‌కోతలు

## -ప్రజానీకం ఇక్కట్లు

**పెదకూరపాడు, మే 10 ప్రభాతవార్త :** వాన లేదు వరద లేదు అర్థాంతరంగా ఈ కరెంటు కోతలేందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం రాత్రి 11 గంటల నుంచి 12 వరకు ఎల్.ఆర్.తీసుకొని గంట సేపు కరెంట్ అంతరాయం కలిగిందని ప్రజలు వాపోయారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు రాత్రి వేళలో కరెంట్ అంతరాయానికి ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. మరో వైపు దోమలు, ఈగలవలె కమ్ముకొని రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయని పట్టణవాసులు పేర్కొన్నారు. అర్థాంతర కరెంటు కోతలు అరికట్టాలని ప్రజలు కోరారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి



వరకు 20 సార్లు ప్రతి ఐదు పది నిమిషాలకు ఒకసారి కరెంటు కోత విధించారని ప్రజలు తెలిపారు. పెదకూరపాడు పట్టణంలో 4200 సర్వీస్ ఉండగా, 24 ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా కరెంట్ సప్లయ్ అందిస్తున్నారని అందులో 18 త్రీఫేస్ ట్రాన్స్‌ఫారాలు, ఆరు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా టోటల్ ఎల్‌సీ తీసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు వాపోయారు. అబ్బూరు, తాడికొండ-2 ఫీడర్ల ద్వారా పెదకూరపాడు కి పవర్ సప్లయ్ ఉందని రెండు ఫీడర్లు ఉన్నప్పటికీ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అధిక శాతం ప్రైవేట్ కార్యక్రమాలకు ఎస్‌ఎల్‌ఆర్ తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్లు ఆపి పనులు చేసే దౌర్భాగ్యం పెదకూరపాడులో నెలకొందని తెలిపారు. ఒక స్తంభం ఎక్కాలంటే లైన్‌మెన్ అసిస్టెంట్ లైన్‌మెన్ ఎక్కవలసి ఉండగా ప్రైవేట్ వ్యక్తులే ఇష్టారాజ్యంగా లైన్ పనులు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముగ్గురు షిఫ్ట్ రైటర్లు ఇద్దరు జేఎల్‌ఎంలు స్థానికులు కావడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు పెదకూరపాడు పట్టణంలో వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం రాత్రి 11 నుంచి 12 గంటల సమయంలో ఎల్‌ఆర్ తీసుకొని సప్లయ్ ఆపివేశారని, అసలు ఎల్‌ఆర్ అంటే ఏమిటి అని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ సమయంలో తీసుకోవాల్సిన యల్లార్ అర్ధరాత్రి సమయంలో ఎలాంటి వాన వరద, ఈదురు గాలులు లేకుండా ఎల్‌ఆర్ తీసుకునే అవసరమేమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎలక్ట్రికల్ సిబ్బందిపై నిఘా ఏర్పాటు చేయాలని తగు చర్యలు తీసుకోవాలని పెదకూరపాడు ప్రజలు కోరుతున్నారు.

# క్రోసూరు ఎస్ఐపై సస్పెన్షన్ వేటు



**క్రోసూరు, మే 10 ప్రభాతవార్త :** క్రోసూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ. మణికృష్ణ సస్పెండ్ అయ్యారు. ఎస్.ఐ. మణికృష్ణను సస్పెండ్ చేస్తూ ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను ఎస్.ఐ.ను సస్పెండ్ చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

# ఇంఛార్జి ఎమ్ఈఓ నిరంకుశ వైఖరి వలన మండల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

**దాచేపల్లి, మే 10,ప్రభాతవార్త:** దాచేపల్లి మండల ఇంఛార్జి మండల విద్యాశాఖాధికారి ఒంటెద్దుపోకడలు మరియు నిరంకుశ వైఖరి వలన మండల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని యూ.టి.ఎఫ్ నేతలు బుధవారం విలేకరులతో అన్నారు.ఈ సందర్భంగా యూ.టి.ఎఫ్ నేతలు మాట్లాడుతూ మండల విద్యాశాఖ కార్యాలయం నందు పెండింగ్స్ బిల్స్ సంవత్సరాలు తరబడి మూలుగుతున్నాయని బిల్స్ చేయకుండా ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు.మండలంలో నాడు-నేడు పాఠశాలల ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటికి పరిష్కారం చూపకుండా నాడు-నేడు పనులు ఆలస్యం అవడానికి కారణం అవుతున్నారని,ఉపాధ్యాయులకి అందుబాటులో



ఉండకుండా నెలకి ఒకసారి,రెండు నెలలకి ఒకసారి రావడం ఈ విషయాన్ని ఎవరైనా ప్రశ్నిస్తారని ఏదో ఒక పాఠశాల విజిట్ చేసి ఏదో సాకుతో చిన్న చిన్న కారణాలకు షోకాజ్ నోటీసులు మెమోలు ఇచ్చి ఉపాధ్యాయులను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు.మహిళా ఉపాధ్యాయులు ఏదయినా అవసరం ఉండి ఫోన్ చేస్తే సరైన సమాధానం ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని,ఉపాధ్యాయులుని మానసికంగా వేధించడం మానుకోవాలని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.సుదర్శన్,టి.ఆనంద్‌కుమార్‌లు కోరారు.ఈ విషయాన్ని యూటిఎఫ్ పల్నాడు జిల్లా భాధ్యులకు మరియు అధికారులకు తెలియజేసామని అన్నారు.

# వైకాపాలో పలువురు చేరిక

**కారంపూడి, మే 10 ప్రభాతవార్త:** మండలంలోని చినకొదమగుండ్లకు చెందిన జక్కుల వీరయ్య, జక్కుల పెద నరసింహారావు, చిన నరసింహారావు, కోటయ్య, చిన వీరయ్య తదితర ఐదు కుటుంబాల టీడీపీ నేతలు బుధవారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వారికి వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేస్తాం

## జేసీ శ్యాం ప్రసాద్

**మాచర్ల, మే 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేస్తామని జేసీ శ్యాం ప్రసాద్ అన్నారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1750 ఎకరాల అసైన్మెంట్ భూములను గుర్తించామన్నారు. ప్రభుత్వ భూమి సాగులో ఉంటే అర్హులను



గుర్తించి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. మాచర్ల మండల పరిధిలో 404 ఎకరాల అసైన్మెంట్ భూములను గుర్తించామని, 239 మంది రైతులకు పట్టాలు అందిస్తామని చెప్పారు. మండల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదన్నారు. బైపాస్ పనులకు సంబంధించి రైతులకు రూ. 19 కోట్లు రావాల్సి ఉండగా, వాటిని త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. లింగాపురం సమీపంలో మురుగునీరు శద్ధి ప్లాంట్ ఏర్పాటుకు 5 ఎకరాలు కేటాయించామన్నారు. ఆయన వెంట ఆర్డీవో అద్దెయ్య, తహసీల్దార్ రమేష్, నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, సర్వేయర్ గుర్రపుసాల వెంకటేశ్వర్లు ఉన్నారు.

# వైసీపీ, బీజేపీలు రాష్ట్రానికి దరిద్రం

## డాక్టర్ రామచంద్రారెడ్డి

**మాచర్ల, మే 10 ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు రాష్ట్రానికి పట్టిన దరిద్రం అని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ, వైసీపీలను సాగనంపితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే ఇళ్లు కూడా తాకట్టు పెట్టి సంక్షేమం అమలు చేస్తారన్నారు. ఓటర్లు మేలుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఆయన వెంట నాగరాజు, బాబు, వెంకటేశ్వర్లు, ఆదాం, నాయక్ తదితరులు ఉన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# నారాలోకేష్ పాదయాత్రతో అధికారపార్టీ బెంబేలు: 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,మే10,ప్రభాతవార్త:** నారా లోకేష్ పాదయాత్రతో అధికారపార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా నందికొట్కూరులో జరుగుచున్న యువగళం పాదయాత్రలో టిడిపి యువనాయకుడు నారా లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు నడవాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, యువనాయకుడు నారా లోకేష్ నేతృత్వంలో మాత్రమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. నారా లోకేష్ నేడుయువతకు మార్గదర్శకుడిగా ముందుకు సాగుతూ,రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న జగన్మోహన్‌రెడ్డి పరిపాలన, దుర్మార్గపు పరిణామాలను అంతం



చేయాలని యువగళం పాదయాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. పాదయాత్ర ముందుకు సాగేకొద్ది అధికారపార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, నవ్యా ంధ్రప్రదేశ్ ఐటి మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగ అవకాశాలు ఇలా అనేక విధాలుగా ఐటి మంత్రిగా దేశంలోనే గొప్ప మన్ననలు పొందిన యువ నాయకుడు నారా లోకేష్ అని తెలిపారు. అనంతరం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని పరిణామాలను నారా లోకేష్‌కు ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూబాటి శ్రీహరి, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, ఆలోకం బ్రహ్మయ్య,కందుల వెంకటరమణ,పిల్లికోటి పాల్గొన్నారు.

# టెన్త్‌లో టౌన్ ఫస్ట్ సాధించిన అమ్మాజికి ఎమ్మెల్సీ అభినందన

**చిలకలూరిపేట,మే10,ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నియోజకవర్గస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మోడరన్ విద్యార్థిని షణ్ముఖి అమ్మాజిని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అభినందించారు. మోడరన్ స్కూల్ డైరక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు జి రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు సాధిక్ విద్యార్థిని షణ్ముఖి అమ్మాజీ లు బుధవారం శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌ను



మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా రాజశేఖర్ అమ్మాజికి స్వీట్ తినిపించి ఆశీస్సులు అందచేసి విద్యార్థినితోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు ఎం పావని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హమీద్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం

**నాదెండ్ల,మే10,ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు గ్రామానికి చెందిన షేక్ హమీద్ ఇటీవల కరెంట్‌షాక్ తగిలి మరణించారు. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా బుధవారం గ్రామంలోని హమీద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్థిక సహాయం అందించారు. హమీద్ కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో మాజీ



ఎంపిపి కుంజుల వీరారెడ్డి, సాతులూరి కోటయ్య, స్వామి, చిట్టిబాబు, షేక్ కరిముల్లా, గొంటు శ్రీనివాసరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, అనిల్, జిలాని, కరీం, సుభాని, ఆశిక్, లాలూ తదితరులు ఉన్నారు.

# షణ్ముఖి అమ్మాజికి చైర్మన్ షేక్ రఫాని అభినందన

**చిలకలూరిపేటటౌన్,మే10,ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన టెన్త్ పరీక్షా ఫలితాలలో అత్యదిక మార్కులతో టౌన్‌ఫస్ట్ సాధించిన మోడరన్ విద్యార్థిని షణ్ముఖి అమ్మాజిని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అభినందించారు. బుధవారం మోడరన్ స్కూల్ డైరక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు జి



రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు సాధిక్, విద్యార్థిని షణ్ముఖి అమ్మాజీ లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. అమ్మాజిని చైర్మన్ షేక్ రఫాని ఆశీర్వదించి అభినందనాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విష్ణుమాష్టర్, మున్సిపల్ ఎఈ సిహెచ్ శ్రీనివాస్,వట్టెం శ్రీను, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు ఎం పావని, సుధాకర్‌లో పాల్గొన్నారు.

# ఏపి వెండి, డైమండ్ వర్తక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కపలవాయి విజయ్‌కుమార్



**నరసరావుపేట, మే 10 ప్రభాతవార్త :** ఏపి వెండి, డైమండ్ వర్తక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కపలవాయి విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదవ సారి వరుసగా ఆయన ఈ పదవిని చేపట్టారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర అధ్యక్షునిగా మూడు పర్యాయాలు సేవలందించారు. 50 సంవత్సరాలుగా బంగారు, వెండి వ్యాపార రంగంలో ఆయన కొనసాగుతున్నారు. నరసరావుపేట పట్టణ వెండి, బంగారు వర్తక సంఘానికి దీర్ఘకాలంగా ఆయన సేవలందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వర్తక సంఘం అధ్యక్షునిగా సైతం ఆయన సేవలను కొనసాగించారు. వర్తక సంఘంలో ఏ సమస్య వచ్చినా ఆయన ముందుండి ఆ సమస్యలను పరిష్కరించేవారు. అదే విధంగా కరోనా సమయంలోనూ నరసరావుపేట ప్రాంత ప్రజలకు ఆయన ఎనలేని సేవలను అందించారు. గర్భిణీ స్త్రీలకు నెల నెల మందులు పంపిణీ చేస్తున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలలో ఇబ్బంది ఉన్న వారికి నిత్యావసర సరుకులు, కూరగాయలు ఎల్లప్పుడూ అందజేస్తూనే ఉన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కపలవాయి విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్య, వైద్య, వ్యాపార రంగాలలో ఎన్నో సంవత్సరాలుగా తమ కుటుంబం సేవలందిస్తుందని తెలియజేశారు. దీర్ఘకాలంగా బంగారు, వర్తకుల సంఘానికి తమ సేవలను అందిస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవలను కొనసాగిస్తామని కపలవాయి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఇంటి అద్దె అలవెన్స్ 16 శాతం పెంచడం పట్ల హర్షం

**నరసరావుపేట టౌన్, మే 10 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రాలలో పని చేసే కార్యాలయ ఉద్యోగులకు 16 శాతం ఇంటి అద్దె అలవెన్స్‌లను పెంచిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఏపి ఎన్‌జిఓ సంఘం నాయకులు బుధవారం కృతజ్ఞతలు తెలియజేశారు. నరసరావుపేట యూనిట్ అధ్యక్షులు మర్లపాటి రామకృష్ణ, కార్యదర్శి మాదాసు ఆనంద్‌నాథ్ మాట్లాడారు. ఇంటి అద్దె అలవెన్స్‌లతో పాటు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అందరు ఉద్యోగులతో పాటు పోలీస్ సిబ్బందికి కూడా సరెండర్ లీవ్‌లు, పిఆర్‌సి ఎరియర్స్ నెలాఖరులోగా మంజూరు చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, ఆనంద్‌నాథ్‌లు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాలను సందర్శించిన కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్

**నరసరావుపేట టౌన్, మే 10 ప్రభాతవార్త :** గుంటూరు గ్రూప్ ఎన్‌సిసి కమాండర్ కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్ బుధవారం ఎస్ఎస్ఎన్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో ఎన్‌సిసి రూమును, ప్రిన్సిపాల్ చాంబర్‌ను, ప్లే గ్రౌండ్‌ను, స్విమ్మింగ్ ఫూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 1950లో స్థాపించిన కళాశాల నేటికి ఉన్నత ప్రమాణాలతో ముందుకు సాగుతుందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఆర్మీ, న్యావీ, ఎయిర్‌ఫోర్స్, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లలో ఎన్‌సిసి క్యాడెట్లను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ బిఎస్ఆర్‌కె రాజు, ప్రిన్సిపాల్ మల్లయ్యలు కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.

# పర్యావరణ జీవన విధానంపై గ్రామస్తులకు అవగాహన

**నూజెండ్ల,మే10,ప్రభాతవార్త:** పర్యావరణ జీవన విధానం కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు వినుకొండ రేంజ్ అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో మండలం లోని పమిడిపాడు రిజర్వు



ఫారెస్టులోని రవ్వారం బీట్ పరిధిలో గల ముతరాసిపాలెం గ్రామంలో గ్రామస్తులకు పర్యావరణహిత జీవన విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని చెత్త పర్యావరణాన్ని పరిరక్షించడానికి రోజువారి జీవనంలో సాధ్యమయ్యే అన్ని మార్పులు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సయ్యద్ హుసేన్, అటవీ క్షేత్రాదికారి వినుకొండ, రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా పట్టణాధ్యక్షులుగా ఆయుబ్‌ఖాన్ నియామకం



**వినుకొండ,మే10,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులుగా పఠాన్ ఆయుబ్‌ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, నియోజకవర్గ, పట్టణ తెదేపా నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయుబ్‌ఖాన్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానానికి, జిల్లా అధ్యక్షులు జీ.వీకి కృతజ్ఞతలు చెప్పారు. పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతూ పట్టణంలో తెదేపా బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# 'పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలి'

**రాజుపాలెం,లో మే10,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌ను సీఎం చేయాలని నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు కోరారు. బుధవారం మండలంలోని మొక్కపాడు గ్రామంలో పవన్‌కళ్యాణ్‌ను సీఎం చేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. నానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీకి ప్రజలు తెలియటం లేదని మండిపడ్డారు.అకాల వర్షం కారణంగా రైతులు ఎంతో నష్టపోయారని వారిని అదుకోవటంలో ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, పోకల శ్రీను, దుగ్గి విజయ, శిరిగిరి పవన్ కుమార్, నాగేశ్వరరావు, తాడువాయి లక్ష్మీ, సత్యం, రఫీ, బుల్లబ్బాయి, గోపి, నారపుశెట్టి కోటేశ్వరరావు, పెమ్మా రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

**నరసరావుపేట టౌన్, మే 10 ప్రభాతవార్త :** స్థానిక స్టేషన్‌రోడ్డులోని కాసు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ వద్ద గుర్తు తెలియని సుమారు 52 సంవత్సరాల వయస్సు ఉన్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని మరో వ్యక్తి హత్య చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. వన్‌టౌన్ సి.ఐ. ఎ.అశోక్‌కుమార్, ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుని తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం అయ్యిందన్నారు. మృతుడు ఆరెంజ్ కలర్ చొక్కా, నల్ల రంగు ఫ్యాంట్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. విఆర్‌ఓ చల్లా చిరంజీవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలియజేశారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

# రైతులకు అవగాహన

**క్రోసూరు, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని ఆవులవారిపాలెం, ఎర్రబాలెం రైతు భరోసా కేంద్రాల నందు బుధవారం వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులందరూ విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని



కోరారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అలాగే కొనుగోలుకు సంబంధించి బిల్లులను తప్పనిసరిగా తీసుకొని వాటిని పంట కాలం వరకు జాగ్రత్తగా దాచి ఉంచాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పచ్చిరొట్ట, విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని తెలియజేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టామని తెలియజేశారు. ఈ పంట నమోదుకు సంబంధించి పంటను సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ పంట ద్వారా కలిగే ఉపయోగాలను తెలియజేశారు. కౌలుకు పంటను సాగు చేసే ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా కౌలు కార్డు కలిగి ఉండాలన్నారు. ఆ కార్డు ద్వారా పంట కొనుగోలు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా, పంట రుణాలు, కౌలు రైతు భరోసా వంటి పథకాలు కౌలుదారులకు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ సాగుకు సమాయత్తం

**సత్తెనపల్లి, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని పాకాలపాడు, రెంటపాళ్ళ గ్రామాలలో బుధవారం సత్తెనపల్లి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖరీఫ్ సీజన్ సాగుకు సమాయత్తం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



వేసవిలో లోతు దుక్కులు రైతులు చేసుకోవాలన్నారు. దీని వలన భూమిలోని చీడపీడలు నాశనం అవుతాయన్నారు. పచ్చిరొట్ట పైర్లను సాగు చేయాలన్నారు. దీని వలన భూసారం పెరుగుతుందన్నారు. పంటసాగు హక్కు పత్రానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్డుల వలన ప్రభుత్వం నుండి లభించే అన్ని పథకాలు అందుకునే అవకాశం ఉంటుందన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యానవనశాఖాధికారిణి జనని తెలిపారు.

# 'హజ్ యాత్రకు అన్ని సౌకర్యాలు కల్పించాలి'

**అమరావతి, మే 10 ప్రభాతవార్త :** దేశంలో మైనార్టీ ముస్లిం సోదరులు పవిత్రమైన యాత్రగా భావించే హజ్ యాత్రకి భక్తితో నిష్టతో వెళుతుంటారు. అలాంటి పవిత్రమైన మక్కా మదీనా యాత్ర కి వెళ్ళే ముస్లిం మైనార్టీ సోదరులకు అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అమరావతిలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 2 నుండి రాష్ట్ర



వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఆజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులకు హైదరాబాద్ నుండి, బెంగుళూరు నుండి మూడు లక్షల రూపాయలు అయితే గన్నవరం నుండి రూ.3 లక్షల 83 వేలు వసూలు చేయడం అనేది ఇది చాలా దుర్మార్గమన్నారు. ప్రభుత్వమే అన్ని విధాల ఖర్చులు భరించి మక్కా మదీనా పవిత్ర స్థలానికి వెళ్ళే యాత్రికులకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇది ఇలా ఉండగా ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న, ధాన్యం, వాణిజ్య పంటలతో పాటుగా ఇతర పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఐ ఏరియా కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, నాయకులు బైరాపట్నం రామకృష్ణ, చెన్నకేశవరావు, రాయప్ప పాల్గొన్నారు.

# వివాహవేడుకలకు హాజరైన 'కొమ్మాలపాటి'

**క్రోసూరు, మే 10 ప్రభాతవార్త :** బెల్లంకొండ మండలంలోని రామాంజనేయపురం గ్రామంలో మౌలా నాయక్ కుమార్తె వివాహం సందర్భంగా పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం వారి





నివాసానికి వెళ్ళి నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే కందిపాడు గ్రామంలో బండి పల్లెకొండ కుమారుడు వివాహం సందర్భంగా వారి నివాసానికి వెళ్ళి నూతన వరుడును ఆశీర్వదించారు.

# నందమూరి బాలకృష్ణ మూవీలో అర్జున్ రాంపాల్....



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహా నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మాస్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఎన్‌బికె 108లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించనున్నారు. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టును షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఇపుడు ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను తెరపైకి తీసుకొచ్చారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ లెజెండ్ చిత్రంలోని ఫ్లూటు జింక ముందు ఊదు..సింహా ం ముందు కాదు. అనే పాపులర్ డైలాగ్ చెప్పారు.. ఇందులో అర్జున్ రాంపాల్ అనిల్‌రావిపూడి మధ్య సంభాషణ కూడ ఉంది.. అర్జున్ రాంపాల్ ఈసినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు.. హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లోసినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యా రు. బాలకృష్ణ, అర్జున్ రాంపాల్ లను కలిసి తెరపై చూడటం ఆసక్తికరంగా ఉండబోతోంది.. ఉగాది సందర్భంగా బాలకృష్ణ నురెండు డిఫరెంట్ లుక్‌లో ప్రజెంట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎన్‌బికె 108కి థమన్ సంగీతం అందిస్తున్నారు. విజయదశమి కానుకగా థియేట్రికల్ విడుదల కానుంది.

## ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ'

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రంయూనివర్సిటీ.. ఈచిత్రంసెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 26న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్రాన్ని ప్రదర్శించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైరన్మన్ అల్లం నారాయణగారు, శ్రీనివాస్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీచైర్మన్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ . ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, తెలుగు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ



వారణాసి, తెలుగు ఫిలింజర్నలిస్టు అసోసియేషన జనరల్ సెక్రటరీ వైజె రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖ పత్రికా సంపాదకుడు శ్రీనివాస్ మాట్లాడుతూచరిత్రలో జరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నవి చాలా గుర్తుకువస్తాయని, విద్య, వైద్య రంగంలో ఉన్న సమస్యలను కళ్లకు కట్టినట్టు సినిమాగా తీశారన్నారు. మన వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయని, కానీ మనం వ్యతిరేకించలేకపోతున్నామని అన్నారు. నారాయణమూర్తిలాంటి వారు మాత్రమే ఇలాంటి సినిమాలు తీయగలరని అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధించాలని అన్నారు.. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, పేపర్ లీకేజ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు యావత్‌భారతదేశంలో చాలా దారుణంగా జరుగుతున్నాయని అన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోకూడజరిగాయని అన్నారు. మరి నిరుద్యోగులు ఏమైపోవాలన్నారు. విద్య, వైద్యం రెండు జాతీయం చేయాలని అనిచెప్పేది నా యూనివర్సిటీ సినిమా అన్నారు. లీకేజీల సమస్యలను జాతీయ సమస్యగా పరిగణించాలని రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తిచేస్తున్నామని అన్నారు. ఈనెల26న ఈచిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.

## తేజ దర్శకత్వంలో 'అహింస'



వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై చాలా క్యూరి యాసిటీని పెంచాయి.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో అభిరామ్‌లుక్ ఆకట్టుకుంది.. ఈచిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు..

## 'అంతం కాదిది ఆరంభం'

క్రసెంట్ సినిమాస్ ,కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా కొత్త దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్ ,సిరాజ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.తాజాగా ఈచిత్రం మోషన్‌పోస్టర్‌ను దర్శకుడు దశరథ్‌ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. తమిళనాడులోని పొల్లాచ్చిలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా ఈసినిమా తెరకెక్కిందన్నారు.. అమ్మాయిలను ట్రాప్ చేసి, వాళ్ల నగ్న వీడియోలను వాట్సాప్ గ్రూపుల్లో షేర్‌చేసిన వ్యక్తిని బాధిత అమ్మాయిలు ఎలా పట్టుకున్నారు అనేది ఈచిత్రం కథ అన్నారు. ఇపుడు సమాజంలో జరుగుతునన కరెంట్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని తీశారని అన్నారు. సిరాజ్‌తో చాలా కాలం మంచి పరిచయం ఉందని,టైటిల్ బాగుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. నిర్మాతసిరాజ్ మాట్లాడుతూ, సూపర్‌స్టార్‌కృష్ణగారి మీద అభిమానంతో మా సినిమాకు ఈ టైటిల్ పెట్టామన్నారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీశామన్నారు.. మహిళపై అత్యాచారాలకి పాల్పడే వారికి ఈ చిత్రం ఓ మెసేజ్ ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నవాస్తవ సంఘటనల ఆధారంగా హీరో కం దర్శకుడు ఇషాన్ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తామ న్నారు. సంగీత దర్శకుడు వినోద్‌యాజమాన్య, లిరిక్ రైటర్ రాంబాబు, గోసాల, హీరోయిన్లు శక్తి మహేంద్రా,




నిష్మా, షేర్‌స్టూడియో అధినేత దేవీప్రసాద్, గీతాసింగ్, ఖాదర్ గౌరీ, వైష్ణవి నాగమధు తదితరులు పాల్గొన్నారు.

## ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' విశేషాలు



నేషనల్ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్‌భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'.. 1930-40 నేపథ్యంలోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. .ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ బ్యానర్‌పై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సందీప్‌కిషన్, ప్రియాంక అరుళ్ మోహన్, నివేదితా సతీష్ తదితరులు నటిస్తునానరు.. భారీ తారాగణం అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్న ఈచిత్రం ఇప్పటికే స్టన్నింగ్ మేకింగ్ విజువల్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది.. తాజాగా మేకర్స్ అప్‌డేట్‌తో వచ్చారు. ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ టైంను ప్రకటించారు.. ఫస్ట్‌లుక్ జూన్‌లో, టీజర్‌ను జూలైలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా విడుదలచేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోచేతిలో పెద్దగన్ పట్టుకుని యుద్ధభూమిలో నడుస్తూ వెళ్లటం టెర్రిఫిక్‌గా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.



న్యూ ఫొటోషూట్
శ్రద్ధాకపూర్

## సుధీర్‌బాబు 'హరోం హర'

సుధీర్ బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి(శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిస్తున్నారు. కాగా సుధీర్‌బాబు పుట్టినరోజు జరుపుకోనున్నారు. అడ్వాన్స్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఫస్ట్ ట్రిగ్గర్ వీడియోను విడుదల చేశారు.. రేడియోలో వాతావరణం రిపోర్ట్‌తోవీడియో



ప్రారంభమవుతుంది.. కొంతమంది వ్యక్తులుతమ చేతుల్లో ఆయుధాలతో వస్తారు.. అతని ముఖరం కన్పించనప్పటికీ సుధీర్‌బాబు కుర్చీల కూర్చొని చేతిలోతుపాకీ పట్టుకుని కన్పిస్తారు. చివరగా అతని తుపాకీ నుంచి ఫస్ట్ ట్రిగ్గర్ విడుదల అవుతుంది. ఇందులోసుధీర్‌బాబు కుప్పం యాసలో అదరగొట్టారు.. మాండలికం, అతని వాయిస్ బేస్ పాత్రకు ఇంటెన్స్ తెస్తుంది.. సుధీర్‌బాబు సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఫస్ట్ ట్రిగ్గర్ యాక్షన్‌తో నిండిఉంది.. సినిమాపై ఆసక్తినిమరింత పెంచింది. హరోం హర.. కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది.. గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న క్రిస్మస్ సెలవుల సందర్భంగా హరోం హర ను విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ పాన్‌ఇండియా విడుదల కానుంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ...కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత శ్రీనివాస చిట్టూరి మీడియాతో మాట్లాడారు.**

**అందరూ మన దర్శకుల వైపు చూస్తుంటే మీరు బ్యాక్‌టు బ్యాక్ ఇద్దరుతమిళ దర్శకులను ఇక్కడకు తీసుకొచ్చారు?**
మన దర్శకులు కూడ బాగా బిజీగా ఉన్నారు కదా.. అందరికీ రెండు మూడు సినిమాలు ఉన్నాయి.. గ్యాంబ్లర్ సినిమా నుంచి వెంకట్ ప్రభుతో సినిమాచేయాలని ఆనుకున్నారు.. తన స్క్రీన్‌ప్లే ఆలోచించే విధానం నాకు చాలా ఇష్టం.. ఎంత పెద్ద సీరియస్ ఇష్యూని కూడ మంచి స్క్రీన్‌ప్లేలోఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్పగలరు.



# నాగార్జునగారికి 'శివ' ఎలాగో.. చైతుకు 'కస్టడీ' అలా..

**ఒక నిర్మాతగా ఇందులో మీకు ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ, మంచి స్క్రీన్‌ప్లే ,తెలుగు ప్రేక్షకులకు నచ్చే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో సీరియస్‌కథ ఉంటుంది.. సీరియస్‌లో కూడ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. ఈ రెండింటినీ దర్శకుడు మిక్స్ చేసిన విధానం నాకు బాగా నచ్చింది.. తెలుగు ఎమోషన్స్‌తోఒక హాలీవుడ్ సినిమాచూసిన అనుభూతి కలుగుతుంది.

**తెలుగులోఎక్కువగా కమర్షియల్‌ని ఇష్టపడతారు. తమిళ్‌లో 'రా' సెన్సిబిలిటీ వేరుగా ఉంటుంది.. ఈ రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేశారు?**
మీరు చెబుతున్న రా, సెన్సిబుల్, కమర్షియల్ అన్నీ ఇందులో ఉంటాయి.

**రెండు భాషల్లో వేర్వేరు నటులు కన్పిస్తారా?**
తెలుగులో వెన్నెల కిశోర్‌గారు ఉన్నారు.. ఆ పాత్రని తమిళ్‌లోప్రేమ్‌జీ చేశారు. ఆ ఒక్కపాత్రలోమార్పు ఉంటుంది. మిగిలినవి యాజిటీజ్.

**కస్టడీ కథలోపోలీసు వ్యవస్థ గురించి ఉంటుందా?**
ఇది నిజాయితీ గల ఒక కానిస్టేబుల్ కథ. రూరల్ పోలీసుస్టేషన్‌లోని ఒక కానిస్టేబుల్ కథ. యాక్షన్‌తోపాటు ఫ్యామిలీఎమోషన్స్ ఉంటాయి

**ఇద్దరు మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టటానికి గల కారణం?**
ఇది 90లో జరిగే కథ.. ఇలాంటి సినిమాకు నేపథ్య సంగీతం ఇళయరాజాగారు ఉంటే బావుంటుందని ఆయన్ని తీసుకోవటం జరిగింది.. కథ వినగానే ఇళయరాజాగారు, యువన్‌మేం చేస్తామని ముందుకు రావటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీ సినిమాలకు ఇంగ్లీషు పేర్లు పెట్టటానికి గల కారణం?**
ప్రత్యేకంగా అలా ఏమీ లేదండి. .కథకు తగ్గట్టుగా కుదిరాయి.. ఈసారి మాత్రం చక్కని తెలుగు టైటిల్‌తోవస్తున్నాం.

**కస్టడీ ఎన్ని థియేటర్లలో విడుదల కానుది?**
తెలుగులో నాగచైతన్య గారి కెరీర్‌లోనే హయ్యస్ట్ థియేటర్లలోరిలీజ్ అవుతుంది. తమిళనాడులో 200 థియేటర స్‌కు పైగా విడుదల కాబోతోంది.

**అవుట్ పుట్ చూశాక ఏ స్థాయి సినిమా అవుతుందని భావిస్తున్నారు?**
చైతన్యగారి కెరీర్‌లోనే హయ్యస్ట్ ఫిల్మ్‌అవుతుంది.. నాగార్జునగారి కెరీర్‌లో 'శివ' ఎలా గుర్తుండిపోయిందో నాగచైతన్య కెరీర్‌లోకస్టడీ అలా గుర్తుండిపోతుంది.. శివ సినిమానే కాదు అందులో పాత్రలుఎలా గుర్తుండిపోతాయో కస్టడీలోని అరవింద్‌స్వామి, శరత్‌కుమార్, ప్రియమణి పాత్రలు గుర్తుండిపోతాయి.. ప్రతి పాత్ర యూనిక్‌గా ఉంటుంది.

**కస్టడీ 2 ఉంటుందా?**
కచ్చితంగా ఉంటుంది.. సక్సెస్ అవుతుందనే నమ్మకంతో చెబుతున్నాను.

**రామ్-బోయపాటి సినిమా గురించి చెప్పండి?**
షూటింగ్ కంటిన్యూగా జరుగుతోంది.. రామ్‌గారి బర్త్‌డేకి టీజర్‌ను విడుదల చేస్తాం.

**నాగార్జున సినిమా సంగతులు?**
జూన్ నుంచి షూటింగ్ ఉంటుంది.. పూర్తివివరాలు త్వరలో చెబుతాం.. అలాగే నాగచైతన్యతో మరోసినిమా చేయాలి

## 'భువన విజయమ్' యూనిక్ కంటెంట్

సునీల్ శ్రీనివాస్‌రెడ్డి,వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్ విఎస్సె నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి... మే 12న ఈచిత్రం విడుదల కాబో



తోంది.. ఈనేపథ్యంలోచిత్ర యూనిట్‌ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు యలమంద చరణ్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రయాణంలో నాతోనడిచిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. రాయలవారు భువన విజయ చక్రవర్తి మా చిత్రానికి మాత్రం మా నిర్మాతే అసలైన చక్రవర్తి అన్నారు. ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. నా మొదటి చిత్రానికే గొప్ప నటీనటులతో కలిసి పనిచేసే అదృష్టం నాకు దక్కిందన్నారు. ఈవిషయంలోమా నిర్మాతకు కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం కోసం అద్భుతమైన సెట్ వేయటం జరిగిందన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషి గుర్తింపు కోరుకుంటాడని,ఆ గుర్తింపు గెలుపుతోనే వస్తుందన్నారు. ప్రతి మనిషి గెలుపు కోసమే పరిగెడతాడని, అయితే భువన విజయమ్ ఓడి గెలిచినవాడి కథఅన్నారు. గెలిచిన వాళ్లు ఓడిపోయిన వాళ్లని గెలిపించిన కథ అన్నారు. అదే ఈ భువన విజయమ్ అన్నారు.. ఇందులో కామెడీ, ఫాంటసీ, థ్రిల్స్ అన్నీ ఉంటాయన్నారు. అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలోధనరాజ్, పృథ్వీ, తదితరులుమాట్లాడారు.

## పంజా వైష్ణవ్‌తేజ్ మూవీలో అపర్ణాదాస్



స్టన్ ప్రకాశన్, మనోహరం, బీస్ట్‌వంటి సినిమాలతో మలయాళ, తమిళ సినీ పరిశ్రమల్లో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి అపర్ణా దాస్ పివిటి 04 చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోంది.. ఎంతో ప్రతిభ గల ఈ నటిని తెలుగుప్రేక్షకులకు పరిచయం చేస్తుండ టం పట్ల యూనిట్‌ఉత్సాహంగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణ లో ఎస్.నాగవంశీ, ఎస్ సాయిసౌజనయ ఈచిత్రాన్ని నిర్మిస్తు పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల ,జోజుజార్జ్ ప్రధాన పాత్రలు పోషి స్తు న్నారు. ఈచిత్రంతో శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడి గా పరిచ యం అవుతున్నారు. పంజా వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లోనాలుగో చిత్రం గా రూపొందుతున్న పివిటి04లో అపర్ణా దాస్ వజ్రా కాళేశ్వరి దేవి పాత్రను పోషిస్తున్నారు.. సినిమాకు ఎంతో కీలక మైన పాత్రలో నటిస్తున్న అపర్ణ తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో పాత్రకు న్యాయం చేస్తుందని యూనిట్ విశ్వసిస్తోంది.. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా యూనిట్ పక్కా ప్రణాళికతో ఈచిత్రాన్ని రూపొందిస్తోంది.. అపర్ణ ఇటీవల తమిళంలో నటించిన దాదా ప్రేక్షకు లను మెప్పించ టంతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. త్వరలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది..

# పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బిజెపినేతపై ఎమ్మెల్యే దాడి!

**అమేథి,మే 10:** పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒక ఎమ్మెల్యే బిజెపి నేత భర్తపై భౌతిక దాడికి దిగిన సంఘటన సంచలనం కలిగించింది. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ బిజెపి నేత భర్త అయిన దీపక్‌సింగ్‌పైనే దాడికి దిగి తీవ్రంగా కొట్టిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. మున్సిపల్‌ఎన్నికల్లో బిజెపి భర్తగారి ఉన్న రష్మిసింగ్‌భర్త దీపక్‌సింగ్‌మధ్య పోలీస్‌స్టేషన్‌లోనే ఒకరిపై ఒకరు దూషణకు దిగారు. తదనంతరం ఒక్కసారిగా ఇరువురిమధ్య వైరం పెరిగిపోయింది. ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ వచ్చీరావడంతోనే దీపక్‌సింగ్ చొక్కా పట్టుకుని కొడుతూ లాగుతూ పీకుతూ కనిపించారు. ఆయన అనుచరులుసైతం దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. దణుసుకుపైగా పోలీసులు రాకేష్‌ప్రతాప్‌సింగ్‌ను, దీపక్‌సింగ్‌ను వేరుచేయడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అతికష్టంమీద ఇద్దరిని వేరుచేసారు. ఈ సంఘటన అమేథి జిల్లాలోని గౌరిగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడి వివాదాస్పదంగా దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌లోనే తప్పుపూరితం అందుకున్నారు. అప్పటికే స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలో ఉన్న రాకేష్‌ప్రతాప్‌సింగ్ దీపక్‌సింగ్ తిట్లతో ఆగ్రహావేశాలతో ఊగిపోయినట్లు తేలింది. దీపక్‌సింగ్, ఆతని మద్దతుదారులు తన మద్దతుదారుల్లో కొందరిపై దాడిచేసిన నిరసనవివరాలు అందుకున్నారు పోలీసులు ఎలాంటిచర్యలు తీసుకోలేదని నిరసన తెలుపుతూ స్టేషన్‌ఎదుటప్రదర్శనకు దిగారు. ఈ నిరసనసమయంలోనే దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యేని, ఆతని మద్దతుదారుల్ని బహిరంగంగానే తిడుతూ కనిపించారు. దీనితో పరిస్థితిచేయిదాటిపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగాదూసుకువచ్చి దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తం అయి ఇరువురిని వేరుచేసి దీపక్‌సింగ్‌ను మరోవైపునుంచి బయటికి పంపించివేసారు. సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు దౌర్జన్యం చేసుకున్నారని, ప్రస్తుతానికి పరిస్థితి చక్కదిద్దామని, చర్యలు తీసుకుంటామని, ఇరువైపులా కేసులునమోదుచేసినట్లు తెలిపారు.



# ఐదేళ్లుగా సమస్యల్లోనే సిఎం కుర్చీ

## ఏం ప్రభుత్వం ఇది, అంతర్గతపోరుతోనే కాలక్షేపం

## రాజస్థాన్‌ప్రభుత్వంపై ప్రధాని మోడీ చురకలు



**జైపూర్, మే 10:** రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుస్తోందని, ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోడానికి పోటీపడుతున్నారని, ఇక రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ఏం పట్టించుకుంటారని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేల ముఖ్యమంత్రిని విశ్వసించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు అవమానించుకోడానికి పోటీపడుతున్నారని, ఐదేళ్లపాటుకూడా ముఖ్యమంత్రి కుర్చీ సమస్యలతో ఉంటే రాజస్థాన్ అభివృద్ధిని ఎవరు పట్టించుకుంటారని మోడీ ప్రశ్నించారు. రాజస్థాన్‌కాంగ్రెస్‌నేత మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ ముందురోజే విమర్శలుచేస్తూ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ నాయకురాలు బిజెపికి చెందిన వసుంధరరాజే సింధియా అని సోనియా గాంధీ కాదని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా తాను పార్టీని ఎంతమాత్రం వీడబోనని, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ఎంతమాత్రం దెబ్బతీయనని చెపుతూనే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై విమర్శలదాడిచేసారు. అజ్మేర్‌నుంచి జైపూర్‌వరకూ జనసంఘర్ష్‌యాత్రను నిర్వహిస్తున్నట్లు కూడా ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా తన ప్రభుత్వానికి ఎంతోసాయం చేసారని, 2020లో కొందరు ఎమ్మెల్యేలతో సచిన్‌పైలట్ తిరుగుబాటుసమయంలో వసుంధర ఎంతో సాయంచేసారని అశోక్‌గెహ్లోత్ వ్యాఖ్యలు చేసారని సచిన్ ఈసందర్భంగా గుర్తుచేసారు. అయితే ఈవ్యాఖ్యలనే సాకుగా తీసుకుని ఏం ప్రభుత్వం నడుస్తోంది రాజస్థాన్‌లో అంటూ మోడీ ఎద్దేవాచేయడంతో వేదికపైనే ఉన్న ముఖ్యమంత్రి గెహ్లోత్ రాజస్థాన్ ఇపుడు మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌ను అధిగమించిందని, అభివృద్ధిపరంగా గుజరాత్‌తో తమకు పోటీలేదని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించేందుకు వచ్చిన మోడీకి స్వాగతం పలుకుతూనే రాజస్థాన్‌లో అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. రాజస్థాన్‌లో 5500 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించానని, రాజస్థాన్‌ప్రజలను అభినందిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ఆధునిక మౌలికవనరుల కల్పనకు తమ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోచూసేవారికి ప్రతి అంశం ప్రతి కూలంగానే కనిపిస్తుందని మోడీ చెప్పారు. గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌లు కలిసి ప్రధానిమోడీకి ఎయిర్ పోర్టులో సాదరంగా ఆహ్వానం పలికారు.
ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు వెళుతున్న రాజస్థాన్‌లో ప్రధానిమోడీ ఇప్పటికే మూడుసార్లు పర్యటించారు.

# విపక్ష ఐక్యకూటమికోసం బీహార్ సిఎం కసరత్తులు

## ముంబయిలో పవార్, థాకరేలతో భేటీ

**ముంబయి, మే 10:** ప్రతిపక్షపార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు బీహార్ జెడియు అధ్యక్షుడు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కసరత్తులు ముమ్మరం చేసారు. ఇప్పటికే రాహుల్‌గాంధీని, ఒడిస్సా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌ను కలిసిన జనతాదళ్ చీఫ్ తాజాగా ముంబయిలో మహారాష్ట్ర నేతలను కలిసి వారితో చర్చలుజరిపారు. శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేతోకలిసి మాతోశ్రీలో విందుకు హాజరయ్యారు. అంతకుముందే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్‌నుకలిసి చర్చలు జరిపారు. దక్షిణముంబయిలోని సిల్వర్ ఓక్స్ నివాసంలో నితీష్ పవార్ ఇతర ఎన్‌సిపినేతలను కలిసి చర్చలు జరిపారు. భావసారూప్యతకలిగిన చిన్న పార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు నితీష్‌కుమార్ సారథ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ ఒకే వేదికపైకితెచ్చి బిజెపికి గట్టిపోటీ ఇవ్వాలని నిర్ణయించారు. విపక్షాలను ఐక్యంచేసే కార్యాచరణతోపాటు వివిధ పార్టీలతో తనకున్న వైరుద్యాలను కూడా ఈచర్చలతో పరిష్కరించుకుంటున్నారు. జెడియు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌మాట్లాడుతూ బిజెపి వ్యతిరేకంగాపోరాడుతున్న తమ నాయకుడు నితీష్‌కుమార్‌కు విపక్ష పార్టీలనుంచి అనూహ్యరీతిన ఆదరణ లభిస్తోందని వారంతా మద్దతిస్తున్నారన్నారు. 1977లో అన్ని కాంగ్రెస్సేతర పార్టీలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక్కటయి పోటీ చేసారని, అత్యవసర పరిస్థితి నుంచి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఆనాడు ఏకం అయ్యాయని, అదే తరహాలో ఇపుడు విపక్ష పార్టీలన్నీ కూడా రాజ్యాంగ పరిరక్షణకోసం బిజెపికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నాయన్నారు. విశేష పాలనానుభవంతోపాటు రాజకీయ అనుభవం కూడా ఉన్న తమ నాయకుకి రాజకీయంగా ఎలాంటి మచ్చలేదన్నారు. బీహార్ సిఎం ఒక్కరు మాత్రమే ఏవ్వరినయినాసరే ఏకం చేయగలరని, కాంగ్రెస్ పార్టీకూడా తమకూటమిలోప్రధానంగా ఉంటుందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరో ఒకరు నాయకత్వం వహించి విపక్ష కూటమికి సారధిగా ఉంటే తాము మద్దతిస్తామని ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్ వెల్లడించారు. అంతకుముందే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ, రాహుల్, సమాజ్‌వాదిపార్టీ నేత అఖిలేష్‌యాదవ్‌లను కూడా కలిసిన నితీష్‌కుమార్ ఇపుడు ముంబయిలో శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరేలను కూడా కలిసి విపక్ష ఐక్యకూటమిపై చర్చలు జరిపారు.



# ప్రత్యేక న్యాయస్థానం ఎదుటకు ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, మే 10:** మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్ఎబి కోరింది. బుధవారం ఇస్లామాబాద్ పోలీస్ లైన్స్‌లోని ప్రధాన కార్యాలయంలోని కొత్త అతిథి గృహాన్ని న్యాయస్థానంగా మార్చేశారు. ఇక్కడ జరిగిన నమోదైన రెండు కేసులను విచారించనున్నారు. యాంటీ అకౌంటబిలిటీ కోర్టు నెంబర్ 1 ఈ న్యాయస్థానంలో జడ్జిగా మహమ్మద్ బషీర్ వ్యవహరించారు. గతంలో నవాజ్ షరీఫ్ కుమార్తె మరియంపై నమోదైన అవినీతి కేసులను ఈ న్యాయమూర్తే విచారించారు. అప్పట్లో ఆమెకు శిక్షపడింది. అల్‌ఖాద్రీ ట్రస్ట్ భూములపై విచారణ సందర్భంగా ఖాన్‌ను 14 రోజులపాటు రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్ఎబి లాయర్లు కోరారు. దీనిని ఇమ్రాన్ తరఫున న్యాయవాద బృందం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాదు తక్షణమే ఇమ్రాన్‌ను విడుదల చేయాలని కోరింది. అనంతరం న్యాయమూర్తి విరామం తీసుకున్నారు. వాస్తవానికి నేడు ఇమ్రాన్‌ను కలిసేందుకు న్యాయసలహా బృందానికి తొలుత అనుమతులు లభించలేదు. కానీ కొద్దిసేపటి తర్వాత ఖాన్‌ను కలిసేందుకు వారిని అనుమతించారు. ఇమ్రాన్‌ఖాన్ మరో కేసులో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హుమాయూన్ దిలావర్ ఎదుట కూడా హాజరుకానున్నారు. ప్రభుత్వానికి చెందిన బహుమతులు విక్రయించిన విషయంలో ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై ఇక్కడ విచారించనున్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పిటిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచారణ కేంద్రం వద్ద గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతోపాటు మీడియా ప్రతినిధులు కూడా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. మరోవైపు పిటిఐ ఉపాధ్యక్షుడు షా మహమూద్ ఖురేషి, కార్యదర్శి అసద్ ఉమర్‌ను కూడా పోలీసులు అడ్డుకొన్నారు. దీంతో వీరు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ వేయడానికి యత్నించారు. కానీ అంతకు ముందే ఉగ్రవాద వ్యతిరేక బృందం పోలీసులు అసద్ ఉమర్‌ను అరెస్టు చేశారు. ఇక పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భారీ ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దాదాపు 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ జరిగిన అల్లర్లలో దాదాపు 130 మంది పోలీసులు అధికారులు గాయపడ్డారు. అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టులో విచారణకు హాజరైన ఆయనను కోర్టు బయట అదుపులోకి తీసుకున్నారు. ఐఎస్ఐ కనుసన్నల్లోని సైన్యం తనను చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన నేపథ్యంలో పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధినేత అయిన 70 ఏళ్ల ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఆయన అరెస్టుతో దేశవ్యాప్తంగా విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్మీ ప్రధాన కార్యాలయంపైనా ఇమ్రాన్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.

# సామూహిక బహిష్కరణ, ఒక్కరు ఓటు వేస్తే ఒట్టు

## నాయకులనే తరిమిన గ్రామస్తులు

**బెంగళూరు, చామరాజనగర మే 10:** కర్ణాటకలో 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైయింది. పలు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు వేస్తున్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు పదేపదే మనవి చేస్తూనే ఉన్నారు. అయితే కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం వరకు ఒక్కరు కూడా ఓటు వేయలేదు. మీరు రాత్రి వరకు ఇక్కడే ఉన్నా ఎవ్వరూ వచ్చి ఓటు వేయరని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులకు వెళ్లిన సిబ్బంది బిత్తరపోయారు. చామరాజనగర జిల్లాలోని గుండ్లుపేట తాలుకాలో చిక్క ఎలచెట్టి అనే గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది ఐదు మంది, సాయుధ పోలీసులతో పాటు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు కూర్చుని ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామస్తులు వచ్చి ఓటు వేస్తారని పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఎదురు చూశారు. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా ఒక్కరు కూడా ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లలేదు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్నికల అధికారులు గ్రామంలోకి వెళ్లి ఓటు వేయడానికి రావాలని గ్రామస్తులకు మనవి చేశారు. మా గ్రామంలో ఇంతవరకు ఒక్క పని జరగలేదని, తాగడానికి మంచినీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, ఎన్నిసార్లు నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మా గ్రామం ఇక్కడి నాయకులకు గుర్తుకు వస్తుందని, తర్వాత ఐదు సంవత్సరాలు ఈ పక్కకు కూడా చూడరని, అందుకే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. మేము కచ్చితంగా ఓటు వేయమని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు షాక్ తిన్నారు. అటవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో సరైన వసతులు లేవని నాయకులు అందరికి తెలిసినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని చెప్పిన కొందరు నాయకులకు పోరారే పోరా అంటూ గ్రామస్తులు ఎదురుతిరగడంతో ఆ నాయకులు కాలికి పని చెప్పారని తెలిసింది.

# ఆసుపత్రిలో కస్టడీ నిందితుడి వీరంగం - చికిత్సచేస్తున్న యువ వైద్యురాలి హత్య

**కొల్లాం(కేరళ),మే 10:** కేరళలోని కొల్లాం జిల్లాలో 23 ఏళ్ల వైద్యురాలు కత్తిపోట్లకు గురై మరణించింది. జిల్లాలోని కొట్టారక్కర ప్రాంతంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న సమయంలోనే సస్పెండ్ అయిన ఒక స్కూలు టీచర్ నిర్వాకానికి వైద్యురాలు బలైపోయింది. కుటుంబసభ్యులతో జరిగిన ఘర్షణకు సంబంధించి అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఆతడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. కొట్టారక్కర పోలీసుల వివరాలప్రకారం సందీప్ అనే ఈ టీచర్‌కు కాలిపై గాయం అయింది. డాక్టర్ వందనాదాస్ ఆతడికి చికిత్సచేస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా ఉద్రేకంతో రెచ్చిపోయి అక్కడున్న అందరిపైకి లంఘించాడు. ఒక కత్తెరను చేతితో పట్టుకుని అందరినీ బెదిరించసాగాడు. ఆతడు చేసిన కత్తెర గాయాలతో వందనదాస్ చివరకు మృతిచెందింది. నిందితుడితో వచ్చిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి. చికిత్సచేసిన వైద్యురాలిని వెంటనే ఒకప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అక్కడే చికిత్స పొందుతూ మరణించింది. యువ వైద్యురాలి మృతిపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈసంఘటన విచారకరమని, ఎంతో బాధించిందని



ఆయన అన్నారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న హెల్త్‌వర్కర్లను హింసకు గురియేయడం ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విజయన్ తెలిపారు. ఐఎంఎ, కేరళ ప్రభుత్వ వైద్యుల సంఘం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఈసంఘటన పట్ల నిరసన ప్రకటించారు. కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని కొల్లాంజిల్లాఎస్పిని ఆదేశించింది. కేరళ వైద్యశాఖ మంత్రి వీణాజార్జి చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టాయి. అనుభవం తక్కువ కావడంతో నిందితుడికి చికిత్స అందించేసమయంలో ఆమె భయపడిందని మంత్రిచేసిన వ్యాఖ్యలు ధుమారంరేపాయి. మంత్రి వ్యాఖ్యలు అర్థరహితమని, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన ఒక నిందితుడు చేసిన దాడిని రక్షించుకోవడంలో అనుభవం ఉండాలా లేక వైద్యవృత్తిపరంగా అనుభవరాహిత్యమని మంత్రి చేసారా అని కేరళ పిసిసి చీఫ్ సుధాకరన్ ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విడి సతీషన్ మాట్లాడుతూ వైద్యురాలిమృతి మొత్తంకేరళ సమాజాన్నే వణికించిందని అన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిజెపికే కర్ణాటక ప్రజల తీర్పు

- 130స్థానాలతో మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం
- మాజీ సిఎం యెడియూరప్ప

**శివమొగ్గ, మే 10:** కర్ణాటక ప్రజల ఆశీస్సులతో తనకుమారుడు బిజెపి అభ్యర్థి బివై విజయేంద్ర 40వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మాజీ సిఎం యెడియూరప్ప ప్రకటించారు. అంతేకాకుండా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈసారి తమ పార్టీకి 125నుంచి 130 స్థానాలు వస్తాయని పూర్తి స్థాయి మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కర్ణాటక ఎన్నికలపై ప్రత్యేకశ్రద్ధచూపించారని అందుకు వారికి ధన్య వాదాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. యెడి యూరప్ప కుమారుడు లోక్‌సభ ఎంపి బివై రాఘు వేంద్ర మాట్లాడుతూ శివమొగ్గ పార్లమెంటు నియో జకవర్గంలోని అన్ని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బిజెపి అభ్యర్థులే భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తన సోదరుడు విజయేంద్ర శికారిపురనుంచి పోటీలో ఉన్నారని, భారీ మెజార్టీతో గెలుస్తారని రాఘువేంద్ర చెప్పారు. బిజెపి అభ్యర్థులు కేవలం ఒక్క శివమొగ్గలోనే కాకుండా అత్యధికస్థానాల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా ప్రకటించారు. వర్షం వచ్చే సూచన లున్నందున ప్రజలు ముందుగానే పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేయాలని కోరారు.
తన తండ్రి ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లోక్రియాశీలకంగా ఉన్నారని, ఈ వయసులో కూడా ఆయన రోజుకు ఐదారు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి 123 నుంచి 127 స్థానాలు వస్తాయని అన్నారు.



# మణిపూర్‌లో క్రమేపీ మెరుగవుతున్న శాంతిభద్రతలు

## గత రెండు రోజులుగా నమోదుకాని కొత్త ఘటనలు

**ఇంఫాల్, మే 10:** హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడుతోంది. గత రెండురోజులుగా రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి హింసాత్మక ఘటనలు వెలుగులోకి రాలేదు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురాచంద్‌పూర్, జిరిబామ్ సహా 11 ప్రభావిత జిల్లాల్లో



ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూను సడలించినట్లు అధికారులు చెప్పారు. మే 9న ఈ జిల్లాల్లో 4 గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. మెజారిటీ మెయితీ కమ్యూనిటీ షెడ్యూల్డ్ తెగ హోదా కోసం పోరాడుతోంది. ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన హింసలో దాదాపు 60 మంది చనిపోయారు. సుమారు 231 మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అధికారులు వివరాల ప్రకారం చురాచంద్‌పూర్ నుంచి 2,500 మంది బాధితులు, సరిహద్దు పట్టణం మోరేలో చిక్కుకుపోయిన 500 మందిని ఇంఫాల్‌కు తీసుకువచ్చారు. హింసాత్మక ఘటనల్లో 60 మంది మృతి చెందినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. 30,000 మందికిపైగా నిరాశ్రయులయ్యారని చెప్పారు. వారిలో 26,000 మందిని వారి వారి జిల్లాల వెలుపల సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. 4,000 మంది ప్రజలు తమ ఇళ్లకు సమీపంలో సహాయక శిబిరాల్లో ఉన్నారని మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. మరో 26,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారని మంత్రి సపమ్ రంజన్‌సింగ్ వివరించారు. మొత్తం 128 కంపెనీల బలగాలు, అస్సాం రైఫిల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించాయి. 24 గంటలూ వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి హింసకు తావు లేకుండా పోయింది. పరిస్థితి మరింత మెరుగపడ్డాక ఆంక్షలను సడలించే అవకాశం ఉంది.

# ద్రవ్యోల్బణంపై ప్రశ్నించే హక్కు మీకు లేదు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, మే 10:** దేశంలో ధరల పెరుగుదల నియంత్రణకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించిన ఆమె, ధరల పెరుగుదలపై ప్రశ్నించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బెంగళూరులో ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో స్పష్టమైన మెజార్టీతో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తంచేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న నిర్మాలా సీతారామన్, జయనగర్ అసెంబ్లీ సెగ్మెంటులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుంచి చర్యలు తీసుకుంటోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి బొమ్మై కూడా పెట్రోల్‌పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. ద్రవ్యోల్బణం విషయానికి వస్తే నేను ప్రజలతోనే ఉంటాను. అవి మరింత తగ్గాల్సి ఉంది. కానీ ఈ అంశంపై విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు మాత్రం లేదు. వాళ్లు గత యుపిఎ ప్రభుత్వాన్ని గుర్తుచేసుకోవాలి అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నప్పటికీ, ఎన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేందుకు తను నిరాకరించారు.



# విజయపుర నియోజకవర్గంలో దొంగ ఓటర్లు

## బిజెపి అభ్యర్థి కోసమేనని చెపుతున్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం జరుగుతున్న పోలింగ్‌లో బోగస్ ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకున్నారు. వీరంతా చిచోలినుంచి విజయపురాకు వచ్చి దొంగ ఓట్లు వేసేందుకుప్రయత్నించారని వారు ఆరోపించారు. విజయపుర బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ యత్నాల్ మద్దతుదారులు వీరందరినీ తీసుకొచ్చారని ఆరోపించారు. అనేకమంది తాము విజయపురకు చించోలినుంచి బస్సుల్లో వచ్చామని, ఓట్లువేసేందుకే వచ్చినట్లు చెప్పారు. ఈ విడియో క్లిప్‌లన్నింటినీ సోషల్‌మీడియాలో వైరల్‌చేసారు. ముందురోజు రాత్రే మమ్మల్ని విజయపుర నగరానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాత్రి మొత్తం తాము ఇక్కడే ఉన్నామమని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీరందరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించి వెంటనేకేసులునమోదుచేయాలని డిమాండ్‌చేసారు. ఎన్నికల సంఘానికిసైతం వారు ఫిర్యాదులుచేసి అభ్యర్థిపైనా పార్టీ నేతలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. కర్ణాటకలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు వేటికవే పోటాపోటీగా ప్రచారంచేసాయి. ఉదయం ఏడుగంటలనుంచి పోలింగ్‌ప్రారంభం అయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్‌ప్రశాంతంగానే సాగుతోందన్నారు.



# ప్రపంచదేశాల్లో 68.80 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.72 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 10:** ప్రపంచదేశాల్లో కరోనా పెరుగుతున్న కేసులు ఇప్పటికీ వెలుగులోకి వస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లోనే ఈ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. ఒమిక్రాన్, ఇతర ఉపవేరియంట్లు హల్‌చల్‌చేస్తుండటంతో ఆయా దేశాల్లోని పౌరులు మరింతగా గాభరా చెందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.72 లక్షలమందిచనిపోయారు. మరో 39,051 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6325 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.58 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.60కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,658 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,919 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్

## రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్, మే 10:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ రచయిత్రిని ఆయన లైంగికంగా వేధించాడని న్యూయార్క్ జ్యూరీ తేల్చింది. ఆమెకు పరిహారంగా 5 మిలియన్ డాలర్లు అంటే రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరో సారి పోటీ చేయాలనుకుంటన్న ట్రంప్‌కు పెద్ద షాక్ తగిలినట్లయింది. 1996లో మాన్‌హటన్ అవెన్యూలోని అగ్జరీ బర్గ్‌డార్ఫ్ గుడ్ మ్యాన్ స్టోర్‌లో ట్రంప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రముఖ రచయిత్రి ఇ.జీన్ కరెల్ ఆరోపించారు. ఆపై తనను లైంగికంగా వేధించాడని తెలిపారు. 2019లో ఓ సారి తన గురించి అసభ్యంగా మాట్లాడి ప్రతిష్టకు భంగం కలిగించారని పరువునష్టం పటిషన్ దాఖలు చేశారు. ట్రంప్‌పై భయంతోనే తాను 20 యేళ్లకుపైగా ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోయానన్నారు.

# ఝార్ఖండ్‌లో తెగబడిన దుండగులు

## మైనింగ్ కంపెనీకి చెందిన తెలంగాణ అధికారి మృతి

**రాంచీ, మే 10:** ఝార్ఖండ్‌లో ఓ అటవీ ప్రాంతంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన మైనింగ్ అధికారి వీరగంధం శరత్‌బాబు (60) మృతి చెందారు. ఎపి బిజెపి నేత, మాజీ ఎంపి సిఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ నిర్వహిస్తున్న బొగ్గు గనిలో శరత్‌బాబు పనిచేస్తున్నారు. నిజానికి ఆయన ప్రతిరోజు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ప్రయాణిస్తారు. సాధారణ వాహనంలో కార్యాలయానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెంబడించిన దుండగులు హజారీబాగ్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపారు. శరత్‌బాబు, ఆయన అంగరక్షకుడు రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా శరత్‌బాబు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై రాజీపడేది లేదు : కలెక్టర్ వెంకటేష్

## - అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు

## - 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే సమస్యలపై తక్షణ చర్యలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్,చిత్రంలో జెసి లావణ్య

**ప్రభాతవార్త-ఏలూరు** ప్రజా సమస్యలు పరిష్కరించే విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. ప్రతి వారం స్పందనలో వచ్చే ఫిర్యాదులపై అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుండి ప్రజా సమస్యలు మరింత క్షేత్రస్థాయిలో పరిష్కరించే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వరో "జగనన్నకు చెబుదాం" 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కు వచ్చే సమస్యలపై అధికారులు అప్రమత్తతతో ఆయా సమస్యలపై స్పందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని వివరించారు. బుధవారం ఏలూరులోని కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య దూరాన్ని తగ్గించి వారి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారం అయ్యేందుకు ప్రభుత్వం మూడు విధానాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా గ్రామ పరిపాలనకు శ్రీకారం చుట్టుగా గడప గడప కార్యక్రమంతో ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలు తీరు, సమస్యలను తెలుసుకున్నారన్నారు. మూడవ దశలో 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువగా వెళ్ళనున్నామని వివరించారు. ఒక వేళ ఏమైనా సర్వర్ ఇబ్బందులు తలెత్తితే జెకెసి వెబ్‌సైట్‌లో తమ పేరు, మొబైల్ నెంబర్, సమస్య పొందుపరిస్తే వెంటనే సిఎంఓ కార్యాలయంలోని పిఎంఐ విభాగం నుండి (యువర్ సెల్ఫ్ రిఫరెన్స్) వైఎస్ఆర్ ఐడి కేటాయిస్తూ బాధితులకు ఫోన్ చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసేలా సిఎం జగన్మోహనరెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా ఈ 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసిన తర్వాత ప్రాథమిక దశలో సచివాలయ సిబ్బంది ఆ సమస్యపై స్పందించాల్సి వుంటుందని, ఒక వేళ వారేమైనా అశ్రద్ధ వహించినట్లు మరోసారి బాధితుడు ఫిర్యాదు చేస్తే ఆ సమస్యను రీ-ఓపెన్ చేసి వెంటనే వారి పైస్థాయి అధికారికి ఆ సమస్య బదలాయించబడుతుందన్నారు. అక్కడ కూడా పరిష్కారం కానిపక్షంలో ఆ సమస్యను వారి పైస్థాయి అధికారికి బదలాయిస్తూ ఈ విధంగా జిల్లా కలెక్టర్ వరకు కూడా ఆ సమస్యను పిఎంఇ కార్యాలయం సమీక్షిస్తుందన్నారు. అంతేకాకుండా సమస్య పరిష్కారమైతే ఆ సంఘటనా స్థలంలో సమస్య పరిష్కరిస్తున్న ఫోటోలతో పాటు బాధితుడు సంతృప్తి చెందారా లేదా అనే ఫీడ్ బ్యాక్‌ను కూడా తిరిగి తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వారం ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కు వచ్చే సమస్యలు ఏ స్థాయిలో పరిష్కరించారనే దానిపై తహశీల్ధార్ ఆధ్వర్యంలో మండల ఆడిట్, జిల్లా పరిషత్ సిఇఓ ఆధ్వర్యంలో జిల్లా ఆడిట్ కమిటీలు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఒక వేళ ఈ ఆడిట్ సమీక్షల్లో ఉద్యోగులు 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చే సమస్యల పట్ల ఏమైనా అశ్రద్ధ వహించినట్లు నిరూపణ అయితే వారి సమస్య తీవ్రతను బట్టి షోకాజు నోటీసు జారీ చేయడం దగ్గర నుండి సస్పెండ్ చేయడం వరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చే బాధితుల సమస్యల్లో ఏమైనా న్యాయ పరమైన ఇబ్బందులు వుంటే సాధ్యమైనంత మేర న్యాయ సహాయం అందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాల్లో, నగరాల్లో రోడ్లు వేయడం, అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల వంటి సమస్యలు వస్తే వాటిని ఆయా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో తీర్మాణం చేసిన పిదప నిధులు విడుదలకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడం కూడా జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ 1902 నెంబర్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారు, అమ్మఒడి సొమ్ములు అందని వారు కూడా ఫోన్ చేస్తే వివరాలు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఏలూరు జిల్లా మూడవ స్థానంలో నిలిచిందని చెప్పారు. జిల్లాలో సమస్యలు అధిక స్థాయిలో పరిష్కరిస్తున్నారనే ఉద్దేశ్యంతోనే ప్రతి వారం స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య ప్రజాస్పందన లభిస్తుందని చెప్పారు. కొన్ని న్యాయ పరమైన ఇబ్బందులు ఎదురయ్యే 22ఏ, పారిశుద్ధ్యం, స్థల ఆక్రమణ, స్థల వివాదం తదితర వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతి వారం అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఆ సమయంలో గుర్తించే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు బాధ్యతా రాహిత్యంగా వుండే సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 8.45 గంటల నుండి 9.30 గంటల వరకు స్పందన కార్యక్రమంలో వచ్చే సమస్యలపై జిల్లాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, మీకు తోడు.. నీడగా

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపుమధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, మే 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 24గంటలూ మీ సేవలో అందుబాటులో ఉంటున్నానని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా తనకు ఫోన్ చేయవచ్చునని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తికి సమీపంలోని చుక్కల నిడిగల్లు గ్రామంలో గడప గడపకు మా ప్రభుత్వం' కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమానికి చేపట్టిన పథకాల ఫలాలు అందించాల్సిన బాధ్యత అధికారులదే అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం మండలం చుక్కల నిడిగల్లు సచివాలయ పరిధిలో ఆయన "జగనన్నే మా నమ్మకం' పథకంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ప్రతి గడపకు వెళ్ళి జగనన్న మీ కోసం రూపొందించిన పథకాల ఫలాలు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. భారత దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేపట్టని రీతిలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.5నుంచి పది లక్షలు లబ్ది పొందుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.



**శ్రీకాళహస్తి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజవర్గ అభివృద్ధి ఏమి కోరినా లేదనకుండా అందిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా ఆలయాలకు నిధులు, వివిధ సమస్యలతో సతమతమౌతున్న బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం చేయటంలో పెద్దపీట వేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి సహాకరించని విధంగా ముఖ్యమంత్రి పుణ్యక్షేత్రం అభివృద్ధికి సహాకరిస్తున్నారని ఎంఎల్ఏ వివరించారు. గ్రామంలో కార్యక్రమాలను సర్పంచ్ చుక్కల కిరణ్, ఉప సర్పంచ్ ఎల్లయ్యల సారధ్యంలో భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. పూల వర్షం కురిపించారు. క్రేన్‌లు ఏర్పాటు చేసి పూల మాలలను వేసారు. కార్యక్రమాలల్లో చుక్కల ధనకుమార్, రమణయ్య, మోహన్, వెంకటరమణమ్మ, మల్లికార్జున్ రాజు, చిరంజీవినాయుడు, లక్ష్మీ, మహేష్, శివ, శివరాజు, ఘణ కుమార్, మల్లికార్జున్, ప్రసాద్, నవీన్, బాలగున్నయ్య, పెంచల రామయ్య, రాజేంద్ర ఇతర వైకాపా నాయకులు, మండలాధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పచ్చ మీడియాతో రాజ్యాధికారాన్ని దక్కించుకోలేరు : మంత్రి పెద్దిరెడ్డి

## - దేశం గర్వించతగ్గ ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి

## - నాలుగేళ్లలో 40యేళ్ల అభివృద్ధి

**చౌడేపల్లి, మే 10 ప్రభాతవార్త** పచ్చ, ఎల్లో మీడియాలతో రాజ్యాధికారాన్ని దక్కించుకోలేరని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చౌడేపల్లి మండల పరిపాలనాభవనం ప్రాంగణంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల అవగాహన సమదస్సుకు మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని రెండుకళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన జరుగుతోందన్నారు. తేదేపాకు చెందిన పచ్చ, ఎల్లో మీడియాలు కావాలనే ప్రభుత్వంపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల జీవన సరళిలో మార్పులు రావడమే కాకుండా ప్రతి ఇంటికీ లబ్ది చేకూరేలా పాలన జరుగుతున్నా చంద్రబాబు నాయుడుకు వత్తాసు పలుకుతూ వార్తలు రాస్తున్నారన్నారు. ప్రజల మద్ధత్తు తమకుందనీ, నేరుగా ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా దేశంలోనే గర్వించతగ్గ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చరిత్రకెక్కారన్నారు. తాము కొండంత మేలు చేస్తే గోరంత చూపుతూ, చంద్రబాబునాయుడు గోరంత చేస్తే కొండతగా రాసి ప్రజలను పక్కదారిపట్టించే ప్రయత్నాలు ఎల్లో మీడియా చేస్తోందని పలు పత్రికలపై ధ్వజమెత్తారు. అమరావతి పేరుతో గ్రాఫిక్స్ చూపించి మోసం చేశారనీ, చంద్రబాబు కట్టిన భవనాలు వర్షాలకు ఉరుస్తున్నాయనీ, పార్లమెంటు భవనాన్ని రూ. 2వేల కోట్లతో నిర్మిస్తుంటే చంద్రబాబు అమరావతిలో తాత్కాలిక భవనాలను రూ. 1200కోట్లతో నిర్మించి, నిధులు దోచుకొన్నాడని ఆరోపించారు. పుంగనూరు నియోజకవర్గంలో గడచిన 4యేళ్ళల్లో 40యేళ్ళ అభివృద్ధిని చేసి చూపించామన్నారు. తాగు, సాగునీటి కోసం 3ప్రాజెక్టులు నిర్మిస్తున్నామన్నారు. సుగాలిమిట్ట వద్ద నిర్మించిన ప్రాజెక్ట పూర్తయిందనీ, త్వరలో హంద్రీ-నీవా కాలవ ద్వారా నీరందిస్తామన్నారు. పేదరికాన్ని కొలమానంగా పాలన జరుగుతోందన్నారు. రాష్ట్రం అప్పులపాలవుతోందని గగ్గోలు పెడుతున్నారనీ, చంద్రబాబు 3యేళ్ళల్లో రూ. 3లక్షల కోట్ల అప్పులు చేయలేదా అని ప్రశ్నించారు. సమస్యలే లేని సమాజం కోసం వైకాపా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రతి ఇంటికీ వెళ్ళి జరిగిన లబ్దిని వివరించాలనీ, టిడిపి కార్యకర్తల ఇళ్ళకు సైతం వెళ్ళి మనం చేసిన అభివృద్ధిని తెలపాలన్నారు. అందరి కృషితో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, ధర్మవరం పరిశీలకుడు పెద్దిరెడ్డి, మంత్రి పిఏ మునితుకారామ్, పుంగనూరు పరిశీలకుడు జింకా చలపతి, రాష్ట్ర దృశ్య కళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, జడ్పీటీసీ ఎన్.దామోధర్‌రాజు, ఎంపిపి జి.రామ్మూర్తి, మండల కన్వీనర్ రుక్మిణమ్మ, ఆసుపత్రి ఛైర్మన్ కళ్యాణ్‌భరత్, సర్పంచు శ్రీరామ్‌భరత్‌వరుణ్, ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపిటీసీ తొండ శ్రీరాములు, వైకాపా నాయకులు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు ఎంపిడిఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి



# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎపి సిఐడికి తగిన ఆదేశాలివ్వండి : బెజవాడ బార్ అసోసియేషన్

**విజయవాడ క్రైం,.మే 10,ప్రభాతవార్త** మార్గదర్శి చిట్‌ఫండ్ కేసుకు సంబంధించి జరిగిన చర్చలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, జడ శ్రవణకుమార్ తదితరులను హాజరుకమ్మంటూ ఎపి సిఐడి నోటీసులను జారీ చేయడంపై రాజ్యాంగ పరిరక్షణ నిమిత్తం తగిన ఆదేశాలు జారీ చేశాలని బెజవాడ బార్ అధ్యక్షులు కెబి సుందర్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు రాష్ట్ర గవర్నర్‌కు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి సిఐడి వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాస్తోందని, రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన హక్కుల పరిరక్షణ కోసం గతంలో సుప్రీంకోర్టు పేర్కొన్న పలు తీర్పులను వినతిపత్రంలో ఉటంకించారు. సెక్షన్ 160,91 క్రింద ఎపి సిఐడి పోలీసులు న్యాయవాదులు సదరు కేసుల్లో సాక్షులు కానప్పటికి సమన్లు ఇచ్చారని అది న్యాయసమ్మతం కాదన్నారు. దీనిలో జోక్యం చేసుకొని సిఐడి అధికారులు భవిష్యత్తులో ప్రజలపై కాని, న్యాయవాదులపై కాని ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాక న్యాయవాది హారేరాంపై జరిగిన భౌతిక దాడిని కూడ గవర్నర్ దృష్టికి తీసుకొచ్చి దానికి సంబంధించి కూడ వినతిపత్రాన్ని సమర్పించారు.

# కడియం ఆవ రైతులకు అండగా పవన్‌కళ్యాణ్

## - మండుటెండలో జనసేనాని కోసం రైతులు ఎదురుచూపు - సావధానంగా రైతులు గోడు విన్న అధినేత - అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన జన సైనికులు



**కడియం, మే 10, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయి ఆవేదనా పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న కడియం ఆవ ప్రాంత రైతులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలిచారు. ఆయన రాకతోనే భారీగా రైతులు తరలివచ్చారు. జనసైనికులు మండుటెండను సైతం లెక్కచేయలేదు. అనుకున్న సమయానికి రెండు గంటలు పైగా ఆలస్యమైన పవనుడి రాకతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా రాజమహేంద్రవరం, బొమ్మూరు, రావులపాలెం మీదుగా భారీ కాన్వాయ్‌గా తరలివచ్చి కడియం ఆవ వద్ద పొలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కళ్లాల్లో నిలువ ఉన్న మొలకెత్తిన, తడిసిన ధాన్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు రైతులతో ముఖాముఖి మాట్లాడి, పంట నష్ట వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు అధికారులు తమ గోడు వినిపించుకోవడం లేదని, రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే భారీగా కోతలు విధిస్తున్నారని, ఒక్కొక్క ఎకరానికి 35 నుంచి 40వేల వరకు పెట్టుబడి పెట్టామని, గత మూడు సంవత్సరాలుగా అధిక వర్షాలు, తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయామని, ఎకరానికి 15 నుండి 20వేల వరకు నష్ట పోయామని ఆయన వద్ద వాపోయారు. గత విధానంలో రైతులకు మిల్లర్లకు కమీషన్ ఏజెంట్లు తక్కువ వడ్డీకి సర్దుబాటు చేసే వారని, ఈ కొత్త విధానాల వల్ల కమీషన్ ఏజెంట్ల ప్రాబల్యం తగ్గి, బయట మూడు రూపాయల అధిక వడ్డీకి రుణాలు తేవాల్సి వస్తుందని వాపోయారు. మీరు వస్తారని తెలుసుకున్న అధికార యంత్రాంగం గత అర్ధరాత్రి అధికారులే కూలీల అవతారం ఎత్తి ధాన్యాన్ని తరలించారని ఆయనకు తెలిపారు. సుమారు గంటకు పైగా మండుటెండలో రైతుల గోడు విన్న ఆయన విలేఖరులతో మాట్లాడారు. జనసేన పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆరుగాలం శ్రమించిన రైతులకు కష్టమొస్తే ఆదుకోవాల్సిన పాలకులు, అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు. రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజ ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే కొనాలన్నారు. అనంతరం ఆయన కడియం, వేమగిరి, కడియపులంక మీదుగా కొత్తపేట తరలివెళ్లారు. ఆయనకు జనసైనికులు, వీరమహిళలు, స్థానికులు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.

## మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో

# 12న తాడేపల్లిగూడెంలో శ్రీనివాస కళ్యాణం

**తాడేపల్లిగూడెం,మే10,ప్రభాతవార్త** శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు, విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగనుంది. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మారం వెంకటేశ్వరరావు వెల్లడించారు. తాడేపల్లిగూడెంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలనే తన రెండేళ్ల సంకల్పం నేడు నెరవేరబోతోందన్నారు. దీనికి సహకరిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. తన ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. పార్టీలు, కులాలు, మతాలు అన్నింటికీ అతీతంగా లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న కలియుగ దైవం శ్రీనివాస కళ్యాణం ప్రతీ ఒక్కరూ తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని మారం వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక తణుకు రోడ్డు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే శ్రీనివాస కళ్యాణానికి సుమారు 8 నుండి 10 వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి తగ్గట్టుగా భక్తులకు సౌకర్యాలు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సుమారు 8 వేల మంది కూర్చునేలా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 15 వేల ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు 30 వేల వరకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటల 9 నిముషాలకు శ్రీనివాస కళ్యాణానికి సుముహూర్తంగా నిర్ణయించారన్నారు. ముందుగా స్థానిక ఏలూరు రోడ్డు లోని చక్కా రమణమూర్తి ఇంటి నుంచి కోలాటం బృందాలతో కళ్యాణ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకురావడం జరుగుతుందని మారం వెంకటేశ్వరరావు తెలియజేసారు. భారీ ఏర్పాట్లు : మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన తాడేపల్లిగూడెం లో నిర్వహించే శ్రీనివాస కళ్యాణానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత పదిహేను రోజులుగా పలువురు దీనికోసం శ్రమిస్తున్నారు. పట్టణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆ రోజు గోవింద నామ స్మరణతో పట్టణం మార్మోగేలా మైకులు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీనివాస కళ్యాణం జరిగే ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద భారీ ముఖద్వారం ఏర్పాటు చేసారు. పోలీస్ ఐలాండ్ నుంచి ఏలూరు-తణుకు రోడ్లు వైపు భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే ఆటు భీమవరం, ఇటు నల్లజర్ల వైపు వెళ్లే వైయస్సార్ మార్గ్ లో ట్రాఫిక్ డివైడర్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీనివాస కళ్యాణం ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున వెలిసాయి.

ఏ కార్యక్రమం తలపెట్టినా ఖర్చుకు వెనుకాడకుండా భారీగా చేసు మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి కూడా అదే భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. అడుగడుగునా మారం వెంకటేశ్వరరావు (యం.వి.ఆర్.) మార్కు కనిపిస్తోంది.

విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు ఒబిలిశెట్టి నటరాజ్, ప్రస్తుత కోశాధికారి నున్న బాల త్రిపుర సుందరరావు, దాగారపు నాగు, కొర్లేపర రాము, నీరుకొండ పండు, గ్రంధి సూరిబాబు, కె.సత్యం, ఎన్.నాని, మండవల్లి హనుమంతరావు, యం.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


# 12 నుంచి 17 వరకు విజయవాడ లో మహాయజ్ఞం

## దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,మే10,ప్రభాతవార్త** రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అష్టోత్త_ర శత (108) కుండాత్మక చండీ రుద్ర రాజ శ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా ఈ మహా యజ్ఞం జరగబోతోందన్నారు. ఈ నెల 12 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల 30 నిముషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఈ మహా యజ్ఞం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ బాగుండాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఈ మహా యజ్ఞం చేపట్టామని తెలియజేసారు. రాష్ట్రం అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరుకుంటూ ఈఆ యజ్ఞం నిర్వహిస్తున్నామన్నారు. ప్రకృతి సహకరించి రైతులకు పంటలు బాగా పండాలని, పారిశ్రామిక రంగం పరుగులు తీయాలని కోరుకుంటున్నామన్నారు. ఆరు రోజులు పాటు జరిగే ఈ మహా యజ్ఞం లో దేవదాయ మంత్రిగా తమ దంపతులు దీక్షా ధారణ చేపడతామని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేసారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లుగా సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించి భావితరాలకు సైతం మన ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా ఈ యజ్ఞం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో ఆగమ సలహా మండలిని తొలిసారిగా ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. అలాగే ధార్మిక పరిషత్తు, అర్చక ట్రైనింగ్ అకాడమీ లను ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ధార్మిక కార్యక్రమాలు ద్వారా హిందూ ధర్మ పరిరక్షణకు దేవదాయ శాఖ పాటుపడుతుందన్నారు. అన్ని దేవాలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడంతో పాటు ధర్మ ప్రచారం కోసం ప్రత్యేక నిధిని కేటాయిస్తున్నామని ఆయన చెప్పారు. ఎనిమిది ప్రధాన ఆగమాలు, 108 కుండాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 64 మంది ఉద్దండులైన ఘనాపాఠీలు చతుర్వేదాలను పూర్తి స్థాయిలో వేద పఠనం చేస్తారన్నారు. అనేకమంది పీఠాధిపతులు అనుగ్రహ భాషణం చేస్తారన్నారు. 550 మంది రుత్వికులు, వారికి సహాయకులుగా మరొక 300 మంది పాల్గొంటారని తెలిపారు. యాగశాల చుట్టూ ప్రదక్షిణలు చేసుకునే విధంగా నాలుగు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా కనీ వినీ ఎరుగని రీతిలో ఈ మహా యజ్ఞం నిర్వహించబోతున్నామన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ వీక్షించి యజ్ఞ ఫలం పొందాలని కోరారు. ఆరవ రోజు 17వ తేదీన మహా పూర్ణాహుతి ఉంటుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి జగన్ హాజరవుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ముప్పిడి సంపత్ కుమార్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, వైకాపా నాయకులు కొట్టు విశాల్ పాల్గొన్నారు.

# భారత్ కోరుకునేది పాకిస్థాన్‌లో శాంతి, సుస్థిరత :ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త** పొరుగు దేశాలు చల్లగా ఉండాలి. వాటితో మనకు సుహృద్భావ సంబంధాలు ఉండాలి. అనేది భారత విదేశాంగ విధానం ముఖ్య సూత్రం. ఇప్పుడు పశ్చిమాన సరిహద్దు దేశం పాకిస్థాన్ రాజకీయ అశాంతి చుట్టుముట్టే పరిస్థితిని ఎదుర్కొంటోంది. పాక్ మాజీ ప్రధాని, మాజీ క్రికెట్ స్టార్ ఇమ్రాన్ ఖాన్‌ను శనివారం పారా మిలిటరీ రేంజర్లు దేశ రాజధాని ఇస్లామాబాద్‌లోని హైకోర్టు ముందు అరెస్ట్ చేయంతో సంక్షోభం తీవ్రమౌతోంది. కిందటేడాది ఏప్రిల్ మొదటివారం పాక్ కేంద్ర చట్టసభ నేషనల్ అసెంబ్లీలో నాటిప్రధాని ఇమ్రాన్ మెజారిటీ కోల్పోవడంత మన దాయాది దేశంలో రాజకీయ సంక్షోభం మొదలైంది. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తమ్ముడు, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి షెహబాజ్ నాయకత్వాన రెండు ప్రధాన పార్టీల (పాకిస్థాన్ ముస్లింలీగ్-ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ)తో కూడిన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏడాది కాలంగా అధికారంలో ఉన్న ప్రస్తుత పాక్ కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. 2022 ఆగస్టు మాసంలో వచ్చిన వరదలు దేశంలో మున్నెన్నడూ కనీవినీ ఆర్థిక సంక్షోభానికి దారి తీశాయి. ఈ వరదలు దేశంలో తీవ్ర ఆహార కొరత సృష్టించడంతో పాటు ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశాయి. ఇటీవలి రంజాన్ మాసంలో ఆహార ధాన్యాల కొరత, ఆర్థిక సమస్యలు ప్రజలను కుంగదీశాయి. ఈ నేపథ్యంలో పాత కేసులకు సంబంధించి మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్షం పాకిస్థాన్ తెహరీక్ ఈ ఇన్సాఫ్ (పీటీఐ) నేతను అరెస్ట్ చేయడంతో పాక్ ప్రధాన నగరాలు భగ్గుమన్నాయి జాతీయ రాజకీయాల్లో పాక్ ఆర్మీ తెర వెనుక నుంచి క్రియాశీల పాత్ర పోషించడం జగమెరిగిన సత్యం. కొత్త పాక్ ఆర్మీ చీఫ్‌పై ఇమ్రాన్ ఆరోపణలు, ఆర్మీతో విభేదాలు దేశ రాజకీయాలను మరిన్ని చిక్కుల్లోకి నెట్టి ప్రమాదం కనిపిస్తోంది. నిన్నటి అరెస్ట్‌తర్వాత సర్వశక్తిమంతమైన పాక్ ఆర్మీ ఉన్నతాధికారుల కార్యాలయలపై ఇమ్రాన్ అనుచరులు, అభిమానులు చేసిన దాడులు పాక్ ప్రజలను భయకంపితులను చేస్తున్నాయి. అసలే ఆర్థిక, సామాజిక సమస్యలు తీవ్రమైన సమయంలో మాజీ ప్రధాని, మంచి జనాకర్షణ శక్తి ఉన్న ఇమ్రాన్ అరెస్ట్ పాకిస్థాన్‌ను అగ్నిగుండంలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని భారత రక్షణ, రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1947 నుంచి నాలుగు యుద్ధాలు చేసిన దాయాది దేశాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దాయాది దశాలైన ఇండియా, పాకిస్థాన్ మధ్య నాలుగు (1947-48, 1965, 1971, 1999) యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాల వల్ల రెండు దేశాలకు ఆర్థికంగా నష్టమే జరిగింది. అయినా ఎప్పటికప్పుడు పాకిస్థాన్‌తో శాశ్వత శాంతి కోసమే భారత్ ప్రయత్నిస్తోంది. 1947 ఆగస్టు 14 వరకు ఒకే దేశంలో ఉన్న ఈ రెండు దక్షిణాసియా దేశాలు కశ్మీర్ కారణంగా 20వ శతాబ్దంలో పోరుకు తలపడడం దురదృష్టకర పరిణామం, మతం ఆధారంగా జరిగిన దేశ విభజన పర్యవసానాల వల్ల ఇప్పటికీ రెండు దేశాలు మానసికంగా బాధపడుతూనే ఉన్నాయి.



# వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని బ్రహ్మారథోత్సవం

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామివార్ల బ్రహ్మరథోత్సవం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం బహుళ పంచమి బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 2వ తేది శుద్ధ ద్వాదశి రోజు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, మంగళహారతి కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ముస్తాబుచేసి ఆలయ అర్చకులు ఇతర వేద పండితులు మేళతాళాల నడుమ రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించారు. సాయంత్రం 5.18 గంటల సమయంలో ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రధానాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయ్‌కుమార్, డివిజినల్ ఇన్‌స్పెక్టర్ రామతులసి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ అశోక్‌కుమార్, తదితరులు వెంటరాగా రథం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహా అంటూ బ్రహ్మరథాన్ని (ధూళోత్సవం) లాగారు. శ్రీ ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యధాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం 25 నిమిషాలపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.చంద్రమౌళి, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, సత్య నారాయణస్వామి, వాసు స్వామి, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు దేవాదాయశాఖ కార్యాలయ సిబ్బంది, వివిద రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లాకు రెండో స్థానం

### బాలికలదే పైచేయి, 98.65 శాతం ఉత్తీర్ణత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మరో సారి సత్తా చాటి రాష్ట్రంలో రెండో స్థానం దిక్కించుకుంది. గత యేడు టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా ఈ యేడు ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. గత యేడాది కంటే ఈ యేడు 1.4 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 14,177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13,985 మంది విద్యార్థులు పాసై 98.65 ఉత్తీర్ణత సాధించారు. 7,053 మంది బాలురులకు గానూ 6,927 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 7,124 మంది బాలికలు పరీక్షలు రాయగా 7,058 ఉత్తీర్ణత సాధించారు. బాలరులు 98.21 శాతం, బాలికలు 99.07శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ ఫలితాల్లో సైతం బాలికలతే పై చేయి నిలిచింది. కాగా మంత్రి తన్నీరు హరీష్‌రావు పదోతరగతిఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరి చిన విద్యార్థులను అభినందించారు. టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట రెండో స్థానం సంగారెడ్డి మూడో స్థానంలో నిలువడం సంతోషంగా ఉందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో టాప్-2గా రాష్ట్రం

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. వివిధ విదేశాలకు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతులు చేయడంలో అగ్ర స్థానంలో మహారాష్ట్ర ఉండగా, తదుపరి స్థానం తెలంగాణకు దక్కింది. వ్యవసాయ రంగం, ఉత్పత్తుల ఎగుమతులపై కేంద్రం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. వ్యవసాయ ఎగుమతులు రాష్ట్రం నుండి భారీగా పెరుగుదల నమోదైంది. ఉత్పత్తుల ఎగుమతులు 40 శాతానికి పెరిగి 10 వేల కోట్ల రూపాయల మేర మార్క్‌ను దాటడం విశేషం. తెలంగాణలో 2017-18 సంవత్సరంలో 5 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2021-22 సంవత్సరం నాటికి అది 10 వేల కోట్ల రూపాయలకు పెరిగాయి. తెలంగాణ నుండి జరిగే ఎగుమతుల్లో ప్రధానంగా సుగంధద్రవ్యాలు, తృణ ధాన్యాలు, పత్తి, మాంసం తదితర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో 2021-22 సంవత్సరంలో 3,055 కోట్ల రూపాయల విలువైన పత్తి, 1,936 కోట్ల రూపాయల విలువైన సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీలు, 1,480 కోట్ల రూపాయల మేర తృణ ధాన్యాలు, 268 కోట్ల రూపాయల మాంసం ఎగుమతులు ఉన్నాయి.

## చుక్కలు చూపుతున్న జీలకర్ర

### కిలో రూ. 560కు చేరిన ధర

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రతీ ఇంట్లో తప్పనిసరిగా వినియోగించే సుగంధద్రవ్యం జీలకర్ర ధర సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణలో జీలకర్ర ధర క్వింటాలు 56వేల రూపాయలకు చేరింది. అదే కిలో లెక్కన చూస్తే 540 రూపాయల నుండి 560 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. దేశంలో జీలకర్ర సాగు ఆశించిన స్థాయిలో లేకపోవడంతోపాటు, విదేశాలు సైతం దీన్ని దిగుమతి చేసుకోవడంలో పోటీ పడుతుండటంత ధరలు పెరుగుదలకు కారణమైనట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీనికి తగినట్లుగా దేశీయంగా ఉత్పత్తి అవుతున్న జీలకర్రకు గ్లో బల్ మార్కెట్‌లో అత్యధిక డిమాండ్ ఉంది. ముఖ్యంగా గత మూడు వారాల్లో దేశం నుండి 300 నుండి 350 కంటెయినర్ల జీకర్రను చైనా దిగుమతి చేసుకుంది. అలాగే బంగ్లాదేశ్ కూడా గణనీయమైన స్థాయిలో జీలకర్రను కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా జీలకర్ర పంట ఉత్పత్తిలో 70శాతం వాటా భారత్‌ది కావడం విశేషం. దేశంలో జీలకర్ర గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎక్కువగా సాగవుతుంది. సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి కేంద్రమైన గుజరాత్‌లో హోల్‌సేల్ ధర క్వింటాలుకు 56వేలరూపాయలుగా ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తర్వాత అధికంగా సాగుచేసే రాజస్థాన్‌లో వర్షాల కారణంగా జీలకర్ర ఉత్పత్తి తగ్గిందని అంటున్నారు. ఈవిధంగా దేశంలో ఉత్పత్తి తగ్గడమే కాకుండా, ఇదే సమయంలో ఎగుమతులు పెరగడంతో జీలకర్ర ధరలు పెరుగుదలకు కారణమంటున్నారు.




## అమల్లోకి విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ

### ప్రారంభించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** గడప గడపకూ ఆర్టీసీ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ఎండి ఎండి సజ్జనర్ తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం ఈ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తద్వారా ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు దీన్ని అమలు చేస్తున్నామన్నారు. తొలి విడతలో రాష్ట్రంలో 1,730 మంది ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. వీరే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లని తెలిపారు. శుభకార్యాలకు అద్దె బస్సుల బుకింగ్, తిరుమల, కార్గో ద్వారా సరుకు రవాణా తదితర వాటిని ప్రజలకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. రద్దీగా ఉన్న సమయాల్లో డిపో మేనేజర్లతో సమన్వయం చేసుకుని బస్సులను నడిపిస్తూ ఓఆర్ పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ విశ్వసనీయతను పెంచేలా పనిచేస్తూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. సంస్థను ప్రజలకు మరింతగా దగ్గర చేయాలని స్పష్టం చేశారు. అత్యున్నత ప్రతిభ కనపరచిన విలేజ్ బస్ అధికార్లను గుర్తిస్తుందన్నారు.

## విశ్రాంత ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధం

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:**రాష్ట్రంలో ఉన్నత హోదాలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారులను ప్రభుత్వం సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని ఫోరం ఫర్‌గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. రాజ్యాంగానికి విధేయులైన ఉన్నతాధికారులు రాజకీయ నాయకులకు విధేయులుగా మారడం అంటే ఇదేనని ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో 12 మంది వరకు ఉన్నతాధికారులు పదవీ విరమణ తరువాత సర్కారుకు సలహాదారులుగా నియమించబడ్డారని, వీరందరికి కేబినెట్ ర్యాంక్ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. సగటున ఒక సల హదారుడికి నెలకు అన్ని ఖర్చులు కలిపి 50 లక్షల రూపాయల వరకు ప్రజాధనం ఖర్చవుతుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఉన్నతస్థానాల్లో వుండి పదవీ విరమణ చే సిన వారిని పదవీ విరమణ తరువాత సలహాదారులుగా తీసుకోవడం వల్ల ఉద్యోగార్థులకు సర్కారునుంచి తప్పుడు సంకేతం ఇచ్చినట్లవుతుందని ఆయన వెల్లడించారు. మీరు మాకు విధేయులుగా వుంటే పదవీ విరమణ చేశాక మీకు సలహాదారులుగా నియమించి కేబినెట్ హోదా ఇస్తామని ఉన్నతాధికారులకు సర్కారు చెబుతున్నట్లుగావుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదవీ విరమణచేసిన పలువురు చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు సలహాదారులుగా నియమించబడ్డారని, 2015 మే రెండవ తేదీన సర్కారు జారీ చేసిన జిఓ నంబర్ 55 ప్రకారం ఇది చెల్లదని పద్మనాభ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒను ప్రభుత్వమే ఉల్లంఘించించడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. ఎపిలో పెద్ద సంఖ్యలో సలహాదారులు నియమించడంపై ఆ రాష్ట్ర హైకోర్టు మందిపడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆ యన ఉదహరించారు. లెక్కకుమించిన మందిని సలహాదారులుగా నియమించుకుంటూ పోతే చివరకు కలెక్టర్లు, తహసీల్దార్లను కూడా సలహాదారులుగా నియమించాల్సి వుంటుందని ఎపి హైకోర్టు చెప్పడాన్ని ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణచేసిన ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమిస్తూ పోతే దాని ప్రభావం పాలనపై కచ్చితంగా వుంటుందని, దీనివల్ల చట్టబద్ధ పాలన, అవినీతికి అడ్డుకట్ట వంటివి కనుమరుగవుతాయని ఆయన తెలిపారు.

## సోమేష్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి : భట్టి


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** ఉద్యోగ విరమణ చేసిన సోమేష్‌కుమార్ కు మళ్లీ సిఎం ముఖ్య సలహాదారుడిగా నియమించడం సరికాదని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రంగారెడ్డిజిల్లా మామిడిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం పాదయాత్ర సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఐఎఎస్‌లు ఏ రాష్ట్రానికి కేటాయిస్తే అక్కడికి వెళ్లి పనిచేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని, అయితే సోమేష్‌కుమార్ ఏపీకి వెళ్లకుండా విఆర్ఎస్ తీసుకుని ముఖ్యమంత్రి వద్ద సలహాదారుడిగా చేరడంలో దురద్దేశం ఉందని ఆయన అన్నారు. ధరణి తతీసుకువచ్చిన తరువాత పార్ట్ బీలో ఉన్న భూములను దిగమింగడానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, భూబకాసురులకు సోమేష్‌కుమార్‌లాంటి అధికారులు ఉపయోగపడుతున్నారని ఆయన ఆరోపించారు. పేదలకు కాంగ్రెస్ ఎపార్టీ ఇచ్చిన భూములను ధరణి పేరుతో లాక్కుంటున్నారని, దానితో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్క ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములు లాక్కున్నారని ఆయన వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దలు చేసే భూముల దోపిడీలోసూత్రధారి, పాత్రధారిగా సోమేష్‌కుమార్ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బ్యూరోక్రాట్స్ ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసు కురావడానికి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని, అవినీతికి పాల్పడి ప్రజలను ఇబ్బందిపెట్టే విధంగా పథకాలు తీసుకురావద్దని ఆయన అన్నారు. సోమేష్‌కుమార్ సిఎస్‌గా ఉన్న సమయంలో ప్రైవేటు వ్యక్తులకు క్లియరెన్స్ చేసిన ప్రభుత్వ భూముల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తామని ఆయన వివరించారు. అవసరమైతే రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయనఅన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ఉచ్చులోకి దింపుతున్నారని వ్యాఖ్యలు చేసిన మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస యాదవ్‌లు సెక్యూరిటీ లేకుండాయూనివర్శిటీలకు వెళ్లి వస్తే నిరుద్యోగుల బాధ ఏమిటో తెలుస్తుందని అన్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీగురించి మాట్లాడే స్థాయి తలసానికి లేదన్న విషయం గ్రహించాలని భట్టి విక్రమార్క విమర్శించారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తొలగిస్తామనడం సరికాదు


### ప్రభుత్వంవారిని రెగ్యూలరైజ్ చేయాలి : బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 10,ప్రభాతవార్త::** గత 13రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను విధుల నుంచి తొలగిస్తామని అనడం సరికాదని ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుషత్వానికి ఇది నిదర్శనమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో పంచాయితీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ సెక్రటరీల సమ్మె న్యాయమైందన్నారు. వీరిని ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. తర్వాత జీవో 26ద్వారా మరో సంవత్సరం పొడిగించి ఉత్తర్వులు జారీ చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఏఒక్కరినీ రెగ్యూలర్ చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో పంచాయితీ రాజ్ కార్యదర్శులు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని తమ న్యాయమైన డిమాండ్లకై సమ్మె చేస్తే తప్పా అని అన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమాల ద్వారానే తెలంగాణ తెచ్చారని అదే ఉద్యమాలను అణిచివేయడం న్యాయమా అని ప్రశ్నించారు. మూడేళ్లపాటు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎన్నో ఒత్తిడులు ఎదర్కొంటూ సుమారు 50రకాల విధుల నిర్వహిస్తూ ఎన్నో జాతీయ అవార్డులు తీసుకురావడం జరిగిదన్నారు. వెంటనే సిఎం కెసిఆర్ స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ గ్రేడ్‌ఫోర్ ఉద్యోగులుగా గుర్తించి నాలుగు సంవత్సరాల సర్వీసును కలుపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, రాఘవ, జోషి, వేముల రామకృష్ణ, పగిడాల సుధాకర్, నిఃల్, తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ నాయకులు ఆకారం సురేష్, కృష్ణంరాజు, గిరిబాబు, శ్రీనివాస్, వినయ్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.


తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరలు

## ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### పంచాయతీ కార్యదర్శులపై ఇంత కఠినినిర్ణయాలా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


ప్రభుత్వ ఉత్తర్వులను వినిపిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,బ్యూరోప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, జిల్లా స్థాయి క్యాడర్ పోస్టలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని, మళ్లీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డూరంగా ఉందని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి చదువు వస్తదా, రాదా తెలువదని కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శికి చదువు రావాలే కదా..అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఎమ్మెల్సీ చదివి వినిపించారు. రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నా నాలుగేళ్ల గడిచినా అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థ తొలగిస్తారని భావించినా నిరాశే ఎదురైందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి, తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. అలాగే జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబార్లు, సపాయి కార్మికులు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి నేత బండ శంకర్, ఎంపిటిసి భూమారెడ్డి, జైనా ఎంపిటిసి కుంట సుధాకర్, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## షహీద్‌నగర్ నిర్వాసిత ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి

### మొహమ్మద్ నసీర్

**గుంటూరు,మే 10 ప్రభాతవార్త ప్రతినిధి:** జున్ను షహీద్‌నగర్ నిర్వాసిత ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని మొహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పొన్నూరు రోడ్డులో గల జున్ను షహీద్ నగర్ ఏదైతే డ్రైనేజి లీక్ ద్వారా ఇబ్బంది పడుతున్నటువంటి ఇళ్ళను సందర్శించారు. అక్కడ స్థానికంగా ఉన్నటువంటి ప్రజలు తాము ఎన్నో సంవత్సరాలుగా నివాస గృహాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని..ఇక్కడ డ్రైనేజి సాకుతో మమ్మల్ని వేరేచోటుకు వెళ్ళి ఇల్లు వేసుకోమని..ఎటువంటి హామీలేకుండా అధికారపార్టీ నాయకులు బెబుతూ ఉన్నారని వారు పడుతున్నటువంటి ఇబ్బందులను నసీర్‌కు వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ ఏ ఒక్కరూ భయపడవలసిన అవసరం లేదని మీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేవరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని లేని పక్షంలో మీకు న్యాయం జరిగేదాక ఎంతటి పోరాటానికైనా తాను సిద్దంగా ఉన్నానని మామీ బిచ్చారు.



## టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలి

### పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్


బుధవారం నర్సాపూర్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు లో మాట్లాడుతున్నటిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పక్కన నర్సాపూర్ ఇంచార్జీ వెంకటరమణారావు తదితరులు

**నర్సాపూర్, మే 10.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని టిడిపి పొలిటీ భ్యూరో సభ్యులు రావుల చంద్ర శేఖర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్‌లు అన్నారు. బుధవారం నర్సా పూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మినీ మహనాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాసాని వీరేశ్ లు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్ హాయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ మొట్టమొదటగా వృద్ధాప్య ఫించన్లు, మహిళలకు ఆస్తిలో సగబాగం, 2 రూపాయిలకు కిలో బియ్యం, మహిళా యూనివర్సిటి, వైద్య ఆరోగ్య యూనివర్సిటి, ఏర్పాటు చేసి ప్రజలకు మంచి పరిపాలన అందించారని అన్నారు. ఢిల్లీలో తెలుగు ప్రజలను మదరాసి అనే వారని ఎన్టీఆర్ వచ్చిన అనంతరం తెలుగు ప్రజల ఖ్యాతిని ఇనుమడింప జేసి తెలుగు ప్రజలకు ఢిల్లీలో మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. అంతేగాక పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలాల ఏర్పాటు, ప్రజల వద్దకు పాలన వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టాడన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో హైద్రాబాద్ నగరం ఐటి రంగంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు.

ఆనాటి అభివృద్ధి పనులే నేడు కనిపి స్తున్నాయని అన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవవం తీసుకువచ్చి తెలంగాణాలోని 119అసెం బ్లీ నియోజక వర్గాల్లో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నర్సా పూర్‌లో జరిగిన మినీ మహానాడులో 8 తీర్మానాలను చేశామని అట్టి తీర్మానాలను ఈనెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో అందరి ఆమోదంతో తీర్మానిస్తామని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు చరితరెడ్డి టిడిపి అధికార ప్రతినిధి జోత్స్న, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకె గంగాధర్‌రావు, మెదక్ పార్లమెంట్‌రీ అధ్యక్షులు ఇల్లందుల రమేశ్, నియోజకవర్గ కన్వీనర్ హన్మంతు వెంకట రమణారావు, మెదక్ పార్ల మెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్చారం ఏ. మల్లేషంగౌడ్, కాసాని సాయన్న, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు బంధుకు నేటితో ఐదేళ్లు

### ఇప్పటి వరకూ రూ.65 వేల కోట్లు జమ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:**వ్యవసాయ రంగంలో ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన పథకం రైతుబంధు' తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి నేటికి 5 సంవత్సరాలు పూర్తయింది. ఈ పథకం ప్రవేశపెట్టి బుధవారంతో ఐదేళ్లు పూర్తి కావడం విశేషం. తెలంగాణ సాధన కోసం కొట్లాడినప్పుడు తెలంగాణ నీటివసతులు, వ్యవసాయరంగం గురించిన బాధలు తెలిసిన నాటి తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర సాధకులు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి రైతుల ఆత్మహత్యలులేని రాష్ట్రంగా చేయాలని నీటివసతిని ప్రతి ఎకరానికి ఇవ్వాలని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని కలలు కని వాటిని సాకారం చేశారు. అందుకే 2014లో తెలంగాణ రాగానే మొదటగా చెరువులు బాగు చేసుకొని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించి వారికి పెట్టుబడి సాయం అందిస్తే వ్యవసాయాన్ని పండుగ చేయవచ్చనే ఉద్దేశంతో రైతుబుంధు పథకం ద్వారా పంట పెట్టుబడిని 2018లో మొదలు పెట్టారు. ఎకరానికి సంవత్సరానికి రూ.10వేలు చొప్పున ఇప్పటి వరకు 70 లక్షల మంది రైతులకు 10 విడతలో 65 వేల 500 కోట్ల రూపాయలను అందించారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద జమ చేశారు. రైతులు ఒక్కో సీజనులోను లబ్దిపొందుతున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే మొదలు పెట్టిన ఈ పథకాన్ని ప్రపంచంలోనే అత్యంత ప్రభావితం చేసే పథకాలలో ఇదొక్కటని యుఎన్ఓ కీర్తించడం. భారత వ్యవసాయ రంగానికి పితామహుడైనే స్వామినాథన్ మెచ్చుకోవడం, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త అశోక్ గులాటి లాంటి వాళ్లు బాగుందని చెప్పడం జరిగింది. అందుకే తెలంగాణ వ్యవసాయ రంగం భారత దేశానికితలమానికంగా తయారయ్యింది. ఆత్మహత్యలులేని రాష్ట్రంగా మారింది. పంటవిస్తీర్ణంలో 2014-15లో131.34 లక్షల నుంచి 2022-23లో 209 లక్షల ఎకరాలకు పెరగడం, వరి సాగుబడిలో 2014-15లో 15వ స్థానం నుంచి నేడు 2వ స్థానానికి చేరింది. పత్తి దేశంలోనే 2వస్థానంలో, మిర్చి ప్రథమ స్థానంలో ఉంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా 7000పైగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. రైతుబంధు పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు పేరు మార్చి కొద్ది మేరకు అమలు చేశారు అంటే అది మనకు గర్వకారణం, ఇంతటి అద్భుతమైన పథకాన్ని రాష్ట్రరైతాంగానికి అందించిన సిఎం కెసిఆర్‌గారికి యావత్ తెలంగాణ రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

## వడదెబ్బకు వృద్ధ రైతు మృతి

**పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త:** వడదెబ్బతో ఓ వృద్ధ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బెస్త భూపతి కాశయ్య (60) మత్స్యకార వృతితో పాటు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటాడ న్నారు. వరి పంట కోతకు రావడంత గత రెండు రోజులుగా వరిని కోసే యంత్రం కొరకు మండు టెండను లెక్కచేయకుండా వ్యవసాయ క్షేత్రం వద్ద పడిగాపులుకాస్తూ ఉండటంతో బుధవారం ఒడ్డుపై నుంచి నడుస్తూ పంట పొలంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని కాశయ్యను కుటుంబ సభ్యులు పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించి లబోదిమో మంటూ రోధించారు. మృతుడికి భార్య గంగవ్వ, కుమారుడు హన్మంతులు ఉన్నారు.


కాశయ్య (ఫైల్ )

## వచ్చే ఎన్నికలలో డిపాజిట్లు రావు

### అధికారం కాంగ్రెస్‌దే: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ తెలంగాణ యువతకు భరోసా ఇచ్చేం దుకు వచ్చారని, దీనిపై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కెటిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడుతున్నారని, తెలంగాణలో ఏ పాలన జరుగుతుందో చూసుకోవాలన్నారు. నా జీవితం తెలంగాణాకే అంకితం అని చెప్పిన కెసిఆర్ కుటుంబం నుంచి ఎవరూరారు అని చెప్పి ఇప్పుడు మంత్రులుగా చెలామణి అవుతున్నారన్నారు. తెలంగాణలో మొదటి ముఖ్యమంత్రి దళితుడు అన్న హామిని తుంగలోతొక్కారన్నారు. ఒకశాతం కూడాలేని మీ సామాజికవర్గానికి అంత మంది మంత్రులు ఎలా అయ్యారన్నారు. మీ పాలన లో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. త్యాగాల కటుంబం గురించి మాట్లాడం సరికాదన్నారు. మీ కుటుంబం నుంచి తెలంగాణ కోసం త్యాగాలు చేశారా అంటూ ప్రశ్నించారు. మీరు బలిదానాలపై చేసిన వారి శవాలమీద నుంచి పాలన చేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ తీవ్రవాదాన్ని తరిమికొట్టే నేపథ్యంలో బలయ్యారన్నారు. మరోవైపు ప్రియాంక గాంధీ గురించి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. దేశంలో ధనవంతుల కుటుంబంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా రావన్నారు. ప్రియాంకగాంధీ రాకతో ప్రజలలో కొత్త ఉత్సాహంవచ్చిందన్నారు. మేము ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌తో మంచి స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్నారు.

## ఉత్తమ్‌తో సమావేశమైన ఆస్ట్రేలియా అంబాసిడర్

**హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఆస్ట్రేలియా అంబాసిడర్ బృందం సమావేశం అయింది. బుధవారం గాంధీ భవన్‌లో ఈ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గాంధీభవన్ నిర్మాణం అప్పటిలా శిలా ఫలకాలను పరిశీలించి, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ బేరి ఓ ఫెరల్, కౌన్సిల్ జనరల్ సారా కిర్లే, జాక్ టేలర్‌లతో పాటు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు ఉన్నారు.

## జూనియర్ పంచాయితీ సెక్రటరీలను క్రమబద్ధీకరించండి

### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 13 రోజులు నుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని, వారి డిమాండ్‌లను పరిగణలోకి తీసుకుని క్రమబద్ధీకరణ చేయాలని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాసారు. పంచాయతీ కారన్యదర్శుల సమ్మె కారణంగా గ్రామాల్లో అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు. 2018 నూతన పంచాయతీరాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం మూడేళ్ల ప్రొబేషన్ పిరియడ్‌తో 2019 ఏప్రిల్ 12న 9355 మంది పంచాయతీ కార్యదర్శులుగా నియమించి పలురకాల షరతులతో ఉద్యోగాల్లో తీసుకున్నారన్నారు. ప్రొబేషన్ కాలం ముగిసినప్పటికీ వారిని క్రమబద్ధీకరణ చేయకపోవడం దారుణం అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలన్నారు.

## సలహాదారుల నియామకాలు రాష్ట్రానికి ప్రయోజమేనా?

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం రిటైర్డ్ అయిన వారిని సలహాదారులుగా నియమించుకోవడం ఆనవాయితీగా మారిందని, అయితే ఈ నియామకాలవల్లన రాష్ట్రానికి ప్రయోజనం కలిగిస్తున్నాయా? లేదంటే పాలంలో మెరుగులు దిద్దడానికి ఏమైన ఉపయోగపడుతున్నాయా? అని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రిటైర్డ్ అయిన అధికారులు కేవలంపొలిటికల్ నామినేషన్‌గానే మిగిలిపోయా రన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా దివాళా తీసింది.



# డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైన ప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేడు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోసించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్ కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహైడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



## అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది. ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థా న్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాధించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఒమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.

# కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హక్!

## సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నో జట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం వదిలేలాలేడు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియనన్స గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హక్ మరోపోస్టుపెట్టాడు. రౌండ్‌నబర్‌టీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.



# రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!

**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్‌కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బైలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్‌లేదు. బెంగళూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ఫ్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.




# ఆస్కార్ విజేతలతో ధోనీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు. డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెళ్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను ధోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా ధోనీ జెర్సీనెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్‌యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కే తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.


# ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డాలర్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు అందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

# సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచి పెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.




అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది.

మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

# గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం

**ముంబై, మే 10:** ప్రముఖ విమానయాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఆదేశించింది.




ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

# టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!

**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి -మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్ఎఫ్, సియట్ వంటి



ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చిపెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా


**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన




కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

# చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది. టెర్రీ డాలీ నియామకంపై




వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డొప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14